VISALAANDHRA, VIJAYAWADA-4, Phone . 376

Regd No. H- 203

HYD. A. P.

'విశాలాంధ్ర'
చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28 00	30 00
ఆరు మాసాలు	14.00	15 00
మూడు మాసాలు	7.00	7.75
ఒక మాసం	2 40	2.60

విశాలాంధ్ర

నెం 1772

సంపుటి 14 సంచిక 187] విజయవాడ • 22-9-1964 మంగళవారం [6 పేజీలు 7 పై.

రాష్ట్రపతికి కేరళ శాసనాధికారం
లోక్‌సభలో బిల్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21

కేరళ రాష్ట్ర శాసనాధికారాల్ని రాష్ట్రపతికిస్తూ ఒక బిల్లును యీ రోజు లోక్‌సభలో ప్రవేశ పెట్టారు.

మిగ్ కర్మాగార స్థాపనకవసరమైన సామగ్రి సప్లైకి రష్యాతో ఒప్పందం

లోక్‌సభలో శ్రీ చావన్ ప్రకటన; మరికొన్ని మిగ్ విమానాలసప్లయిజరుగుతుందని వెల్లడి

అస్సాంలో టీ తోట కార్మికులపైకాల్పులు

ఇద్దరు మృతి; పన్నెండుమందికి గాయాలు

శేరఘాట్, సెప్టెంబరు 20

ఇక్కడకు ఇరవై మైళ్ళదూరంలోని తేయాకు తోట కార్మికులపై పోలీసులు జరిపిన తుపాకి కాల్పులలో ఇద్దరు కార్మికులు చనిపోయారని, 12 మంది గాయపడ్డారని తెలుస్తున్నది

నహోటిరాజి తేయాకు తోట కార్మికులకు పోలీసులకు అంతకుముందు జరిగిన ఘర్షణలో 22 మంది పోలీసులు గాయపడ్డారని అధికార్లు అంటున్నారు

తేయాకుతోట కంపెనీ ఆస్తి పాస్తులను కూడా కార్మికులు ధ్వంసం చేసినట్లు అధికార్లు ఆరోపిస్తున్నారు.

ఈ సంఘటనలో గాయపడిన పోలీసులు, కార్మికులు కూడా వైద్య చికిత్స కోసం ఇక్కడకు తీసుకురాబడ్డారు

తిరుచూరులో కరువు స్థితి

జిల్లా కలెక్టర్ ప్రకటన

తిరుచూరు, సెప్టెంబరు 20

తిరుచూరుజిల్లాలో నియ్యం కొరత తీవ్రంగా వుందని వచ్చేరెండుమూడు రోజులలోను బయటనుంచి నియ్యం సరఫరా లేకపోతే కరువు పరిస్థితి అత్యంత తీవ్రంగా పరిణమించవచ్చునని జిల్లా కలెక్టరు శ్రీ ఎన్ శ్రీధరన్ నాయర్ నేడిక్కడ ప్రకటించారు

"నెహ్రూ విధానాలే నాకు శిరోధార్యం"

కలకత్తా సభలో ప్రధాని శాస్త్రి ఉద్ఘాటన

కలకత్తా సెప్టెంబరు 20

ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ పెద్ద బహిరంగ సభలో మాట్లాడుతూ, తన ప్రభుత్వం పండిత జవహర్‌లాల్ నెహ్రూ రూపొందించిన విధానాలనుఅనుసరించి గలదని ప్రధాని శాస్త్రి, కలకత్తాలో తనకు పౌర సన్మానం సందర్భంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

నేనేదో నెహ్రూ విధానాల నుంచి విడి పడుతున్నట్టు కొందరు ఆరోపిస్తున్నారు. అలా ఆరోపించే కమ్యూనిస్టులు దేశంలో బహుకొద్ది మంచే వున్నారనుకోంది" అని కూడా ఆయన అన్నారు.

ముఖాలను కట్టడంఅన్నా కుట్రలుపన్నడం అన్నా తనకు బొత్తిగా సరిపడదని తాను పదవి నుంచి అయినా తప్పుకోవడానికి సిద్ధమేకాని అలాంటి పనులకు ఎన్నడూ దిగజారబోనని శ్రీ శాస్త్రి వివరించారు.

ప్రధాని శ్రీ శాస్త్రి గంటపేపు బహిరంగ సభలో ప్రసంగించారు. ప్రధానంగా దేశీయ సమస్యలనే ఆయన తన ప్రసంగంలో ప్రస్తావించారు

పండిట్ జవహర్‌లాల్ మరణానంతరం భారతదేశం అన్ని పరీక్షకు లోనై అవుతున్న దని, నెహ్రూ పథంలోదేశం పురోగమిస్తే ఈ అగ్ని పరీక్షలో తప్పక నెగ్గగలదని అభ్యుదయాన్నిసాధించగలమని ఆయన వక్కాణించారు

శ్రీ శాస్త్రి తన ప్రసంగంలో ఇంకా యిలా పేర్కొన్నారు

కొన్ని పత్రికలు నన్నుగురించి అసత్యాలు తామేచ్చే ప్రచారం సాగిస్తున్నాయి నేను కలకత్తా పత్రికల ఎడియం ప్రస్తావించడం లేదు కలకత్తా పత్రికలు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నవి. ఆ హక్కు వాటికి వుంది

'ప్రధానమంత్రి పదవినుంచి తప్పుకోవాలనా తప్పుకుంటానుగాని, కుట్రలు మాత్రం నే నెన్నడూ ఒడిగట్టబోను అర్భాటాలు నాకు యిష్టంలేదు కొన్ని నిర్ణయాలు చేసింది వాటిని నేను అమలు జరుపుటన్నాను దీనిలో అక్షేపణకరమైనదేమీ లేదు. నేను అధికార పదవి ప్రవేశించిన నాటే ప్రకటించాను- దేశం శ్రీ నెహ్రూ విధాన పురోగమించవలసి వుంటుందని వ్యక్తం చేశాను మన విధానాలు, కీలకము. పై దేశక విధానాలు నెహ్రూసేర్పరచిన

అధిక ధరలకు నిరసన

యు. టి. యు పి. ఆందోళన

కలకత్తా సెప్టెంబరు 21

జీవితావసర వస్తువుల ధరలను అదుపులో పెట్టాలని పరిశ్రమల అర్జనలో కార్మికులకు న్యాయమైన బోనస్‌నాటా ఇవ్వాలని కోరుతూ యు. టి. యు. సి.కి చెందిన వాలంటీర్లు కొందరు నిన్న రాష్ట్రభవన్‌ముందు ప్రదర్శన చేశారు.

వారు ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రికి ఒక మెమోరాండం యిచ్చారు.

శ్రీమతి విమలాదేవికి విధించిన శిక్షపై అప్పీలు

ఏలూరు, సెప్టెంబరు 21

పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి పి విమలాదేవికి సత్యాగ్రహంలో పాల్గొన్న కారణంగా విధించబడిన ఆమెనాలుగు శిక్షపై జిల్లా కోర్టుకు అప్పీలు చేయబడింది.

శ్రీమతి విమలాదేవి తరపున అదిషనల్ డిస్ట్రిక్టుమున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో న్యాయవాదులు శ్రీ డి శివకుమారశాస్త్రి, శ్రీ పి. వి సోమయాజులు, శ్రీ కవులూరి వెంకటేశ్వరరావు, శ్రీ ఎ.జగన్నాథం వి. బలరామకృష్ణయ్య గార్లు వాదించారు ప్రాసిక్యూషన్ తరపున శ్రీ డి. మల్లిఖార్జునరావు వాదించారు.

శ్రీమతి విమలాదేవి బెయిల్‌మీద విడుదలయ్యారు (ఏ. పి.)

తేలికరకం టాంకులు, 20 హెలికాప్టర్లు కూడా ఇవ్వటానికి రష్యా అంగీకరించిందని ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21

సోవియట్‌తో ఇటీవల జరుగుతున్న రక్షణ ఒప్పందాన్ని గురించి రక్షణమంత్రి శ్రీ చావన్ నేడు లోక్‌సభలో ఒక ప్రకటనచేస్తూ మన దేశంలో మిగ్ ఫాక్టరీల నిర్మాణాని కవసరమైన యంత్రసామగ్రి యావత్తూ అందచేయటానికి సోవియట్ అంగీకరించిందని తెలియజేశారు కొన్ని మిగ్ విమానాలను, 20 హెలికాప్టర్లను, తేలికరకం టాంకులను సోవియట్ సప్లయి చేస్తుంది 1962 ఆగస్టులో జరిగిన ఒప్పందం ప్రకారం సోవియట్ ఇచ్చిన మిగ్ విమానాలు, తాజాగా ఇచ్చే మిగ్ విమానాలుకలిసి, మూడు యుద్ధ విమానదళాలకు సరిపడతాయి

మిగ్ విమానఫ్యాక్టరీ నిర్మాణానికయ్యే ఖర్చును భారతదేశం రూపాయి నాణేలలో చెల్లిస్తుంది. ఆ డబ్బుతో భారతదేశంనుండి అవసరమైన సరుకులను సోవియట్ కొనుగోలు చేస్తుంది.

శ్రీ చావన్ తన ప్రకటనలో ఆ మెరికా, బ్రిటన్ దేశాలు భారతదేశానికి చేస్తున్న సైనిక సహాయాన్ని కూడా వివరించారు.

శ్రీ చావన్ ఇంకా ఇలా అన్నారు:

ఈ ఒప్పందాల గురించి నే చావన్ రెండు వేల పదాలగల ఒక ప్రకటనను నేడు లోక్‌సభముందుంచారు.

ప్రారంభంలో 21 మిగ్ విమానాలను సమకూర్చడానికి కావలసిన విడిభాగాలన్నింటినీ సోవియట్ సప్లయి చేసేందుకు, కొన్ని మిగ్ విమానాలను సోవియట్‌నుండి కొనుగోలు చేసేందుకుకూడా ఒప్పందాలు జరిగాయని ఆ ప్రకటనలో శ్రీ చావన్ తెలియజేశారు.

కొన్ని తేలికరకం టాంకులను సప్లయి చేయడానికికూడా సోవియట్ ప్రభుత్వం అంగీకరించిందని 20 హెలికాప్టర్లను సప్లయి చేసే విషయమై కాంట్రాక్టు ముగిసిందని అన్నారు. దాదాపుయిదవ మిగ్ సాకల పునర్నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించడానికి బ్రిటిష్ ప్రభుత్వంకూడా అంగీకరించిందని శ్రీ చావన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

1962 ఆగస్టు ఒప్పందం క్రింద సోవియట్ మిగ్ విమానాలను సప్లయిచేయడ ద్వారా భారత వైమానిక దళాలు మూడింటికి మిగ్-21 యుద్ధవిమానాలు సమకూడతాయి ఇతి వైమానిక దళానికి 12 యుద్ధవిమానాలు 4 రిజర్వు విమానాలు ఉంటాయి సోవియట్ ప్రభుత్వం మిగ్ విమాన ఫ్యాక్టరీలు నిర్మాణానికి మిగ్ ఎమానాలు, తేలికరకం టాంకర్లను సప్లయి చేసినందుకు ఖరీదును రూపాయలలోనే పుచ్చుకొంటుంది. ప్రస్తుతమున్న ఏర్పాట్లపై ఈ ధనాన్ని భారత దేశంనుండి సరుకుల రూపంలో కొనుగోలుకు సోవియట్ నివేదిస్తుంది. ఈ విధంగా భారత సోవియట్ దేశాలమధ్య రానున్న కొద్ది సంవత్సరాలలో వ్యాపారంకూడా అభివృద్ధి చెందగలదు. ఈ పద్ధతి మూలంగా ఈ కొనుగోలు వ్యవహారంలో భారత దేశానికి ఎలాంటి విదేశీ మారకం చిక్కులు లేకుండా సోవియట్ సహాయం చేస్తున్నది.

రక్షణ సామగ్రి కొనుగోలుకు ఒక కోటి డాలర్ల అప్పును తక్షణమే యివ్వడానికి అమెరికా అంగీకరించినట్లు తెలిపాడు

1965 అమెరికా ఆర్థిక సంవత్సరం నాటికి మరో 50 కోట్ల డాలర్ల అప్పు ఇవ్వడానికి కూడా అమెరికా అంగీకరించినట్లు తెలియజేశాడు

భారత రక్షణకృషికి అవసరమైన అమెరికా సహాయాన్ని గురించి నిర్ణయించేందుకు ఉభయ దేశాలమధ్య అప్పుడప్పుడూ దర్శనం సాగించడానికి అమెరికా అధికారులు అంగీకరించారని కూడా ఈ ప్రకటనలో శ్రీ చావన్ పేర్కొన్నారు.

ఈ ప్రకటనను చదవడానికి రక్షణమంత్రి శ్రీ చావన్ లేవగానే దీన్ని చదవడానికి ఎంత సమయం తీసుకొంటుందని స్పీకరు అడిగారు 15 నిమిషాలు పడుతుందని శ్రీ చావన్ చెప్పారు. దానిమీదట ఈ ప్రకటనను సభ్యులు అధ్యయనం చేసి రెండోరోజు అవసరమైతే దానిపై వివరణ కోరడానికి వీలుగా సభముందు ఉంచమని సూచన చేశారు.

శ్రీ భగవత్ ఝా ఆజాద్ మరికొందరు సభ్యులు మాట్లాడుతూ ఇది చాలా ముఖ్యమైన ప్రకటన అని, దీనిని చదవడానికి మంత్రికి అనుమతి యివ్వాలని కోరారు

స్పీకరు సూచన సహాయకారిగా వుంటుందని శ్రీ కె హనుమంతయ్య హేంపాయిన సూచించారు. ఈ ప్రకటనను సభముందుంచడం జరిగింది.

పంచవర్ష రక్షణ పథకం

భారతదేశ రక్షణకు సంబంధించిన పంచవర్ష పథకాన్ని అనుసరించడానికి రష్యా బ్రిటన్ అమెరికా ప్రభుత్వాలు అందజేయడానికి అంగీకరించిన సహాయాన్ని గురించి ఈ ప్రకటన సవివరంగా తెలియ జేసింది

8 లక్షల 25 వేల మంది సాయుధ సైనిక బలగం కలిగివుండడం వీరికి అవసరమైన అధునాతన ఆయుధ సామగ్రి సమకూర్చడం, 45 వైమానిక దళాలు సమకూర్చి వుండడం, వైమానిక దళాల వద్ద ప్రస్తుతం ఉన్న పురాతన విమానాలను తొలగించి, అధునాతన విమానసంపత్తిని కూర్చడం, విమాన రక్షణ రాడార్‌ను అభివృద్ధి చేయడం, వార్తా సంబంధాల సౌకర్యాలను పెంచు చేయడం మున్నగునవి ఈ పంచవర్ష రక్షణ పథకములో ఉన్నాయి.

ఉన్నత శ్రేణికి చెందిన యుద్ధ విమానాలు అమెరికా సప్లయిచేసే విషయం ప్రస్తావించి, భారత వైమానిక దళానికి ఐ. ఎ. ఎఫ్ మిగ్ ఎమానాలు, హెచ్. యస్. 24 రకం విమానాలను సమకూర్చడానికి యిన్నటివరకే భారత దేశం పథకం వేసుకొని ఉన్నందున, మరో రకం సూపర్ సానిక్ విమానాలను ప్రవేశపెట్టే విషయమై మరికొంత పరిశీలన జరగాలని అమెరికా అధికార్లు అభిప్రాయపడినట్లు ఈ ప్రకటనలో తెలియజేసింది

బెంగళూరువద్దగల హిందుస్తాన్ విమాన నిర్మాణ కర్మాగారం హెచ్. యస్ 24 రకం విమానాల ఉత్పత్తికి సంబంధించి పరిశీలన జరిపిన అమెరికాబృందం నివేదికను సమర్పించిందని ఈ ప్రకటన తెలియజేసింది.

భారతదేశంలో రక్షణ ఉత్పత్తుల స్థానాన్ని సుదృఢం చేసుకోవలసిన అవసరాన్ని అమెరికా

(మిగతా 6 వ పేజీలో)

విద్యుచ్ఛక్తి కార్మికుల సమ్మె విరమణ

నాయకుల విడుదల

హైదరాబాద్, సెప్టెంబర్ 21

రాష్ట్ర విద్యుచ్ఛక్తికార్మికుల, పి ఛల్లు డి వర్క్‌షాపుల్లోనూ, నగర వాటర్ వర్క్సులోనూ గత ఆరు రోజులుగా జరుగుతున్న సమ్మె నిన్న ఉదయం విరమించబడింది

మజ్దూర్ సంఘానికి చెందిన నాయకులు శ్రీయుతులు బి. యస్ మహదేవసింగ్, గోవిందారావు, మరో ఆరుగురిని నిన్నరాత్రే విడుదల చేశారు.

వారిని సికింద్రాబాద్ జైలునుండి ఒక పోలీసు కారులో సరాసరి సచివాలయం సమీపంలో యీ ఆరు రోజులుగా కార్మికులు బైఠాయించివున్న స్థలానికి తీసుకొని వెళ్లారు.

పై మూడు సంఘాల ఉమ్మడి సమ్మె కమిటీ నాయకుల సమక్షంలో 40 నిమిషాల పాటు సమావేశమై సమ్మెను విరమించాలని తీర్మానించింది.

శ్రీ మహదేవ్‌సింగ్ యీ నిర్ణయాన్ని కార్మికులకు వెల్లడి చారు.

సీతానగరం వర్క్‌షాప్ సమ్మె విరమణ

విజయవాడ, సెప్టెంబరు 21

సీతానగరం పి. డబ్ల్యూ. డి. వర్క్‌షాపులో గత నాలుగురోజులుగా జరుగుతున్న సమ్మె యీ

కార్మిక మంత్రి ప్రకటనపై శ్రీ మద్దుమ్ ఖండన

రు.5,6 హెచ్చింపుకు ఆర్.టి.సి.నాయకులు ఏనాడూ అంగీకరించలేదని స్పష్టీకరణ

హైదరాబాద్, సెప్టెంబరు 21

ఆర్ టి.సి యూనియన్ నాయకులు ముందేమో ప్రభుత్వం నిర్ణయించిన రు 5, 6 ల మొత్తం హెచ్చింపుకు సమ్మతించి, తిరిగి యిప్పుడు సమ్మెకు సిద్ధపడుతున్నారని, రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ బి. వి గురుమూర్తి చేసిన ఆరోపణను నిరాకరిస్తూ ఆర్ టి సి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ మక్దుం మొహియుద్దీన్ నిన్న ఒక ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో యిలా వుంది:

రోజు ఉదయమే విరమింపబడింది.

అరెస్టయిన సమ్మెదారుల నాయకులను ప్రభుత్వం బేషరతుగా విడిచిపెట్టింది. కార్మికుల కోర్కెలను సానుభూతిగావిచారించడానికి సమ్మతించింది. అని సీతానగరం పి. డబ్ల్యూ. డి. వర్క్‌షాపు మజ్దూర్‌సంఘ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు.

హెచ్. యం. యస్. ఉపాధ్యక్షులు శ్రీ బి యస్ మహదేవ్ సింగ్ సమ్మె విరమించాలనిచేసిన హామీనను కార్యవర్గం ఆమోదించింది.

శ్రీ టి. శివారెడ్డి అధ్యక్షతను సమావేశమైన సర్వసభ్య సమావేశం కార్యవర్గం తీర్మానాన్ని ఆమోదించింది.

"యూనియన్ నాయకులు మంత్రి మండలే మో ప్రభుత్వ ప్రతిపాదనను సమ్మతించి, అ తడు పరి తిరిగిపోయారంటూ కార్మికమంత్రి ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం సమ్మెను గట్టిగా ఎదుర్కొంటుందనీ, దానిని నివారించేందుకు శక్తి వంతంగాపరిణతి తీసుకుంటుందని ఆయన చెబుతున్నారు.

"1964 మార్చిలో పనివారి కడుపుతత్యాన్ని రు. 15 లు. పెంచాలని ప్రభుత్వాన్ని మా యూనియన్ కోరింది. అంతే తప్ప రు. 5 లేదా 6 లు హెచ్చింపుకు మే మ ఎన్నడూ సమ్మతిందలేదు ఐ యన్. టి యు. సి కి చెందిన యూనియన్ వారు మాత్రం 5 లేదా 6 రూపాయలు యివ్వాలని కోరారు అలా అని వారు ఆంధ్రప్రాంతంలో కొన్నిపోట్ల కర్మాగారాలు కూడా పనిచారు.

దీనినిబట్టి మంత్రిగారు ఐ యన్. టి. యు. సి. నాయకులు చెప్పేదానికి అనుగుణంగా వ్యవహరిస్తున్నట్లు కన్పిస్తున్నది. క్రమశిక్షణా నిబంధనావలి క్రింద ఐ. యన్. టి. యు. సి కి గుర్తింపు లేదు. అందుకని కార్మికులకు సంబంధించిన సాధారణ సమస్యలపైమాట్లాడే హక్కు లేదు ప్రభుత్వం అనుసరిస్తున్న అక్రమ కార్మిక విధానాల పరితంగానే యిలాంటి యిబ్బందులు వస్తున్నవి.

"పనివారి న్యాయమయిన కోర్కెలను ప్రభుత్వంపై సవాల్‌గా తీసుకోరాదని ముఖ్యమంత్రికి, కార్మికమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాను. వారి న్యాయమైన కోర్కెలనుతీర్చి పారిశ్రామిక శాంతిని కాపాడవలసిందిగా కోరుతున్నాను."

యం. హెచ్ హనుమ్రేమజీ అధ్యక్షత వహించారు. దేశం నలుమూలలనుండి సమావేశానికి 600 మంది ప్రతినిధులు వచ్చినట్లు తెలుస్తుంది.

అదికంగా ఆర్థిక వనరు లుండుటచేత రైతు రవాణాపై గుత్తాధిపత్యాన్ని పొందటంద్వారా ప్రభుత్వ వ్యాపారం ధాన్య వ్యాపారంలో 70 శాతాన్ని స్వాధీనం చేసుకోగల్గుయందని, ఈ వరిస్థితుల్లో వాణిజ్య వర్గాలు వ్యాపారాన్ని నడపటం దుస్సాధ్యం అని తీర్మానంలో పేర్కొనటం జరిగింది.

అమెరికా తిరిగి కొత్తగా సైనిక దాడులకుపూనుకోవటం ఘాతుకం

ఉత్తర వియత్నామ్‌పై అమెరికా కవ్వింపు చర్యలకుబెర్ట్రాండ్ రస్సెల్ ఖండన

లండన్, సెప్టెంబరు 20

ఉత్తరవియత్నాం సమీపంలోని టోంకిన్‌సింధు శాఖలో అమెరికా తిరిగి కొత్తగా సైనిక దాడులకు పూనుకోవటం ఘాతుకమని ప్రఖ్యాత బ్రిటిష్ తత్వవేత్త బ్రిటన్‌లోని అణ్వాస్త్ర వ్యతిరేక ఉద్యమ నాయకుడు అయిన బెర్ట్రాండ్ రస్సెల్ నేడు తీవ్రంగా ఖండించారు

అధ్యక్షుడు జాన్‌సన్ జారీచేసిన ఉత్తరువు వల్లగాని, ఆయనపై ఒత్తిడి తీసుకురావలనే ఉద్దేశంతో స్థానిక సైనికాధి కారులవల్లగాని ఎవరు ఈ సైనిక దాడులకు పూనుకున్నప్పటికీ, యీ పన్నాంది ఈ దర్యలను ఖండించాలని రస్సెల్ తన ప్రకటనలో తెలియజేశారు

ఇంకా ఎక్కువగా దూరాక్రమణ దర్పంతో జరపడంద్వారా సంభవించే ధాసుల దుష్పరిణామాలను కప్పిపెట్టేందుకు ఎత్న ప్రయత్నించినా వియత్నాంలో తాను అనుసరించే దినాలకోరు విధానాన్ని అమెరికా ఎంతమాత్రమూ రక్షించుకోలేదు చైనా-ఉత్తర వియత్నాం తీర ప్రాంతంలో అమెరికా డెస్ట్రాయర్లు ఉండటం రెచ్చగొట్టటానికి తప్ప మరేమీకాదు.

"టోంకిన్ సింధుశాఖలో జరిగిన దాడులు రెండూ ప్రభుత్వ అనుమతితో జరిగిన అమెరికా దుందుడుకుదర్యలే అని లోకానికి విధితం కలిగిందాయి

"వియత్నాంలో అమెరికా విధానాన్ని ప్రచండ ప్రజాసేకం అంతా నిర్ద్వంద్వంగా ఖండించారి" అని రస్సెల్ ఉద్ఘాటించారు.

టోంకిన్ సింధుశాఖలో జరిగిందేమిటి?

అమెరికా పత్రికల ప్రశ్న

వాషింగ్టన్, సెప్టెంబరు 20

టోంకిన్ సింధుశాఖలో గత శుక్రవారం నాడు రెండు అమెరికా డిస్ట్రాయర్లు కాల్పులు సాగించటం, తదితర సంఘటనల్నీ అంతటితో ముగిసినట్టుగా అమెరికా ప్రభుత్వంభావిస్తుందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిక్కడ అన్నారు. అయితే అసలు జరిగిందేమిటన్న అనుమానం మాత్రం అమెరికా ఎన్ని ప్రకటనలు చేసినప్పటికి నివృత్తికాలేదని, అమెరికా పత్రికలు తెలియచేస్తున్నాయి.

వియత్నాం తీరానికి 42 మైళ్ళ దూరంలో రెండు అమెరికా డిస్ట్రాయర్లు గస్తీ వర్యలు సాగిస్తుంటే గుర్తుతెలియని నాలుగు నావలు మీదకు వస్తున్నాయని. దానితో డిస్ట్రాయర్లు హెచ్చరిస్తూ కాల్పులు సాగించగా అని అదృశ్యమైట్లు నిన్న రక్షణమంత్రి మెక్‌నమారా చేసిన ప్రకటనలో ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇక పూర్తయినట్టేనని రక్షణశాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఇదివరకు అమెరికా ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువుల ప్రకారమే డిస్ట్రాయర్లు తమ 'కర్తవ్యాన్ని" నిర్వహించినట్టు అధ్యక్షుడు జాన్‌సన్ స్పష్టపరిస్తున్నారని వైట్‌హౌస్ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ధాన్య వ్యాపారంలో ప్రభుత్వప్రవేశంపై విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

ఆహార ధాన్యాలలో ప్రభుత్వ వ్యాపారాన్ని నెలకొల్పాలనే ప్రతిపాదనకు తీవ్ర నిరసన తెలియజేస్తూ నేడిక్కడ ప్రత్యేక సమావేశంలో అఖిలభారత ఆహార ధాన్యవ్యాపారుల సంఘం తీర్మానించింది. ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవలసిందిగా ఈ తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరారు

ఈ సమావేశానికి సంఘ అధ్యక్షులు శ్రీ

స్వతంత్ర రాజ్యంగా మాల్టా అవతరణ

భారత ప్రభుత్వ శుభాకాంక్షలు

వాలెట్టా (మాల్టా), సెప్టెంబరు 21

164 సంవత్సరాలుగా బ్రిటిష్ వలస పెత్తనాన్ని అనుభవించిన మధ్యధరా సముద్ర ప్రాంతంలోని మాల్టా దీవి 20 వ తేదీ అర్ధరాత్రితో స్వతంత్ర దేశంగా అవతరించింది

ఈ సందర్భంగా రాజధాని వాలెట్టాలో జరిగిన ఉత్సవానికి బ్రిటిష్‌రాణి తరపున ఆమె భర్త డ్యూక్ ఆఫ్ ఎడిన్‌బరో హాజరై పాల్గొంటారు సైన్ తన ప్రకటన చదివారు

బ్రిటిష్ సామ్రాజ్య పతాక యూనియన్ జాక్ దించివేసి, ఆ స్థానంలో జాతీ పతాకం ఎగురవేశారు. ఈ సందర్భంగా వేలాది మాల్టా పౌరులు అర్ధరాత్రి అంతా కోలాహలంగా వేడుకలు జరుపుకున్నారు

మాల్టా వలస విస్తీర్ణం 12 చదరపుమైళ్లు. జనాభా 3 లక్షల 30 వేలు గాతో. కామోనో అనే మరో రెండుదీవులు గూడా మాల్టాలో కలిసివున్నవి.

బ్రిటన్ అధికారాలు లేబర్‌పార్టీ నిరసన

మాల్టా మారిన రాజ్యాంగంలో బ్రిటన్‌కు రక్షణ, ఆర్థిక వ్యవహారాలపై దఖలు పరిచిన అధికారాలకు నిరసనగా ప్రతిపక్షంగా వున్న లేబర్ పార్టీ ఆ క్రితంరోజు నిరసన ప్రదర్శనలు జరిపింది ఈ రాజ్యాంగంలో

(మిగతా 6 వ పేజీలో)

ప్రజాస్వామ్యం పాకిస్తాన్‌లోమృగ్యం

కరాచీ బహిరంగ సభలో ఫాతిమాజిన్నా విమర్శ

కరాచి, సెప్టెంబరు 20

ప్రజాస్వామ్యం పాకిస్తాన్‌లో అదృశ్యం కావటమే, పాక్ అధ్యక్ష ఎన్నికల్లో తాను ఆయూబ్‌ఖాన్‌తో పోటీ చేస్తున్నందుకు కారణమని ఫాతిమాజిన్నా నిన్నయిక్కడ పెద్ద బహిరంగ సభలో స్పష్టం చేశారు ఎన్నికల ప్రచారం ప్రారంభోత్సవం సందర్భంలో ఈ సభ జరిగింది.

ఆ సభలో పాల్గొన్న అనేక వేల మంది ఆమెను 'ప్రజామాత' గా అభినందిస్తూ నినాదాలు చేశారు.

దేశంలో ప్రజలకు పూర్తిగా రాజకీయ హక్కులు నిరాకరించబడటమే తాను తిరిగి పదవి ప్రకారమే పాగిపోతాయి అని శ్రీ శాస్త్రి ఉద్ఘాటించారు.

"మనం సోవియట్‌ని వదిలివేస్తే,దేశమూ కాంగ్రెసు నష్టపడతాయి వచ్చే అయిదు, పదేళ్లలో పరిస్థితి ఏమి కాగలదో నేనుచెప్పలేను ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా కొన్ని చిన్న చిన్న మార్పులు చేయకతప్పదు అయితే మూల విధానం మాత్రం మారరాదు

ఇ తరవరకు ప్రారంభించే కొన్ని ప్రాజెక్టులను వాయిదావేసినంత మాత్రాన నెహ్రూ విధానాన్ని వదిలివేసినట్టు ఎలా కాగలదు"ని శ్రీ శాస్త్రి ప్రశ్నించారు.

ఈ ఎడియంలో కమ్యూనిస్టులు అనవసరంగా వివాదాన్ని లేపారని ఆయన విమర్శించారు

దారిద్ర్యం అంటే ఎమిటో నాకుతెలుసు నేనూ ఒకప్పుడు పేదవాడినే ప్రధానమంత్రి లేక ముఖ్య మంత్రితో సమాన హోదాలో సామాన్య మానవుడు కూడాపరిగణింపబడాలని తాను కోరుతున్నానని శ్రీ శాస్త్రి అన్నారు.

రాజకీయ రంగంలో ప్రవేశించటానికి కారణమని ఆమె తన ప్రసంగంలో చెప్పారు. దేశంలో వయోజనులందరికీ ఓటింగు వుండాలని ఆమె కోరారు.

మాజీ ప్రధానమంత్రులు క్వాజానజీముద్దీన్, చౌధరీ మహమ్మద్ అలీ ఆ సభలో మాట్లాడుతూ: ప్రస్తుతం పాకిస్తాన్‌ను పరిపాలిస్తున్న అయూబ్‌ఖాన్ తన జీవితాంతం అధ్యక్షుడుగావుండిపోవాలని కోరుకుంటున్నాడనీ అతని కుటుంబం అనేక మార్గాల ద్వారా అధికంగా సంపదను కూడబెట్టుకుంటూ వున్నదని విమర్శించారు

ఇటీవల ఢాకాలో జరిగిన విద్యార్థుల ప్రదర్శనల సందర్భమున అనేక విద్యార్థులను పోలీసులు కాల్చివంపారని మరో వక్త అందించారు

బొలీవియాలో అత్యవసర పరిస్థితి ప్రకటన

ప్రభుత్వంపై కుట్ర బయటపడిన అనంతరం

లాపాజ్ (బొలీవియా) సెప్టెంబరు 20

బొలీవియా ప్రభుత్వంపై తల పెట్టినకుట్ర బయట పడిన తరువాత బొలీవియా ప్రభుత్వం నేడు దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించిందని సాధికారికంగా ప్రకటించారు

మాజీ అధ్యక్షుడు హైమాన్ సైలెస్ జావాతోను మరో ఇద్దరు ప్రతిపక్ష నాయకు

(మిగతా 6 వ పేజీలో)

త్వరపడండి!

ప్రత్యేక తగ్గింపు రేట్లు

అక్టోబరు 1 నుండి జనవరి 31, 1965 వరకు

సోవియట్ పత్రికలు

మాసపత్రికలు

	1 సం॥	2 సం॥	3 సం॥
సోవియట్ యూనియన్ (హిందీ, ఇంగ్లీషు, ఉర్దు)	6-75	10-00	13-50
సోవియట్ ఉమన్ (ఇంగ్లీషు, హిందీ)	5-00	7-50	8 50
సోవియట్ లిటరేచరీ (ఇంగ్లీషు)	6-00	9-00	12-00
కల్చర్ & లైఫ్ ,,	6-00	9-00	12-00
సోవియట్ ఫిలిమ్ ,,	6-75	10-00	13-50
ఇంటర్నేషనల్ ఎఫైర్స్ ,,	6-75	10 00	13-50
స్పోర్ట్సు ,,	2-25	3-50	4-50

వారపత్రికలు

మాస్కో న్యూస్ (ఇంగ్లీషు)	5-00	7-50	10-00
న్యూటైమ్స్ ,,	6-00	9-00	12-00

(స్పోర్ట్సుకు మాత్రం 2 సం॥ పైన కట్టినవందాదార్లకే క్యాలండరు యివ్వబడును.)

అనేక రంగులతో నిండిన అందమైన క్యాలండరు ఉచితముగా ప్రతి చందాదారునికి అందించబడును

వివరములకు:

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-4.

విశాలాంధ్ర బుక్‌హౌస్ సుల్తాన్ బజార్, హైదరాబాద్.

విశాలాంధ్ర

ధాన్య వ్యాపారవర్గాల సవాల్

టోకు ధాన్యవ్యాపారం పైన సర్వాధికారం చలాయిస్తూ, ప్రభుత్వ ఉత్తర్వులను ఖాతరు చేయకుండా, ధరలను విపరీతంగా పెంచి వేస్తున్న వారు ధాన్యవ్యాపారులు.

రైతులనుంచి పంట తరుణంలో తక్కువ ధరకు ధాన్యాన్ని కొని నిల్వచేసి కృత్రిమకొరతను సృష్టించి అధిక లాభాలను ఆర్జించటం గత పదిఏండ్లుగా వీరు చేస్తున్నపని.

వచ్చే జనవరినుండి టోకు ధాన్య వ్యాపారంలో, పోటీదారుగా ప్రభుత్వంకూడా ప్రవేశించ నిశ్చయించం చడం వీరికి కంటకంగాఉంది. కనుకనే ఢిల్లీలో సమావేశమైన అఖిల భారత టోకు వ్యాపారుల సంఘం ప్రభుత్వ కార్పొరేషన్ నిర్మాణాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ తీర్మానించింది ఈ పథకాన్ని ప్రభుత్వం విరమించుకోవాలన్నది

ఆహార కొరతకు టోకువర్తకులు కారణం కానేకాదని, ఆహార మండి లాలపేరుతో, గోధుమ మండలాల పేరుతో రకరకాల ఆంక్షలు విధిస్తున్న ప్రభుత్వ విధానాలే కారణమని వీరు తీర్మానించారు.

వివిధ రాష్ట్రాలనుండి 800 మందికి పైగా ప్రతినిధులు ఈ మహాసభకు హాజరైనారు. తమ సభను ప్రారంభించవలసిందిగా ప్రధాని శాస్త్రినే వారు లోగడ ఆహ్వానించారు కాని కారణాంతరాలవలన శ్రీ శాస్త్రి హాజరు కాలేదు.

వచ్చే జనవరి నుండి ప్రభుత్వం ఏర్పరచదలచుకున్న ధాన్యవ్యాపార కార్పొరేషన్ ను నిర్వీర్యంచేసి, వీలైతే మొత్తం ఆ పథకాన్నే బుట్టదాఖలు చేయించటమే ధాన్య వ్యాపారుల లక్ష్యమని స్పష్టం.

బహిరంగంగా ధాన్యవ్యాపారులు, చేసే ఈ వాదనకు వంతపాడేవారు కాంగ్రెసు నాయకత్వంలోనే ఐక్యంగాఉన్న అంశాన్ని గుర్తించుకున్నప్పుడు గుత్తవర్గాల ఈ నవాలీ కుగల 'బలం' బోధపడగలదు.

"మొత్తం టోకుధాన్య వ్యాపారాన్ని ప్రభుత్వం నిర్వహించడం ఒక్కటే ఆహార ధాన్యాల ధరలను అదుపులో పెట్టటానికి సరైన సమర్థం దానికి తోడు బ్యాంకుల జాతీయకరణ వంటి చర్యలనుకూడా తీసుకుంటేనే, ఆ ప్రయత్నం పూర్తిగా జయప్రదమౌతుంది.

ప్రభుత్వం అలాంటిదేమీ చేయడం లేదు

బ్యాంకుల జాతీయకరణ ప్రస్తావననే ప్రభుత్వం తల పెట్టటంలేదు ధాన్య వ్యాపార కార్పొరేషన్, ప్రయివేటు వ్యాపారస్తులతో పోటీ పడి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందేగాని, పూర్తి కొనుగోలుబాధ్యత స్వీకరించదని కూడ చెబుతున్నారు. ఈ సంస్థ ఐనా సవంబరు- డిసెంబరు నెలలల్లా మార్కెట్లో ప్రవేశించగలిగితే అదొకరకం, కాని ప్రభుత్వం తానేలు వరకే సాగిస్తున్నది. ధాన్యవ్యాపార కార్పొరేషన్ బిల్లు ను నవంబరు నెలలోగాని ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టడట బిల్లు తయారు చేయటానికి ఇంత వ్యవధి ఎందుకు అవసరమో ప్రభుత్వానికే తెలియాలి

ఈ పథకాన్ని తూట్లు పొడవటానికి కాంగ్రెసు నాయకత్వంలోనే ఉన్న మితవాద శక్తులు చేస్తున్న కుట్రగానే ఈ జాప్యాన్ని ఎంచవలసి ఉంటుంది

ఈ కార్పొరేషన్ జనవరిలో మార్కెట్లో ప్రవేశిస్తుందని ఆహార మంత్రి సుబ్రహ్మణ్యం ప్రకటించగా, జనవరిలోనో ఫిబ్రవరిలోనో అని ప్రధానమంత్రి శాస్త్రి అంటున్నారు

ఇన్ని హంసపాదులతో ఈకార్పొరేషన్ మార్కెట్లోకి ప్రవేశించే సమయానికి, కొనటానికి ధాన్యమే ఉండదు.

కనుక ప్రభుత్వమే ధాన్యవ్యాపారం నిర్వహించాలని కోరే ప్రజాతంత్రవాదులందరూ ఈ కార్పొరేషన్‌కు అవసరమైన సన్నాహాలు పూర్తిచేసి, వెన్వెంటనే, నవంబరు కల్లా ఇది మార్కెట్‌లోకి ప్రవేశించాలని ఆందోళన చేస్తున్నారు.

ఇందుకు విరుద్ధంగా అసలీకార్పొరేషన్ నిర్మాణాన్నే విరమించుకోవలసిందిగా టోకువర్తకులు వత్తిడి చేస్తున్నాయి

ఆహార కొరతకు తమ బాధ్యత లేదని, ప్రభుత్వ అవకతవక విధానాలే కారణమని ఈ వర్గాలుచేసే వాదన అర్థరహితం. అసలు టోకు వ్యాపారులపట్ల నిరంతరం లొంగుబాటు ప్రదర్శించటమే ప్రభుత్వ అవకతవకవిధానాలలోని కీలకాంశం

గత సంవత్సరంకంటే ఈఏడు ఉత్పత్తి పెరిగింది కాని ఈ పెరిగినపంట మార్కెట్లోకి రాకుండా నిల్వచేశారు, టోకు వ్యాపారులు మార్కెట్‌నే ఆకట్టుకున్నారు.

తమ వద్ద నున్న స్థాకులను ప్రభుత్వానికి సకాలంలో తెలియజేయాలనే ఉత్తర్వును ఎవరో కొందరు తప్ప అత్యధిక సంఖ్యాకులైన నిల్వదారులు ఖాతరు చేయనే లేదు నిల్వలను తెలియచేయటానికి ప్రధాని శాస్త్రి విధించినగడువు గడచి నెలలు దాటిపోయింది ఐనా ఉత్తర్వును ఉల్లంఘించి వారిపై అధికారులు ఎట్టి చర్యలు తీసుకోలేదు

రొంమెత్తనైతే గుర్రం మూడు కాళ్ళతో నడుస్తుందంటారు.

ప్రభుత్వం మెతకదనాన్ని లొంగుబాటును అవకాశంగా తీసుకొని అధికలాభాపేజావరులు అనాటికానాటికి మరింత రెచ్చిపోతున్నారు

మహారాష్ట్ర ధాన్యం నిల్వదారులు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయబోమని తీర్మానించారు సెప్టెంబరుఅఖరునుండిపర్తకాన్ని మానివేస్తామన్నారు ఢిల్లీవర్తకులు ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట ధరలను పక్కటెట్టి, హెచ్చు ధరలకు నరుకు విక్రయిస్తున్నారు ఒక నగరంలోనో ఒక రాష్ట్రంలోనో కాదు, దేశమంతటా, ఎక్కడా ప్రభుత్వం నిర్ణయించిన ధరలు అమలు జరగటం లేదంటే ఆశ్చర్యం లేదు

వర్తకులు నరుకును దాచేస్తున్న సంగతి జగద్విదితం అ అంశాన్ని నిరూపించటానికి పెద్దవాదన అక్కరలేదు ప్రధాని శాస్త్రి లోక్‌సభలో మాట్లాడుతూ "ఒక రాష్ట్రంలో చాకదుకాణాలకు అందజేసిన పప్పు ధాన్యాలలో 30 శాతం వరకు రహస్యంగా ఇతర రాష్ట్రాలకు చేరవేయబడుతున్నది" అని అంగీకరించారు

దేశమంతటా బహిరంగ మార్కెట్లు, పోటీగా చీకటి మార్కెట్ కొనసాగిస్తున్నది ఆ మార్కెట్‌లో దొరకని నరుకులేదు. ఐతే ధర మాత్రం విపరీతం

కనుక ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ చీకటి మార్కెట్‌ను అంతం చేయటానికి ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకుంటుందా లేదా అనేదే ప్రశ్న

ధాన్యవ్యాపార కార్పొరేషన్ స్థాపన అట్టి చర్యలలో ఒక భాగం

ఈ చర్య జయప్రదం కావాలంటే కార్పొరేషన్ నిర్మాణాన్ని జనవరి దాకా వాయిదా వేయకముందుగానే మార్కెట్‌లోకి ప్రవేశించి రైతులనుండి సరసమైన ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి ప్రయివేటు వ్యాపారస్థులతో పోటీపడి, ఎంతో కొంత నామమాత్రంగా ధాన్యం కొనుగోలు చేయటం కాక, మార్కెట్‌ను కంట్రోలు చేయగల మోతాదులో పెద్ద ఎత్తున నరుకును కార్పొరేషన్ కొనుగోలుచేయాలి.

అలాకాక అడుగడుక్కూ, దొంగ నిల్వదారుల బెదరింపులకు లొంగిపోతూ, ధాన్యవ్యాపారకార్పొరేషన్‌ను నిరుపయోగం చేసే విధంగా నామమాత్రపు చర్యలనుప్రభుత్వంతీసుకొని అంతటితో తమ బాధ్యత తీరినట్లు సంతృప్తిపడినట్లయితే ఫలితంశూన్యం ఆహార సంక్షోభం మరింత తీవ్రం కావటం తప్పదు

కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వాన్ని రెట్టింపుచేసేందుకై పిలుపు

కొత్త సభ్యులను చేర్చుకొని నిర్మాణాన్ని పటిష్ఠం చేయమని కేంద్ర కార్యవర్గం విజ్ఞప్తి

మన పార్టీ నిర్మాణం, ప్రజల్లో పార్టీకి గల పలుకుబడికి అనుగుణంగా వుండకపోవడం మన పార్టీలో చాలా కాలంగావున్న బలహీనతల్లో ఒకటి పార్టీ సభ్యత్వం ప్రతిబింబించే దానికన్న పార్టీ పలుకుబడి ఎంతో ఎక్కువగావుంది. పార్టీ తన రాజకీయ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలంటే పార్టీకి ప్రజల్లోగల పలుకుబడికీ, పార్టీ నిర్మాణానికి మధ్య గల అంతరాన్ని తొలగించవలసిన అవసరముంది.

పార్టీసరుపుతూ వచ్చిన ప్రజాపోరాటాల్లోనూ ఉద్యమాల్లోనూ వేలాదిమంది క్రియాశీలురు పాల్గొంటూవున్నారు. కాని వారికి పార్టీలో స్థానంలేదు వారిలో కొంతమంది చాలాకాలం నుంచి పార్టీతోనే వున్నారు వారిని పార్టీలోనికి తీసుకోకుండావుంటే బహుశా జనిదాంతం పార్టీ బయటనేవుండి పనిచేసేవారుగా నిర్విరోధులు.

మహా విశాఖపట్నోద్యమం, 1963 సెప్టెంబరు 13 న జరిగిన చరిత్రాత్మకమైన ఉరిరేగింపు అధిక ధరలకు వ్యతిరేకంగానూ, కరువుభత్యం మొదలగుకోర్కెలకోసమూఅఖిలభారత ప్రభుత్వ యూనియన్ కాంగ్రెస్ నిర్వహించిన అలచెలవారీ పోరాటం (పార్టీలో వచ్చిన చీలికమూలంగా దీన్ని రెండవ దశలో ఆపవలసి వచ్చింది) ఆహార ధాన్యాల అధిక ధరలకు వ్యతిరేకంగా మనపార్టీనడిపినమహాసత్యాగ్రహమూ, రాష్ట్రాలలో నడిపిన అనేక ఇతర పోరాటాలు మొదలగు ఉద్యమాలు కూడా ఇటీవల వేలాది క్రియాశీలురను పైకి తెచ్చింది

ఒకవైపు పార్టీసభ్యులకు రాజకీయపరిజ్ఞానం కలిగించేందుకు ఏమీచేయకుండానే మరోవైపు పార్టీ సభ్యులు రాజకీయంగా వెనుకబడివున్నారని గొణగటం మనకొక అలవాటయింది. పార్టీ నాయకత్వంయొక్క ఈ వైఖల్యం, క్రియాశీలురను పార్టీలో చేర్చుకోకపోవడానికి ఒక సహేతుకమైన కారణంగా చూపుతూవున్నాము.

పార్టీపై అనురాగం

పార్టీనాయకత్వం ప్రదర్శించిన నిర్లక్ష్యమే వీరిని పార్టీబయట వుండడానికి కారణం. ఈ క్రియాశీలురకు ప్రజా ఉద్యమాలను గుర్తించి ఆదరించిన అనుభవముంది. పార్టీ స్త్రీ ప్రేమవుంది. తమ కిచ్చిన పనిని నిర్వహించడానికి ఎప్పుడూ వీరు సంసిద్ధంగానే వున్నారు. కొరవడిన దల్లా రాజకీయ పరిజ్ఞానమే.

కాబట్టి వీరందరినీ వెను వెంటనే పార్టీలో కాండిడేట్ సభ్యులుగా తీసుకొని, వారికి వెంటనే రాజకీయ శిక్షణ ఇవ్వాలి

కొత్త సభ్యత్వం విషయంలో పార్టీ నిర్బంధకులు పెట్టిన అభ్యంతరంవల్ల, విజయవాడ మహాసభకు ముందున్న సభ్యత్వ ప్రాతిపదికపై పార్టీ మహాసభ జరపాలని జాతీయ సమితి నిర్ణయించి వలసివచ్చింది.

పార్టీ మహాసభలో కొత్త సభ్యులకు ప్రాతినిధ్యంవున్నా వుండకపోయినా కొత్తసభ్యులను చేర్చుకోవడం పార్టీకమిటీల మామూలుగా నిర్వర్తించవలసిన విధి. కాని, పైనపేర్కొన్న వివాదంవల్ల కూడ పార్టీ సభ్యులను చేర్చుకోవడానికి జరుగవలసిన కృషి మందగించింది

ఒక క్షణమైనాసరే ఈ క్రియాశీలురను పార్టీ బయటవుంచడం నేరం వారిని వెంటనే మన పార్టీలో కాండిడేట్ సభ్యులుగా చేర్చుకొని తీరాలి రాష్ట్ర జిల్లా తాలూకా రాష్ట్రీ మహాసభలకు జరిపే సన్నాహాలతో పాటు కొత్త సభ్యత్వం చేర్చుకొనే కార్యక్రమంకూడా కొనసాగాలి ప్రతి రాష్ట్రంలోనూ పార్టీ సభ్యత్వం చేర్చుకొనేందుకు వారోత్సవమో పక్షోత్సవమో జరుపవచ్చు

డిసెంబరులో పార్టీ మహాసభ జరిగేటప్పటికే, సభ్యత్వం రెట్టింపు కావాలనే దృష్టితో మనం పనిచేయాలి వాస్తవంలో సప్తమ మహాసభకు ద్విగుణీకృత సభ్యత్వాన్ని అందచేయాలి దానికి సప్తమ మహాసభ ఎన్ రోల్ మెంటు అని నామకరణం చేయవచ్చు

1963 జూన్ 30 తో అఖరయిన 1962 సభ్యత్వ ప్రాతిపదికపై పార్టీ మహాసభ జరపాలని జాతీయ కమిటీ నిర్ణయించింది. ఈ నిర్ణయంలో మార్పులేదు. కొత్తగాచేర్చుకోబడిన సభ్యులు కాండిడేట్ సభ్యులుగా ఉంటారు. పార్టీ నిబంధనావళి ప్రకారం వీరు ఆరునెలల తరువాత పూర్తి సభ్యులవుతారు. అయితే వారు తాలూకా మండల మహాసభలకు పరిశీలకులుగా హాజరవుతారు

క్రియాశీలురను పార్టీలో చేర్చుకొనే సందర్భంలో క్రింది అంశాలు దృష్టిలో వుంచుకోవాలి :

- పార్టీ సభ్యుల విధులు, హక్కులను గురించి పార్టీ నిబంధనావళిలోని 10, 11 నిబంధనలలో వివరించబడింది. క్రియాశీలురను పార్టీలో చేర్చుకొన్న తరువాత వారికి పూర్తి సభ్యులకున్న విధులు హక్కులు వుంటాయి. అయితే ఒక్కమినహాయింపు: ఏ తీర్మానంపైననైనా ఓటు చేసే హక్కుగాని, ప్రతినిధులను ఎన్నుకొనే హక్కుగాని, ఎన్నుకోబడే హక్కుగాని వుండదు.

4 (1)నిబంధనలప్రకారం పార్టీసభ్యత్వానికి అవసరమయిన కనీస అర్హత లివి :

1. అతను 18 సంవత్సరముల అంతకుపై బడి వయస్సున్న భారత పౌరుడై వుండాలి.

2. పార్టీ కార్యక్రమాన్ని, నిబంధనావళిని అంగీకరించాలి.

3. ఏదో ఒక పార్టీ కాలో పనిచేయడానికి, నిర్ణయాలను అమలు జరపడానికి అంగీకరించాలి.

4. పార్టీ సభ్యత్వక్రమం క్రమంగా చెల్లించాలి.

—ఇలా చేర్చుకోబడిన ప్రతి కాండిడేట్ సభ్యుడూ ఒక్క రూపాయి సభ్యత్వ రుసుము చెల్లించిన అనంతరం ఆ యా శాఖల సర్వసభ్య సమావేశాల్లో వారు క్రింది ప్రమాణ స్వీకరణపై సంతకంచేయాలి.

పార్టీ లక్ష్యాలను, ఆశయాలను నేను అంగీకరిస్తున్నాను. పార్టీ నిబంధనావళికి కట్టుబడి వుండటానికి, పార్టీ నిర్ణయాలను విధేయతతో అమలుజరపటానికి అంగీకరిస్తున్నాను

కమ్యూనిస్టు ఆదర్శాలకు అనుగుణంగా నడుచుకొనడానికి కృషి చేస్తాను. నా వ్యక్తిగత ప్రయోజనాలకన్న పార్టీయొక్క ప్రజలయొక్క ప్రయోజనాలనే మిన్నగా పరిగణించి కార్మికవర్గానికి దేశంలోని శ్రామిక ప్రజానీకానికి నిస్వార్థంగా సేవచేస్తాను. (5 వ నిబంధన)

ప్రతిఒకరు వేరు వేరు ప్రమాణస్వీకార పత్రాలపై సంతకం చేయటానికి మాను. ఒకే కాగితంపైఎనుపవరిగంగా ప్రమాణపాఠాన్ని వ్రాసి క్రింద అయాశాఖలలోని కాండిడేట్ సభ్యులచే సంతకాలు చేయించవచ్చు.

నాల్గవ నిబంధనలో పేర్కొన్న కార్యక్రమ పద్ధతిలో వచ్చే ఇబ్బందులు తొలగించడానికి, ఆలస్యం లేకుండా కొత్త సభ్యులను చేర్చుకోవడానికి పై పద్ధతిని సూచిస్తున్నాము

పార్టీ కమిటీలు తమ అనుకూలాన్నిబట్టి కొనిఉత్తరోత్తరా సభ్యత్వాన్ని పొందులనుఇవ్వవచ్చు

కాండిడేట్ సభ్యత్వ వ్యవధి ముగిసిన తర్వాత, ఆ కాండిడేట్ సభ్యులు పూర్తి సభ్యత్వానికి అర్హులా కారా అనే విషయం పార్టీశాఖలేకకమిటీకాండిడేట్ సభ్యులను పూర్తి సభ్యులుగా చేర్చుకోవచ్చు; లేదా వారి కాండిడేట్ సభ్యత్వ వ్యవధిని మరో అరు నెలలకు మించకుండా పొడిగి దవచ్చు ఏ కాండిడేట్ సభ్యుడయినా అనర్హుడని తేలితే, అతని లేక అమె కాండిడేట్ సభ్యత్వాన్ని పార్టీ శాఖ లేక కమిటీ రద్దుచేయవచ్చు" (నిబంధన 4 (8)

రాజకీయ శిక్షణ

పార్టీలో చేర్చుకొనబడే ఈ క్రియాశీలురకు, పార్టీ పాతసభ్యులకు పార్టీ మహాసభ ముగిసిన వెంటనే రాజకీయ శిక్షణ ఇవ్వవలసివుంది

వందల వేల సంఖ్యలో సభ్యులు హాజరయ్యే పెద్ద పెద్ద పాఠాలలను జయప్రదంగా నడపవచ్చు, కొన్ని చోట్ల ఈ పద్ధతి జయప్రదం అయింది. పార్టీ సభ్యులు సులభంగా అర్థం చేసుకొనేటట్లుగా, మార్క్సిస్టు సిద్ధాంతం పార్టీ కార్యక్రమం మొదలగు వాటిపై కరపత్రాలు, చిన్నచిన్న పుస్తకాలు ప్రచురించాలి

ఇందుకు పార్టీ కేంద్రం ఇంగ్లీషులో కొంత సాహిత్యం ప్రచురిస్తుంది పార్టీ పాఠశాలలకు అధ్యాపకులను తయారు చేయడానికై అధ్యాపకుల శిక్షణా తరగతులను ఏర్పాటు చేయాలని పార్టీ కేంద్ర పథకం చేసుకొన్నది.

ఈలోగా పార్టీ కమిటీలు వెంటనే పైన పేర్కొన్న క్రియాశీలుర నందరినీ పార్టీలో చేర్చుకోవాలి.

ప్లస్ మైనస్‌లను గురించిన నందా గణితశాస్త్రప్రావీణ్యం

— 'అంతర్వేది'

దేశంలో ఇంకా మిగిలివున్న బహు కొద్దిమంది గాంధీవాదుల్లో శ్రీ నందా ఒకరు అయితే ఆయన తర్కశాస్త్రంలోకూడా ఉక్కుపిడిమని మొన్నటి వరకూ ఎవరికీ తెలీదు

ఆయన అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభలో ప్రసంగిస్తూ ప్లస్ ఒకటి మైనస్ ఒకటి కూడితే గుండునున్నా అవుతుందికాని రెండు కాదుసుమా అని హెచ్చరించడంలో యావత్తు ప్రతిపక్షాన్ని ఒక్క దెబ్బతో చిత్తుచేశామనుకొన్నాడు.

వేరు వేరుగావున్న ప్రతిపక్షం కాస్త ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించేందుకు రాజకీయంగా ఏకమైనదాయని నందాగారి ఎత్తిపొడుపు.

అతరువాత ఆయన కాంగ్రెస్ గణగణాలను-కంటికి కనపడేవీ, కాంగ్రెసు అవిశ్వరిందునున్నవీ-ప్రస్తుతిస్తూ కాంగ్రెస్ సంస్థ అనేది దేశ సుస్థిరతకు మారుపేరన్నాడు. కాంగ్రెస్ పతనమంటే ప్రళయమేనన్నట్లు మాట్లాడాడు.

గంటకుపైగా సాగిన ఉపన్యాసంలో పురాణపాలాకు కొదువలేదు. కాబట్టి వినడానికి బాగానే వుంది. వాస్తవంలో ప్రస్ గ్యారీలో అంతవరకు తూగుతూ తూచుతున్న నేను నందాగారు మాట్లాడుతున్నంతసేపు హుషారుగానే విన్నాను

అయితే ప్లస్ ఒకటి మైనస్ ఒకటి కలిసి సున్న అవుతుందని హోంమంత్రి ప్రకటించిన గణితశాస్త్ర ప్రాథమికసూత్రం ప్రతిపక్షానికి మాత్రమే అన్వయిస్తుందా?

స్వతంత్రపార్టీ అవిశ్వాస తీర్మానాన్ని బలపరచలేదు. మరి స్వతంత్ర, కాంగ్రెసులు కలిస్తే రెండవుతుందా? ఈ కలయికకు ప్లస్ మైనస్‌ల ప్రమేయ లేదా?

అదలా వుంచండి. కాంగ్రెస్ లోపలేవున్న ప్లస్‌లు, మైనస్‌లను గురించి శ్రీ నందా ఆలోచించారా?

భువనేశ్వర్ అఖిలభారత కాంగ్రెసు కమిటీల సమావేశాలకార్యక్రమాన్ని అయన ఒక సారి పరిశీలిస్తే అందులో ఈ ప్లస్‌లు, మైనస్‌లు చాలా కనపడతాయి.

అయితే భువనేశ్వర్‌లో నందా ప్లస్సూ కాకుండా, మైనస్సూ కాకుండా మధ్యలో గరిడీ చేరాడనుకోండి అది వేరే విషయం కాని, బ్యాంకుల జాతీయకరణ, ఆహారధాన్యాల ప్రభుత్వ వ్యాపారం, మొదలగు కీలకసమస్యలపై శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, టి. టి. కృష్ణమాచారి, బాబూ జగజీవన్ రామ్ మైనస్ పక్షమయితే శ్రీ మీనన్ మాలవీయా, అజాద్, పైనన్, గోవిందసాహే తదితరులు ప్లస్ పక్షం తొక్కారు

ఇప్పుడు నందా తర్కాన్నిబట్టి భువనేశ్వర్ తరువాత కాంగ్రెస్ వూరూవాడా మారి వుదారిగదా, మరి ఏలా వుంది?

ఇంతేకాదు ప్రతిపక్షం అలాంటిత్వానికి, ఘోరకావని పరిపాలనకు తగవంతుడు నృష్టించిన కాంగ్రెస్‌సంస్థ స్థిరత్వానికి మాడు పేర్లని శ్రీనందా అంటున్నారు.

నిజాయితీ పరుడైన గాంధీవాదిగా ఇది నిజమని ఆయనమనస్సాక్షిగా నమ్ముతున్నారా? కాంగ్రెస్ సంస్థ భారత ప్రజాస్వామ్యానికి ట్టి గొమ్మా? స్థిరత్వానికి ప్రతీకాకాదని సరిగ్గా సంవత్సరం క్రితం ఆ నందాగారే అన్నారు.

అమ్రోహా, రాంకోట్, పరూకాబాద్, ఉపఎన్నికల్లో కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోయిన తరువాత ఆయన కాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికి సమర్పించిన వివేదిక అర్థవత్త వాత్తు 'అంతర్వేది' మరచిపోలేదు

కాస్త మంత్రివర్గంలో ద్వితీయస్థానం అలంకరించినతరువాత నందాగారు ఆ నివేదికపంగతే మరచిపోయారేమో, 1963 జూన్ 3 వ తేదీగల ఆ వివేదిక ప్రతిని ఆయనకు బహూకరిద్దామని ఉంది ఈలోగా అందులోని కొన్ని భాగాలను మాత్రం ప్రతికాముఖంగా అయన దృష్టికి తీసుక వస్తున్నాం.

—"రాజకీయంగా, అన్నిస్థాయిలలోనుఅనైక్యతా, ఒకే దృక్పథం లేక పోవటం, భేదాలు, ముఠాలు, పరస్పర నిందారోపణలు, పరస్పర విరుద్ధమైన లక్ష్యాలు-ఇదీ, కాంగ్రెస్ స్వభావ స్వరూపాలను గురించి ప్రజల్లో వ్యాపించిన భావం."

కాంగ్రెసు అంటే స్థిరత్వానికిప్రత్యామ్నాయ పదంగా ప్రజలు భావిస్తున్నట్లు అనాడు శ్రీనందా అనుకోలేదేమరి

—'కాంగ్రెసు సిద్ధాంతాలంటేనూ, మూలసూత్రాలంటేనూ విశ్వాసం, ఉత్సాహంలేనివారి వల్లకాంగ్రెస్ చాలాబలహీనమైనదని ఇవంటే వారిలో కొంతమంది ప్రచ్ఛన్నంగా ద్వేషంకూడా పెళ్ళగక్కుతూ వుండవచ్చు."

అద్దరు బోసీలుకూడా ప్లస్ మైనస్ కలగూరగంపే!

—"కాంగ్రెస్‌వల్ల ప్రజల విశ్వాసం, అండదండల విషయంలో భయం నాస్తి' అనటానికి వీలులేదు."

—దీర్ఘకాలం కాంగ్రెస్ పరిపాలన కొనసాగగలదనే ధీమా అప్పుడేమైందో?

హోం మంత్రిగా, పార్లమెంటులో బాధ్యతనేను నిర్వహించాలి గదా అని అయన అంటే అభ్యంతరం లేదు అయితే సదాచార ఉద్యమానికి అతుల్యఘోష్ కూడ ఊత మిస్తున్నాడని నందాగా రన్నట్టుగు సవ్వేవారూ ఉన్నారు. అయ్యో పాపమని జాలిపడేవారూ వున్నారు.

(మ్యూఏజ్ నుండి)

కార్మిక సంఘాల విచ్ఛిత్తికి పూనుకున్న పోటీపార్టీవారి ఆటకట్టు: నెల్లూరుజిల్లా మోటారు లేబరు యూనియన్ సమావేశ వివరాలు

నెల్లూరు, సెప్టెంబరు 20

నెల్లూరుజిల్లా మోటారు లేబరుయూనియన్ జనరలబాడీ సాంబశివరావు సమావేశం ఈనెల 19 వ తేదీ పొయంత్రం నెల్లూరు వర్మనెట్ వందు ఆసీసమహాలులో యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ టి రాయప్పగారి అధ్యక్షతన జరిగింది. మూడువందలమంది మోటారు కార్మికులు ఈ సమావేశమునకు హాజరైనారు యింతవరకు యూనియన్‌లోనేయుండి ఈ మధ్యకాలంలో యూనియన్‌ను విచ్ఛిన్నం చేయడానికి తీవ్రంగా ప్రయత్నాలు సాగిస్తూవున్న పోటీ పార్టీ శ్రీయుతులు వారు కులు ఎన్.వి. కృష్ణయ్య, జె. శేషారెడ్డి, యన్. కాంతారావు మొదలగువారు కలిసి ఈ సమావేశానికి సభ్యులను రానీయకుండా తీవ్రప్రయత్నాలు సాగించినప్పటికినమావేశానికి 300 మంది మోటారు కార్మికులు హాజరుకావడం నెల్లూరుజిల్లా మోటారులేబరు యూనియన్ చరిత్రలోనే అపూర్వవిషయం పోటీ కమ్యూనిస్టుపార్టీకి చెందిన కొందరు త్రోవలుకాని కరపత్రాలు పంచుతూ, సమావేశమునకు రాకీయకుండా తీవ్రప్రయత్నాలు సాగించినా, కార్మికు లందరు పూర్తిగింపుగా నినాదాలు యిచ్చుకొంటూ సమావేశనలానికి రావడం కార్మికుల పట్టుదలను తెలియజేసింది

ఆంధ్రప్రదేశ్ మోటారు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ తోస్యబట్ల సత్యనారాయణగారు మహాసభను ప్రారంభించుతూ నెల్లూరుజిల్లా మోటారులేబరు యూనియన్‌తో తనకుగల సంబంధాలు, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో మోటారు రవాణా కార్మికుల నెదుర్కొంటున్న ప్రధాన సమస్యలన్నింటినీ వివరించుతూ కార్మికవర్గ ఐక్యతను దృఢతరం చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ సమావేశం జయప్రదం కావాలని కోరినాడు అస్వస్థులుగా వుండిన యూనియన్ గౌరవాధ్యక్షులు శ్రీ వి. అనంతరామయ్యగారు సమావేశానికి అరుదెంచి విచ్ఛిన్నకుల ప్రయత్నాలనుండి జిల్లా మోటారు లేబరు యూనియన్‌ను కాపాడుకోంటూ ఉద్యమాన్ని ముందుకు తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

తెలంగాణా ఉద్యమం, తదితర ప్రజాపుద్యమాల నాయకుడు డాక్టరు జయసూర్య, అంతర్జాతీయ కమ్యూనిస్టు పుద్యమంలో ప్రముఖ నాయకుల కోవకుచెందిన కామ్రేడ్ మారిస్ థోరే, పామిరోబోగ్లియాటీ బెంజిమిన్ జేనీన్‌గారల అకాలమరణానికి సంతాపాన్ని ప్రకటిస్తూ సమావేశంలోని వారంతా తమ శ్రద్ధాంజలి ఘటించారు.

నెల్లూరు జిల్లా మోటారు లేబరుయూనియన్ ప్రధాన కార్యదర్శి పి. రామకోటయ్య గత మహాసభనుండి నేటివరకు యూనియన్ సాగించిన కార్యకలాపాల సమీక్షను మహాసభలో ప్రవేశపెడుతూ, ఈ నాయకత్వం బోనస్ విషయంలోను, గ్రాట్యూటీ హక్కు అమలు జరిపించు విషయంలోను కనిపన పేతనాలు, ప్రావిడెంటుఫండు, ఉద్యోగభద్రత మొదలగు పెక్కు సమస్యలలో యూనియన్ సాగించిన పోరాటాలుసాధించిన విజయాలు వివరించారు. ఎంతో చరిత్ర, పేరుప్రతిష్ఠలు కలిగిన నెల్లూరు జిల్లా మోటారు లేబరు యూనియన్‌ను, విచ్ఛిన్నం చేయడానికి యిటీవల కొంతకాలం నుండి శ్రీయుతులు యన్. వి. కృష్ణయ్య, జె శేషారెడ్డి, యన్, కాంతారావుగారల గ్రూపువారు చేస్తున్న ప్రయత్నాలన్నింటినీ వివరించి కార్మికుల ఐక్యతే వీటి నన్నింటిని త్రిప్పికొట్టగలదని అన్నారు.

నూతన సంవత్సరానికి శ్రీయుతులు వి. అనంతరామయ్యగారు గౌరవాధ్యక్షులుగాను, టి. రాయప్ప అధ్యక్షులుగాను, మహమ్మద్ యూసఫ్, సి. వి సుబ్బరామయ్యగారలను ఉపాధ్యక్షులుగా, పి. రామకోటయ్య ప్రధాన కార్యదర్శిగాను, భాదరు భాషా, గుండవరం సేదురామిరెడ్డి గారలను సంయుక్త కార్యదర్శులగాను, జె రాజగోపాల్ కోశాధికారిగాను మరో 19 మంది కార్యనిర్వాహక సభ్యులు వర్గ ప్రతినిధులుగాను ఏకగ్రీవముగా యెన్నుకోబడ్డారు. - మెకానిక్కులు ఫిట్టర్లు, డ్రైవర్లు, కండక్టర్లు, గుమాస్తాలు వర్క్‌షాపులలోని వివిధ శాఖలలోకి చెందిన సభ్యులతో ఎన్నుకోబడిన యీ కమిటీ సమావేశాని కరుదెంచిన మూడువందలమంది సభ్యులను ఎంతో ఉత్సాహపరిచింది

తరువాత సమావేశం క్రియాతీర్మానాలను ఆమోదించింది.

తీర్మానాలు

ఆహారధాన్యాలను హోకడిపోల ద్వారా ప్రజానీకానికి కందరికీ కుటుంబానికి కావలసిన పూర్తిరేషన్నూ కిలోగ్రాము రు 0.50 లు వంతున కార్డులపై సప్లయి చేయాలి.

బోనస్ కమిషన్ సిఫారసులను యజమానులకు అనుకూలంగా కార్మికులకు నష్టదాయకంగా మార్చు చేసిన శేషద్రప్రభుత్వ తీర్మానాలను నిరసిస్తూ యీ కార్మిక వ్యతిరేక తీర్మానం వ్యతిరేకంగా పోరాడే నిమిత్తం దేశం లోని కార్మికవర్గమంతా ఐక్యంకావాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు కార్మికులు కరువుభత్యం పెంపుదల, యితర కోర్కెలనిమిత్తం యీ నెల 15 వ తేదీనుండి సాగించవచున్న సమ్మెకు పోరాటాన్ని బలపరుస్తూ వారి కోర్కెలను వెంటనే తీర్చవలసిందిగా ప్రభుత్వాన్ని సమావేశం కోరుతూవుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రోడ్డు, రవాణా కార్మికు కోర్కెలను బలపర్చుతూ వాటిని వెంటనే వెలవెర్చాలని ప్రభుత్వాన్ని కోరడమైంది.

యూనియన్ నిర్మాణానికి, ఆఫీసు నిర్వహణకు సంబంధించిన మరికొన్ని తీర్మానాలు కూడా ఆమోదించారు. అలాగే యూనియన్ విచ్ఛిన్నకుల తర్కలను విరసించుతూ కూడా మరికొన్ని తీర్మానాలు జరిగినవి.

మరియొక తీర్మానములో రాష్ట్రములోని మిగిలిన జిల్లాలోని బస్సురూట్లనుకూడా త్

వర్చావేదిక.

ఉద్యోగాలలో, వృత్తులలో స్త్రీలకు ఈనాడు ఎదురౌతున్న సమస్యలు

అంతరిక్షంలో కూడా ఆడవాళ్ళు ప్రయాణంచేసి, సురక్షితంగా క్రిందికి వస్తున్న యీ రోజుల్లో, ఏ మహిళకైనా తాము కూడా పురుషులతో సమానంగా తులతూగాలనే కోర్కె ఉదయించడం సహజం అయితే వారి కోర్కెల నెంతవరకు తీర్చుకో గలుగుతున్నారనే విషయం పరిశీలించవలసి వుంది.

ఆయా దేశాల సాంఘిక, ఆర్థిక పరిస్థితుల వల్ల కొన్నిదేశాల్లో స్త్రీల పరిస్థితి మరీ అధ్వాన్నంగావుంది స్త్రీలు బయటకు రావాలన్నా, పురుషులతో సమానంగా నెలగాలన్నా పూర్వాచారాలు అడ్డువస్తున్నాయి. ముఖ్యంగా ఇవి మధ్య తరగతి ప్రజలే వట్టింపుగా భావిస్తున్నారు కొన్ని ప్రాంతాల్లో అసలు స్త్రీలకిచదువే దుఃఖ! ఉద్యోగాలుచేయబోతారా! అని పెద్దపిల్లలైన తర్వాత చదువు మానిపిస్తున్నారు కాని యీ వట్టింపులన్నీ రోజురోజుకూ క్రమంగా తగ్గుతున్నవన్న విషయం కూడ మనం గమనించాలి

సోషలిస్టు దేశాలు

'స్త్రీలు, పురుషులతో సమానంగా తమ వంతు బాధ్యతను తప్పకుండా నిర్వహించ గలరని రుజువుగా చెప్పవచ్చు. అందుకు విప్లవానంతరం సోషలిస్టుదేశాలే. సోషలిస్టు దేశాల్లో అన్ని రంగాల్లో స్త్రీలు తమవంతు బాధ్యతను నిర్వహించటంలో పురుషులకు ఏమాత్రం తీసిపోరని విరూపించారు. అపోలో రుల్లో గుమస్తాలు, పాఠశాలల్లో ఉపాధ్యాయుల దగ్గర నుంచి పొలాల్లో ట్రాక్టర్లునడపడం, పరిశ్రమల్లో యంత్రాలు నడపడం తోనేగాక అంతరిక్ష యానంలో కూడా స్త్రీలు తమ గుడుతు బాధ్యతలను జయప్రదంగా నిర్వహించ గలరని నిరూపించారు

అయితే వీటన్నిటికి కారణం ఏమిటి? ఆ దేశాల్లో స్త్రీలు పురుషులతో సమానంగా తమ విధ్యుక్త ధర్మాన్ని నెరవేర్చటానికి వారికి గల అవకాశాలేమిటన్న విషయాలు మనం పరిశీలించాలి.

శిశు పోషణాలయాలు

అక్కడ స్త్రీలు కూడా దాదాపు అందరూ పెండ్లిచేసుకుంటారు. ఆ తర్వాత వారివారి అభిలాష ననుసరించి వృత్తివిద్యలో ప్రవేశిస్తారు. దీనిలో వారికి సరైన శిక్షణ పొందటాని కవకాశాలున్నాయి తర్వాత ఉద్యోగందొరకలేదనేదాట వారికెప్పుడూలేదు. వారు పురుషులతో సమానంగా తమ బాధ్యతను నిర్వహించుకుంటున్నట్లుగానే వలెకూడా పురుషులతో సమానంగా పొందగల్గుతున్నారు. వారికి వివాహమైన తర్వాత, భార్యా, తల్లులిద్దరు వారికిష్టమైనచోటుకు ఉద్యోగాన్ని మార్చుకొనుటకు అవకాశమున్నది. పిల్లలు పుట్టిన వారికి, వారి సంరక్షణ ఎలాగా అని చింతించవలసిన అవసరంలేదు. ప్రభుత్వంచే నడపబడుతున్న శిశుపోషణాలయాలున్నాయి అక్కడవారి నిర్దిష్టకాలం పాలించటానికి కనీసం 80 నిమిషముల పాటు ఇచ్చుటకు కనీసము 80 నిమిషము లైనను విరామం ఇవ్వునట్లు ఆయా అధికారులకు ఉత్తర్వులు ఇవ్వవలసిందిగా కోరుచున్నాను

వల్లెటూడులందు కిండర్‌గార్డెన్, నర్సరీస్ నెలకొల్పు లేనందున ఆరోనిమిషములవిరామం ఇచ్చేటట్లు ప్రభుత్వము తగుచర్య తీసుకోవాలి వల్లెలందు నర్సరీస్ నెలకొల్పు పెట్టిన మరీ మందిని రాత్రళ్ళర్తలు ఉద్యోగిస్తులైనవారికి ఇది ఎంతో సౌకర్యంగా ఉంటుంది తరోజు పురుషునితో సమానముగా స్త్రీలు ఉద్యోగము చేయవలసిన అవసరంఉంది. కాని అందుకు తగ పరిస్థితులు సౌకర్యాలులేవు

నేను ఒక ఉపాధ్యాయిని. పై మూడు స్త్రీలకు అనేక అదనపు సౌకర్యాలు కల్పించబడ్డాయి. అంటే సోవియట్, జెకోస్లొవేకియా మొదలైన సోషలిస్టు దేశాల్లో స్త్రీలకు ప్రసవ సమయంలో ప్రసవానికి ముందు 56 రోజులు ప్రసవం తర్వాత 56 రోజులు సెలవు జీతం మీద యివ్వబడుతుంది. అంతేగాక పిల్లవాడు విషయంలో గూడా పురుషులకంటే 5 సంవత్సరాలు ముందే స్త్రీలు పింఛను పుచ్చుకోవచ్చు.

స్త్రీలకు శిశుసంరక్షణలో శ్రమ తగ్గింపబడ్డగానే గృహనిర్వహణలోకూడా శ్రమ తగ్గించటానికి సోవియట్ ప్రభుత్వం కృషి చేస్తున్నది. స్త్రీలుకూడా పురుషులతోపాటు దేశ ఉత్పత్తి కార్యక్రమాల్లో పాల్గొనేటట్లు చేయాలనేదే సోవియట్ వాంఛ. అప్పుడే దేశాభివృద్ధి కార్యక్రమం విజయవంతం కాగలదు. సోవియట్ యూనియన్‌లో గృహ నిర్వహణలో, ముఖ్యంగా వంట విషయంలో స్త్రీలు శ్రమ తగ్గించే స్వయం చలిత వంటయంత్రాలు యిచ్చారట.

కుమారి శాంతి

అమల్లో వున్నాయి ఇంకా వాటిని అభివృద్ధి పరుస్తున్నారు.

అన్ని దేశాల్లోనూ ఉన్నాయా?

అయితే యిలాంటి అవకాశాలు స్త్రీలకు అన్నిదేశాల్లో వున్నాయా అంటే లేవు. బడా బూర్జువా, పెట్టుబడిదారీ దేశాల్లో స్త్రీలకు అవకాశాలు చాల తక్కువగా వున్నాయి. ఉదాహరణకు మన దేశంలో యిప్పటికి కొన్ని ప్రాంతాల్లో స్త్రీలను చదివించటానికి వ్యతిరేకతలున్నాయి చదివిన వారికి ఉద్యోగాలు లేవు.

ఇతర దేశాలలాగ మనదేశంలో కూడా స్త్రీలు సాంకేతిక రంగంలోనేగాక అన్ని రంగాల్లో విప్లవులు కాగలరనేది నిస్సందేహం. కాని వారికి సాంకేతిక మొదలైన వృత్తి విద్యావకాశాలు చాల తక్కువగా వున్నాయి, ఏలాగో తంటాలుపడి ఉద్యోగంలో చేరిన వారి శెడుర య్యే సమస్యలు యింటి పనులు తక్కబెట్టుకొని పనిచేయాలి పరిస్థితి మరీ మందకొడిగా వుంటుంది. పాయంత్రం యింటికి చేరే సరికి మరలా యింటిపనులెదురు చూస్తుంటాయి ఇలా గృహ నిర్వహణ, ఉద్యోగ నిర్వహణతో విశ్రాంతిలేక వారి ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది.

వివాహ సమస్య

ఉద్యోగంచేసే స్త్రీలకు వివాహం ఒక సమస్యగా తయారైంది మనసమాజంలో, పురుషు ఏ ఉద్యోగం చేసే స్త్రీ అంటే ఒక విధమైన చెడుఅభిప్రాయంకలిగివున్నాడు.ఒక వేళ వివాహం చేసుకున్నా,తర్వాత అననుకూలంగాభావించటం. ఉద్యోగాన్ని మానిపించటం జరుగుతున్నది. దీనికితోడు ఇటు గృహబాధ్యత. అటు ఉద్యోగ బాధ్యతలను నిర్వహించటంతో పనిభారం ఎక్కువ కావటంమూలంగా వారి ఆరోగ్యం సన్నగిల్లడంవల్లను. పిల్లల సంరక్షణ లేకపోవడ వల్లను కూడా ఉద్యోగం మానవలసి వస్తున్నది.

అయినా యీ అవరోధాలు తొలగిందటానికి మార్గమేది? దీనికి ముఖ్యంగా ప్రభుత్వం తగు చర్యలు తీసికోవలసి వుంది స్త్రీలకు పాంకేతిక, వృత్తి విద్యావకాశాలు విరివిగా కల్పించాలి, ముఖ్యంగా ఉద్యోగాలు చేసే వారి పిల్లల సంరక్షణకు శిశుపోషణాలయాలు సాపించాలి. ప్రసూతి సమయంలో స్త్రీలకు యిప్పుడున్న దానికన్న ఎక్కువ శెలవు అవకాశాలు కల్పించాలి.

ఇలాంటి సౌకర్యాలు కల్పించి ప్రభుత్వం ప్రోత్సహించినపుడే స్త్రీలు మనదేశంలో కూడా సోషలిస్టు దేశాల్లోవలె ముందురాగలుగుతారు. దేశాభివృద్ధి కార్యక్రమంలో తమవంతు బాధ్యతను నెరవేర్చ గలుగుతారు.

నర్సరీలు, కిండర్ గార్టెన్‌లు ప్రతిచోటా నెలకొల్పాలి

ఉద్యోగంచేయగోరున్న స్త్రీలకు అటు ఉద్యోగం ఇటు పిల్లలు, మరొకవంక గృహకృత్యాలు తమ మూడు బాధ్యతలు వహించుట చాల కష్టం అట్టివారు తొందరలో అనారోగ్య వంతులవుతారు. ప్రతి డిపార్టుమెంటు ఉద్యోగస్తులకు నర్సరీస్‌గాని కిండర్‌గార్టన్‌లుగాని వున్న పాలమంది స్త్రీలకు ఉద్యోగము చేయుటకు ఇబ్బంది తొలగించిన వారగుదురు.

కాన్పు సెలవులు 3 మాసములైనా ఉంటే తల్లికి, బిడ్డకు కొంత శ్రేయస్సుగా ఉంటుంది

దంటిబిడ్డల తల్లులకు ఆయా కార్యాలయాలలో లేక స్కూల్లు, కాలేజీలలో బిడ్డలకు పాలు ఇచ్చుటకు కనీసము 30 నిమిషము

బాధ్యతలు నిర్వహించలేక సతమతమగుచున్నాను.

ఇతర దేశములకంటె మనదేశము అర్థికంగా వెనుకబడివుంది. కాబట్టి పాడ్డు పైనుండి ఉద్యోగాలు, అందుకు అవకాశాలు మనదేశంలో ఎక్కువగా లభించ వచ్చునుటాను.

ఒక్కొక్క గ్రామానికి ఒక నర్సరీ నెందరు పెట్టిన పిల్లలను అందులో విడిచి తల్లి తన ఉద్యోగ బాధ్యతలను చేసుకుంటుంది. తల్లికి తండ్రికి విడ్డల దిగులు లేదు. అట్లుకాక పని మనిషి చేతికి వప్పచెప్పిన నష్టములు అనేకం కల్గుతున్నాయి ఇతర ప్రాంతాలలో, దేశాలలో పలె మన రాష్ట్రములో పై విధంగా నర్సరీలు పెట్టబడ్డయితే సమాజానికి, దేశానికి, తమ వంతు కృషిచేయడానికి స్త్రీలు సిద్ధంగాఉన్నారు.

ఒక ఉపాధ్యాయిని,

కొవ్వూరు సమితి, నెల్లూరుజిల్లా

'ఈ బాధలు పగవారికైనావద్దు'

అనిపించే దుర్భర పరిస్థితులు

నేనొక టీచరును నాకర్తవ్యమపోగా పిల్లల పోషణార్థమై టీచరు ట్రైనింగ్ పొంది పుద్యోగములో ప్రవేశించిపిల్లలనుపోషించుకొనుచున్నాను (ఒక అమ్మాయి, ఒక అబ్బాయి) నేను వారి పోషణకు, చదువుకు చేయవలసిన సవనులుచేసి స్థూలుకురావాలి. అట్టివారి కొన్ని పాట్లుకొన్ని విషయములు అధ్యాయమైన పైఅధికారి వసప్రారంభ మవుతుంది మాటుటుబంలో వున్న ముగురూ స్త్రూలకు వెళ్ళినప్పుడు బంధువులు ఎవరైనా వచ్చిన పాఠశాల ప్రైమ్‌నందు మాట్లాడరాదు వారిని అహ్వానించరాదు అదు వలన వచ్చిన బంధువులు విరక్తితో చులకనగా మాట్లాడి వెళ్లుతారు

మామూలుగా ఎవరికైనా జబ్బుచేసినప్పుడు సెలవు పెట్టినప్పుడుగూడ వర్మిషన్ లేనిదే సెలవు మంజూరుచేయక గైరుహాజరు వేసి అపీసుకు వంపుతాడు. జబ్బులు చెప్పి వస్తాయా? అని అడిగితే 'అంతలోనే స్కూలుకు వస్తే ఏమి వస్తారా' అని కసురుకొంటాడు. ఎప్పుడైన ఏవైన ఉత్తరాలుగాని టీచింగ్ నోట్సుగాని ఇంటవీలుగా లేనప్పుడు స్కూలులో వ్రాసిన వొప్పుకోడు.

టీపార్టీలు, డిన్నర్లకు చందాలబెడద

నేడు ఆర్థిక పరిస్థితులు చాల హీనముగా ఉన్నాయి కరలుమందిపోతున్నాయి నాకువున్న ఇద్దరు హైస్కూలు చదువుకున్న వారి జీతములు బట్టలు, పుస్తకములు ఇతరఅద్దులు, భోజనములు, బారుగుడు శేలేక పదే అవస్త వర్ణనాతీతం. నెలపొడుగున అప్పులు చేయారి. జీతములాగానేఅప్పులుతీర్చడానికికూడాసరిపోవు ఇది ఇట్లుండ పై అధికార్లను పిలిపించి టీపార్టీలు, డిన్నర్లని చందాలు వసూలు చేయమంటారు. వెనుక ముందాడిన, జీతము వుచ్చుకోవడము లేదా ఇవ్వలేనా అని హీనముగా మాట్లాడుతారు. పై అధికార్లకు లంచములు పెట్టమంటారు. లేకున్న ఏదోలోపము చూపుతారు. గంటకు ముడు రమ్మన్నప్పుడు ఎవరైన వచ్చినా, వ్రాయవలసివచ్చిన కాగితములున్నా 24గంటలూ పాఠశాలలో వుండమంటారు. స్కూలు గంటలు కాకపోయినా, జనాభా లెక్కలు వ్రాయుట ఇంటిదగ్గరే గాని బడిలోవ్రాయదాము ఉత్తరాలు బడిలో వ్రాయరాదు ఇటికి బడికి సంబంధము లేనప్పుడు ఎప్పుడు అట్లనే జరుపరు. వారి పనియున్న ఇటిదగ్గరయైనా రాత్రివేళయైనా చేయవలసి యుండును.

ఎప్పుడైన జబ్బుపోవలసియో మరుపోవలసియో 10 నిమిషముల ముందుగా అపు మిరిఅడిగితే యివ్వరు. ఒకోసారి ఉన్నటుండి బడిలోచేస్తారు పొడుగు గ్రామములో చదువు చిద్దలకి ఏదైనా అందజేయవలసియున్న పకాలమునకు అందుటలేదు ప్రతినెల చందాలు వసూయు దవలయును,నెంటరుక్లాసు ప్రైమ్ వందు వర్షము విశేషముగావున్న బుందలో పడుతూ లేస్తూ పోవలయును. 7 మైళ్ళ లోపు నడచుకొంటూపోక తప్పదు. ఈ బాధలు పైకి చెప్పుకొనడం కూడా ఒక సమస్యగా ఉన్నది. అధికారుల వల్ల ఎట్టి బాధలు కల్గుతాయో నని అందోళనగా వుంది

ఇట్లు

ఒక ఉపాధ్యాయిని

వ్యవసాయ కార్మిక స్త్రీలు: శిశు సంరక్షణాలయాలు

ప్రస్తుత విపరీత పరిస్థితుల్లో శేవలము

పురుషుని సంపాదనతో సంసారాన్ని సమగ్రంగా నరిదిద్దుకోవడం,భావి పౌరులైన సంతానాన్ని తీర్చి దిద్దుకోవడం,అడుగైన విషయంగా దాల అపురూపమై అందని వస్తువుగా తన విస్తుంది దీనితో విసుగెత్తిన స్త్రీల్లో పుద్యోగ వాంఛ పెరగడం. దిన దినాభివృద్ధి పొందడం జరుగుచూంది ఉద్యోగవాంఛకు ఆర్థిక ఇబ్బంది ఒక భాగమే. సమానమైన చదువు ద్వారా, స్వతంత్ర ఆలోచనలకు పునాది ఏర్పడినది. దీనితోడనకూడ ఒకవ్యక్తిత్వము వుందని పుండాలని స్త్రీ గుర్తించి ది మాతృత్వం, గృహనిర్వాహణలోదాటు ఉద్యోగ నిర్వహణ కూడా స్త్రీల బాధ్యతలో ఒక భాగమైంది తన శక్తిని విస్తృత పర్చుకొని, తగిన అర్హతను పొంది, పట్టుదలతో, తన ఆశల్ని, ఆశయాల్ని పూర్తిచేసుకొనేందుకు ముందుకు సాగిపోతూంది. ఇందుకు పురుషుల సహాయంసహకారముమెండుగానేలభిస్తున్నాయి పరిపరిస్థితుల వత్తిడివల్ల కొందరు పూర్వపు ఆనించేవారు అభ్యుదయ వంతాలో యోధించి కొందరు యిందుకు సుముఖంగానే యున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

పోతే గృహ అవరణలో తన పవిత్ర కర్తవ్యాన్ని నిర్వహించే స్త్రీలకన్నా బయట ఉద్యోగము చేసే స్త్రీలకు కొందరు పురుషుల ప్రవర్తన కొంత అవేదనను, ఆశాంతిని కలిగిస్తుంది. మానవాకారములో యున్న కోతుల్లాగా వెకిలిచేష్టలు - అసందర్భపు ప్రలాపాలు చూస్తూ నిలుచూచే వారు మానవత్వాన్ని పూర్తిగా నిస్సత్తువినగా రేమోననే యభిప్రాయము కలుగుతుంది. వాళ్ళల్లో పరివర్తన తేవాలంటే, పుద్యోగిత లైన స్త్రీలపై కూడా బాధ్యతయుంది ఎక్కువ ఆకర్షణీయమైన అలంకారాలు ముందుగా వీరు వినర్జించాలి. తన స్థాయికి దెబ్బ తగలని అలంకరణ, సహజంగా యుండుచే కాకుండా, చూడముచ్చటగా కూడా యుంటుంది. తన నమతే తనకు రోయనీడగా యుంటుంది. అలాంటి వారి వంక అవాంఛనీయ దృష్టితో చూచేందుకు కూడా పై పురుష జాతిలోని భాగము వెనకాడుతు దనేది. నిర్వివాదం మొదట మన లోపాల్ని మనము సరిదిద్దుకొన్నప్పుడే ఇతరులను విమర్శించడము మార్పుగలగడమనేది జరిగేది. అప్పుడే మన విమర్శలకు ఒక నిండుతనం వస్తుంది- గృహము దాటని స్త్రీలకు ఇలాంటి సమస్యలు ఎదురు కాకుండా వుంటాయనుకోవడం శేవలము వెర్రితనమే బౌతుందేమో? ఎక్కడున్నా, తన వ్యక్తిత్వపు విలువలు మరవని వారికి, మనో నిగ్రహము కలవారికి బాధాభయము తక్కువగానే యుంటుంది. నిగ్రహము, పెద్రి మొద్రి చేష్టలద్వారా బలీయమౌతుందేకాని ఏ మాత్రము ఏపరిస్థితులలోను తగ్గదనే నా పూర్తి నమ్మకము. నా అనుభవము కూడా.

మూఢనమ్మకాలు

మూర్తీభవించిన స్త్రీలు

పుద్యోగాలలో అడుగిడిన స్త్రీలకు, అంటే బయట ప్రపంచములో సంబంధము కలిగిన స్త్రీలకు మరొకరకపు శత్రువు కూడా వున్నారు, మూఢ నమ్మకాలు మూర్తీభవించిన స్త్రీలే వారు. వారే కాదు. పుద్యోగాలు, వృత్తులు నిర్వహించేందుకు అసమర్థులై మానసిక బలహీనులైన కొందరు స్త్రీలున్నూ. తన సంపాదనతో ఏ మాత్రము అవసరములేని ధనిక వర్గపు స్త్రీలూ చేసే వింతవాదనలు, పెడర్థాలు అశ్చర్యాన్ని, బాధను కల్గిస్తూంటాయి. అసూయా ద్వేషాలే ఇందుకు కారణ మనుకు టాను ముఖ్యంగా గ్రామాల్లో పనిచేసే పుద్యోగినులకు పూర్తిగా ఇందులో అనుభవముంటుంది - చదువు సంస్కారము

(మిగతా 6 వ పేజీలో)

హైద్రాబాద్ హిమయత్‌నగర్‌లో మహిళలచే ఆంధ్ర బ్యాంకుకాళ ఒకటి ప్రత్యేకంగా నిర్వహించ బడుతూంది. ఆ బ్యాంకులో పనిచేస్తున్న మొత్తం ఉద్యోగినుల ఫొటో.

బాల బాలికల విద్యలో పోటీ

1969లో ఆంధ్రరాష్ట్రంలో 5271 మంది బాలికలు స్కూలుఫైనల్ పరీక్షకు హాజరయ్యారు 2191 మంది ఉత్తీర్ణులయ్యారు బాలురు 34,257 మంది హాజరయ్యారు 14,127 మంది ఉత్తీర్ణులయ్యారు ఈ లెక్కలనుబట్టి బాలురు 41 2 శాతం ఉత్తీర్ణులయితే బాలికలు 65 1 శాతం ఉత్తీర్ణులయ్యారన్నమాట.

అడ్రసు
"మహిళాభ్యుదయం"
విశాలాంధ్ర
విజయవాడ - 4.

మనలో మనం

ఒకనాడు తెలుగుదేశంలో స్త్రీలకు చదువుకోవాలా? అక్కరలేదా? అన్న చర్చ జరిగింది. అది దానవు అర్థశతాబ్దంనాటిమాట. అంటే కందుకూరి వీరేశలింగం, రమణమతి వెంకటరత్నం నాయుడు మొదలయిన మహామహులు స్త్రీ శాస్త్రోద్ధరణకు నడుం కట్టుకొని రంగంలో దిగినరోజులు ఆనాడు స్త్రీలకు విద్య అవసరం అని చెప్పినవాడు గొప్ప విప్లవకారుడు సంఘ విద్రోహి 'ఆపది చదువుకుంటే చెడిపోయినట్టేలెక్క - అ దక గడిచిపోయింది.

స్త్రీలు ఎంతవరకు చదువుకోవాలి? అన్నదికూడా పాతకాలంనాటి చర్చే. మన దేశానికింకా స్వాతంత్ర్యం రానికాలంలో దర్పనీయాంశంగావచ్చు. అప్పటికే స్త్రీల కళాశాలలు రాష్ట్ర రాజధాని నగరాలలో ఏర్పడ్డాయి మరి ఈనాడు యించుమించు జిల్లాకొక స్త్రీల కళాశాల ఏర్పడి లెక్చరర్లు ప్రొఫెసర్లు, సకలశాస్త్రాల్లో, సకల కళల్లో కోవిదురాండ్రు ప్రిన్సిపాల్స్, విద్యాధికారిణుల్లు స్త్రీలఅవుతున్న ఈరోజుల్లో స్త్రీలుఎంతవరకుచదువుకోవాలి? అన్న సమస్యలేదు అన్నిరంగాలలో స్త్రీలు, పురుషులతో సమానంగా అభివృద్ధి చెందగలరని జీవితమే నిరూపించింది.

స్త్రీలు ఉద్యోగాలు చేయాలా? చేయవద్దా? అన్నది కూడా పాతబడిన చర్చే అయిపోయింది. ఏ రంగంలో స్త్రీలు ఈనాడు వెనుకబడి వున్నారు? ఏ రంగంలోను వారు వెనుకబడలేదు ఎక్కడ వారికి అవకాశం, ప్రవేశం, ప్రోత్సాహం యిస్తే అక్కడ వారు తమ శక్తి, సామర్థ్యాలను, శ్రద్ధాసక్తులను ప్రదర్శించగలుగుతున్నారు.

స్త్రీలు అన్ని ఉద్యోగాలలో, అన్ని వృత్తులలోను చేరి సమర్థతతో తమ బాధ్యతలను నిర్వర్తించుచున్నారు.

కాని స్త్రీకి, పురుషునికంటే అదనపు బాధ్యతలు ఉన్నాయి. ఈ అదనపు బాధ్యతలు ఏమిటో అందరికి తెలుసు. మరి ఈ బాధ్యతలదృష్ట్యా స్త్రీకి కలిగించవలసిన అదనపు సౌకర్యాల సంగతి ఏమిటి? అది ఈనాడు దర్పనీయాంశం

స్త్రీ పురుషులు సమానులంటూ సమాన హక్కులుకావాలంటూ మళ్ళీ స్త్రీలకు ప్రత్యేక సౌకర్యాలంటారేమిటి? అని వితండవాదన చేసే కొందరు అజ్ఞానులు, చదువుకున్న మూర్ఖులు, ప్రశ్నలువేయడం కద్దు.

స్త్రీకుల పవిత్ర మాతృత్వబాధ్యత వ్యక్తికంతకూ మూలమై, ఆ మాతృత్వ బాధ్యతనే ఆమె మోయబోతుంటే 'పేపు పిల్లల్నికంటూ ఇంట్లో కూచోవలసిన దానవుకాని ఉద్యోగం చేయవలసిన దానవుకాదు' అని అవహేళనచేసే బాధ్యతరాహిత్య వైఖరికి, అభివృద్ధికి అడ్డువడే వైఖరికి ఇది నిదర్శనం.

ఈ మాతృత్వ బాధ్యతల నిర్వహణకు అనువైన సౌకర్యాలు కల్గించకుండా ఈనాడు ఏ సమాజంగాని, ఏ దేశంగాని పురోగమించలేదు. సమాజంలో సగభాగాన్ని దేశసంపద ఉత్పత్తి కార్యక్రమాన్నుంచి వ్రక్కజేసినట్టే సంతానోత్పత్తి తప్ప మీకు చేరే కార్యక్రమం లేదనిచెప్పే ఏదేశమైనా ఎల్లా పురోగమిస్తుంది?

అందుచేత ఈనాడు అన్ని ఉద్యోగాలలో, అన్ని వృత్తులలో స్త్రీలు ప్రవేశించక తప్పదు. వారికి తగుప్రత్యేక సౌకర్యాలు కల్గించక తప్పదు.

ఉద్యోగాలలో వృత్తులలో ఈనాడు స్త్రీలకు ఎదురవుతున్న సమస్యలు ఏమిటన్న విషయాన్ని చర్చించవలసిందని చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని మద్రాసునుండి కుమారి శాంతి, నెల్లూరుజిలాలుండి ఇద్దరు ఉపాధ్యాయినులు, విశాఖపట్నంనుండి శ్రీమతి లీలాచంద్రారెడ్డి ఈ వారం తమ అభిప్రాయాలను వ్రాశారు.

కుమారి శాంతి తమ వ్యాసంలో స్త్రీలు ఉద్యోగాలు చేయడానికి సోషలిస్టు సమాజంలో ఎటువంటి సౌకర్యాలు కల్గిచారో, ఈనాడు మనదేశంలో స్త్రీలుకూడా అట్టి సౌకర్యాలు పొందడానికోసం కృషి చేయవలసిన అవసరం ఎంత ఉన్నదో వివరించారు.

నెల్లూరు జిల్లానుండి వ్రాసిన ఒక ఉపాధ్యాయిని సోదరి స్వీయగాథచూస్తే ఈనాడు తంటరిగా ఉద్యోగాలు చేస్తున్న స్త్రీలు కొన్ని కొన్ని సందర్భాలలో కొన్ని కొన్ని ప్రాంతాలలో ఎట్టి దుర్భరయాతనలు పడుతున్నారో, గుండెలు మండించే బాధలు ఏ విధంగా అనుభవించుచున్నారో తెలియజేస్తూంది.

"దయయుంచి నాపేరు ప్రచురించవద్దు. అలాచేస్తే నాకు మరికొన్ని కష్టాలు చిక్కుచు నాపై అధికారివల్ల తప్పవు' అని ఈ సోదరి వ్రాసింది.

ఇటువంటి సోదరీమణుల దరికి ఒక మనవి మీరు నిర్భీతిగా మీమీ సమస్యలను వ్రాయండి. మీ పేరునామాలు యివ్వండి మీ పేర్లు ఉదహరించదనక్కర లే కుండానే మీ కష్టాలను, బైట ప్రపంచానికి తెలియజేసే బాధ్యత మహిళాభ్యుదయం నిర్వహించుతుంది.

* * *

శ్రీమతి లీలాచంద్రారెడ్డి తమ వ్యాసంలో ఉద్యోగినులైన సోదరీమణులు పాటించవలసిన జాగ్రత్తలను, కొన్ని అమూల్యమైన హెచ్చరికలను చేశారు. స్త్రీలను సమాజంలో బాధ్యతగల తోటి పౌరులుగా చూసే సంస్కారం ఇంకా లోపించుకూంది గనుక అంతకంటే ముఖ్యంగా, కర్తవ్య నిర్వహణ దృష్ట్యా సమయమూ, సందర్భమూ లేకుండా స్త్రీలు అలంకరించు కోవడం తగదన్నవారి సలహా చాల విజ్ఞతతో అనుభవంతో దూరదృష్టితో కూడింది. ఈ జాగ్రత్తను ఉద్యోగినులైనవారు ఈనాడు పరిగా తీసుకుంటున్నారా? ఆ విషయంకూడా సోదరీమణులు వ్రాయండి.

ఈ వారం సోదరీమణులు తమ వ్యాసాలలో తీసుకొని వచ్చిన అంశాలే కాక మరింకా ఉన్న సమస్యలను, ఆయా ఉద్యోగాలలో ఆయాశాఖలలో, కార్యాలయాల్లో ఉన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా స్త్రీలకు కావలసిన సౌకర్యాలను వచ్చేవారం వ్రాయ బడినవి సోదరీ మణులను కోరుతున్నాము. శనివారంలోగా మీ రచనలు అందాలి.

అటు ప్రభుత్వ దృష్టికి యిటు ప్రజల దృష్టికి తమ సమస్యలను తీసుకొనివచ్చి ఈ సమస్యపై ప్రజాభిప్రాయాన్ని రూపొందించవలసిందిగా కోరుతున్నాం.

* * *

సినిమా హీరోలు, హీరోయిన్‌ల జీవిత గాథలు, సినిమా కష్టాలు, సినిమా ప్రేమలు సినిమా త్యాగాలు సినిమా కన్నీళ్లు, తప్పితే యథార్థ జీవితగాథలు, జాతీయ స్వాతంత్ర్య సమర వీరులు, వీరవనితల గాథలు, ఈ తరంలోని యువకులకు తెలియకుండా పోయే సమాజం అప్పుడే ఏర్పడుకూంది. అందుచేత వివిధ దేశాల్లో స్వాతంత్ర్యోద్యమాలకు సామాజికాభ్యుదయానికి తమ జీవితాలను అంకితం చేసిన వీరనారీమణుల, ఆదర్శ మహిళల జీవిత గాథలను, అందజేయదలచాం. ఈ వారం ఇటలీ స్వాతంత్ర్యోద్యమంలో పోరాడుతూ, ఆ పోరాట నేత గారీబాల్డికి తగిన ఆదర్శ పతి అనిపించుకుంటూ పోరాట మధ్యలోనే అసువులర్పించిన మహోజ్వలమూర్తి 'అనిత' జీవితచరిత్రకు అందజేస్తున్నాం వచ్చేవారం మరొక మహత్తర వీరనారి జీవిత చరిత్రకై ఎదురు చూడండి.

వీరనారీగాథలు:

ఇటలీ జాతీయోద్యమ వీరవనిత అనిత!

ప్రపంచ స్వాతంత్ర్యోద్యమ యోధులలో ఒకరుగాచరిత్రప్రసిద్ధికెక్కినగారిబాల్డీవీరపత్ని

ఎప్పుడైనా ఎక్కడైనా మహిళలకుజేజే లర్పించవలసినవస్తే ఇటలీస్వాతంత్ర్యయోధుడు గారిబాల్డీ వీరపత్ని అనితా గారిబాల్డీని విస్మరించడానికి వీలులేదు అనితా గారిబాల్డీ తొలి చూపులోనే గారిబాల్డీని ప్రేమించడం, తన జీవిత సహచరుడితో కలిసి అనేక వీరోచిత కృత్యాలు గావించడం చిరస్మరణీయమైన విషయాలు అమె జీవించింది కొద్దికాలమే కాని ఆ కొద్ది కాలంలోనే అమె అమోఘమైన సాహసిక జీవితాన్ని గడిపింది. కనలో కదిలిపోయే ఒక మహోజ్జ్వల స్వాతంత్ర్యయోధురాలి రూపచిత్రం అనిత!

అనిత బ్రెజిల్ దేశస్తురాలు. గారిబాల్డీ ఇటలీ స్వాతంత్ర్యోద్యమంలోనూ, జాతీయ సమైక్యతా పోరాటంలోను పాల్గొన్నందుకుగాను అక్కడి రాచరిక ప్రభుత్వం ఆయనకు మరణశిక్ష విధించింది. అ దుచే గారిబాల్డీ తప్పించుకొని ప్రవాస జీవితం గడపవలసి వచ్చింది గారిబాల్డీ ఆసలు వృత్తి రీత్యా నావికుడు అందుచేత ఇటలీ నుండి 1836 లో బ్రెజిల్ చేరాడు అక్కడ తనవలెనే స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నవారిని కలుసుకొన్నాడు. అప్పుడు ఆ దేశంలో రాజరిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపబ్లికన్లు పోరాడుతున్నారు బ్రెజిల్ దక్షిణ తీరపుఉన్న గవర్నరీ సు దక్షిణ బ్రెజిల్ రాష్ట్రం నుండి ప్రజాతరిమివేశారు. ఒక స్వతంత్ర రాష్ట్రంగా ప్రకటించారు ఈ పోరాటంలో గారిబాల్డీ పాల్గొన్నాడు ఆ తరువాత ఉరుగ్వే రిపబ్లిక్ స్వాతంత్ర్య పోరాటంలో ఇటలీ జాతీయుల దళానికి గారిబాల్డీ నాయకత్వ వహించాడు.

ఈ అన్ని పోరాటాల కాలంలోను గారిబాల్డీ అమితప్రేమను అనుభవించాడు తిండి ఉండేది కాదు. త్రాగడానికి నీళ్ళు దొరికేకావు కడుపు దాచికికూడా ఓపికలేని స్థితి ఒకోసారి సంభవించేది అయినప్పటికీ గారిబాల్డీ మొక్కవోని దీక్షతో నిరంతరం పోరాటం సాగించుతూనే ఉండేవాడు

ఈ దశలోనే గారిబాల్డీ అనితను మొదటి సారిగా చూడటం జరిగింది.

బ్రెజిల్ సముద్రతీరరాష్ట్రం శాంత కాతరినా కోస్తాలో ఓడ మునిగిపోయి గారిబాల్డీ ఆరాధ్యస్వాతంత్రయోధుల అశ్వికదళంలో చేరాడు. 'లాగునా' అనే తీరపట్టణంలో చక్రవర్తికి చెందిన మూడు ఓడలను గారిబాల్డీ అతనిఅనుచరులు ఎట్టుకొన్నారు. లాగునా పట్టణాన్ని విముక్తిచేసిన మహామోదునిగా పట్టణ ప్రజలు గారిబాల్డికి బ్రహ్మాండమైన స్వాగతం యిచ్చారు. అప్పటికి గారిబాల్డి వయస్సు కేవలం పంచవత్సరాలు మాత్రమే.

స్వాధీనపరచుకున్న ఓడలో వయనిస్తూ ఒకనాడు ఒక గ్రామం ఎదురుగా లంగరు వేసుకొని ఆగింది. గారిబాల్డి దూరదర్శినితో చూస్తుండగా ఒడ్డునే ఒక సుందరమైన బాలిక కనబడింది గారిబాల్డి ఉత్సుకతతో ఓడ దిగి ఒడ్డుకి వెళ్ళాడు కాని అక్కడ అమె తాడలు ఏమీ కనబడలేదు అంతకుముందే గారిబాల్డికి తెలిసిన గ్రామస్థుడు కాఫీ తీసుకొనడానికి ఆహ్వానించాడు సముద్రపు ఒడ్డున ఏ సుందరమైన యువతి కనబడిందో అమే ఆ యింట్లో మొదట ప్ర

రేడియో

బుధవారం, సెప్టెంబరు 23
శక 1886 ★ ఆశ్వయుజ 1

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు; 6-40 అం. వా; 6-45 హై రిలే; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా; 7-15 చతురంగం 7-30 బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి; 8-00 అం వా; 8-15 హై రిలే; 8-30 హై వలె 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 హై, రిలే 1-30 గానసుధ; 1-40 హిం. బా, 1-50 తె. వా; 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం.వా; 6-15 వస్తుతాళం 6-20 గ్రామస్థులకు; 7-00 తె వా, 7-15 గ్రామస్థులకు, 7-30 ఫిల్మ్‌సంగీతం; 7-45 కథానిక (హాంటీ) 8-00 తొట్రుపాటు (నాటిక), 8-30 రాగరసనము; 8-55 వస్తుతాళం; 9-00 అం. వా; 9-15 ఆంగ్లమున; 9-25 విరామ సంగీతం; 9-30 లలితసంగీతం; 10-00 బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి; 10-30 అం. వా; 10-35 వాతావరణసూచన, సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఎ

405 4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం. కార్యక్రమ వివరణ; 6-40 అం. వా; 6-45 ప్రార్థన గీతాలు; 6-55 ఆంధ్రమహాభారతం; 7-00 తె. వా, 7-15 సంకీర్తనం; 7-30 నేతి శ్రీరామశర్మ; 7-45 వయోలిన్ 8-00 అం. వా 8-15 బృందగానం; 8-30 బి. చెల్లాయి; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 ఉన్నత పాఠశాలకు (ఉర్దూ). 12-15 హై. ఎ. వలె; 12-30 ఎ. రిలే; 1-00 మహిళాసమాజం; 1-30 ఎలాయర్ హుస్సేన్‌ఖాన్; 1-40 హిం. వా; 1-50 తె వా; 2-00 వాతావరణ మూడన - కన్నడ శ్రోతలకు; 2-10 ఉ వా; 2-20 ఆర్ ఎం మిత్ర, రహీముద్దీన్‌ఖాన్; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా; 6-15 వస్తుతాళం; 6-20 హై ఎ వలె 7-00 తె వా; 7-15 హై ఎ వలె; 7 30 చిత్రకదంబం, 8-00 ఎ. రిలే; 8-30 వయోలిన్, 8-50 తాళాలు పార్లమెంటు సమీక్ష; 8-55 వస్తుతాళం 9-00 అం. వా; 9-15 ఉ వా; 9-30 ఫి. రిలే; 9-50 నాటిక (ఉర్దూ); 10-15 వయోలిన్; 10-30 అం. వా 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

కడప

265.1 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322 6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 8-30 వరకు

39 42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మ్యారే)

ఉదయం: 6.30 హై.ఎ.వలె; 7.45 సమాప్తి

49.02 మీ (6120 కిలోసై.)

8-00 హై. ఎ. వలె; 9-00 సమాప్తి.

42 02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నము: 11-45 నేతి శ్రీరామశర్మ; 12 30 హై ఎ వలె 1-30 వేణువు, 1-40 హై. ఎ. వలె, 2-10 వయోలిన్; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 హై ఎ వలె; 6-20 గ్రామస్థులకు 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 హై. ఎ. వలె; 8-30 వయోలిన్, 8-50 హై ఎ. వలె; 9-15 చెన్నుకోతగ్గ వార్తలు; 9-30 హై. ఎ. వలె; 9-50 బి. చెల్లాయి; 10-30 హై. ఎ. వలె; 10-35 సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211 3 మీ (1420 కిలోసై)
60 98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం వా; 6-45 మ. ఎ వలె; 7-00 తె. వా; 7-15 బాల్యగోష్ఠి; 7-30 మ ఎ వలె, 8-00 అం. వా; 8-15 ప్రసార సమాప్తి.

211.3 మీ 1420 కిలోసై
41.90 మీ 7160 కిలోసై

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు; 12 30 ప్రసార సమాప్తి.

1-00 కదంబం, 1-30 అం. వా; 1-40 గీతమంజరి, 1-50 తె. వా; 2-00 ప్రసార సమాప్తి

211 3 మీ (1420 కిలోసై)
60 98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం. వా; 6-05 మ. ఎ వలె; 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లం), 6-30 కార్యక్రమ వివరణ - తమిళం; 6-35 తమిళ నాటిక, 6-50 కదంబం; 7-00 తె. వా; 7-15 చిత్రగానం; 7-30 ఎమ్. ఎస్ విశ్వనాథన్; 7-45 జాతీయ సమైక్యత; శోభ ప్రసంగం; 7-55 శ్రోతల సరిదయము - శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-00 తొట్రుపాటు (నాటిక), 8-30 మ ఎ. వలె, 8-50 ఈ రోజు పార్లమెంటు సమీక్ష; 8-55 వస్తుతాళం; 9-00 అం. వా 9-15 ఆంగ్లమున; 9-30 ధి రిలే; 9-50 పాశ్చాత్యసంగీతం; 10-35 ప్రసారసమాప్తి - జన గణ మన.

కర్నూలు హైదరాబాద్ వీధి వెనుకగమున గల బావిలో III వ పాఠం చదువుతున్న విద్యార్థిని (14 సం) విద్యార్థిని సెప్టెంబరు 10 వ ప్రమాదవశాత్తు బావిలోపడి మరణించింది.

శ్రీకాకుళంజిల్లా కమ్యూనిస్టు కార్యకర్తల సమావేశం

తొమ్మిది తాలూకాలనుండి 80 మంది ప్రతినిధుల హాజరు

టెక్కలి, సెప్టెంబరు 18

శ్రీకాకుళంజిల్లా కమ్యూనిస్టుపార్టీ జనరల్ బాడీ సమావేశం ఇటీవల శ్రీకాకుళంలో జరుపబడింది. 9 తాలూకాల నుండి 80 మంది ప్రతినిధులు హాజరైనారు. ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖర రెడ్డి, విశాఖజిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ జె. వి. కె వల్లభరావు హాజరయ్యారు. ప్రతినిధుల సమావేశానికి శ్రీ యమ. అప్పాయి నాయుడు అధ్యక్షత వహించారు.

శ్రీ రాజశేఖర రెడ్డిగారు సుదీర్ఘ రాజకీయ వివేచన చేస్తూ, పార్టీ గత దర్శితలో ఆయా దశల్లో జరిగిన తప్పొప్పులు వాటినుండి గుణపాఠాలు నేర్చుకోవలసిన్నున్న పోటీపార్టీవారి తప్పుడవగహానను గూర్చి తేటతెల్లంగా వివరించారు. వస్తుతః అనేక ప్రశ్నలడిగి తమ అనుమానాలుతీర్చుకున్నారు.

ఆ క్రితం రోజునే జరిగిన పోటీ పార్టీ సభకు ప్రతినిధులుగా వెళ్ళిన సుమారు వేయి మంది యీ సమావేశంలో పాల్గొనుట ఒక విశేషం.

ఆ దినం సాయంకాలం బహిరంగసభ జరిగింది రేవేలకుపైగా జనం హాజరయ్యారు. సభకు జిల్లాసమితి కార్యదర్శి శ్రీ బి యస్. ప్రసాద్ అధ్యక్షత వహించారు. ప్రథమంగా శ్రీ రాజశేఖర రెడ్డిగారు యిలా అన్నారు.

'నేడు దేశంలో తిండి కరువు వ్యాపించింది కాలక్రమేణ సద్దుకోవచ్చునీ. ఒకవూట తిండి మానేస్తే కరువు పోతుందనీ ఉన్నవాళ్ళు పిస్తున్నారు మంత్రులు. వంట వుమ్మలంగా వండించని వంట సమయాల్లో ప్రకటిస్తూంటారు వారు. ఇందువల్ల రైతుల నుండి గోళ్ళూడగొట్టి వస్తువులు వసూళ్ళు చేయడానికి, అధిక వస్తువులు విధించడానికి వీలుంటుంది.

గోదావరి ఒడ్డునున్న రాజమండ్రికి నీటి కొరత. ఇది ప్రజలపట్ల ప్రభుత్వం వహించిన నిర్లక్ష్యంవల్ల పేదగాడు తిండి దొంగలకు లోనగి ధరలు పెరుగుటకు దోహదంచేసినవారి దర్శనలను మరుగుపరచి ప్రజలకు ఆశలు పరిస్థితులను తెచ్చిపెట్టడమే."

అనంతరం పోటీపార్టీవారి రాజకీయాలలో గుట్టును విపులంగా విమర్శించారు.

పరిశ్రమల్లో ప్రభుత్వరంగం అభివృద్ధి గావాలని ప్రజలు కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెస్‌లోని అధ్యక్షరయవాడుల కోరుతుంటే రాజమండ్రి పేపరుమిల్లును అధికధరకు విక్రయిస్తే తన కడ్డులేదని శ్రీ సుందరయ్యగారు కాంగ్రెసు ముఖ్యమంత్రికి లేఖవ్రాసిన ఉదంతాన్ని, రెండవ పేకమేడను రిపోర్టుపై ఆమోదముద్ర వేసి మధ్యతరగతి ఉద్యోగులకు హానితల పెట్టటాన్ని ఆయన ఉదహరించారు.

ఆ క్రిందటి దినం పోటీ కమ్యూనిస్టుపార్టీవారు సభ పెట్టారు. శ్రీ నాగిరెడ్డి, శ్రీ నండూరి ప్రసాదరావుగార్లు మాట్లాడుతూ కమ్యూనిస్టుపార్టీపై తమకుగల అక్కసు అంతా వెళ్ళబోశారు.

తర్వాత శ్రీ జె. వి. కె. వల్లభరావుగారు ఈ క్రింది విధంగా ఉపన్యసించారు.

"గతంలో మాపార్టీపై అక్కసుబలకలోనే వారు తొలుత మమ్ము రష్యాయేజంట్లనీ, అప్పెనీ, బ్రిటిష్ ఏజంట్లనీ, చైనా ఏజంట్లనీ అనేవారు. ఇప్పుడు వారి నోళ్ళు మూసుకు పోయాయి నేడు పోటీ పార్టీ వారు మమ్ములను కాంగ్రెసు ఏజంట్లని అంటున్నారు, అదేగోలలో వీరు గూడ పడతారని దర్శత్రే చెప్పగలము."

కాంగ్రెసు ప్రభుత్వ పాలనీని విమర్శించుచూ 'మొదట రామ రాజ్యంఅన్నాడు ఆపైన శ్రేయోరాజ్యం పోవలిస్టు తరహా సమాజ నిర్మాణం ఇపుడు ప్రజా స్వామిక సోషలిజం అన్నాడు. పేర్లు మార్చుకోవడం మినహా అధరణలో పెట్టుబడిదార్ల దోపిడీకి ఉత్పత్తి సాధనాలను విడిచిపెట్టి సోషలిజం ఎలా సాధించగలడు" అని అంశెంతో పోల్చి వివరించారు.

అనంతరం పరిశీలకులు శ్రీ బంగ శివ ప్రసాద్‌గారి వందనసమర్పణతో సభ ముగిసింది. (వి. వి.)

నవంబర్‌లో తూ॥ గోదావరి జిల్లా కమ్యూనిస్టుమహాసభ

రాజమండ్రి, సెప్టెంబర్ 19

తూర్పుగోదావరిజిల్లా కమ్యూనిస్టు మహాసభ నవంబరు 10 వ తేదీలోపున రాజమండ్రిలో జరపాలని జిల్లాసమితి కార్యదర్శివర్గం నిర్ణయించింది. 10 మంది పార్టీ సభ్యులకు ఒక ప్రతినిధిని ఎన్నుకుని జిల్లా మహాసభకు పంపించాలని నిర్ణయించింది.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గ సమావేశం రాజమండ్రిలో శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణగారి అధ్యక్షతను ఈ నెల 15, 16 తేదీలలో జరిగింది

జిల్లాలోని తాలూకా, పట్టణ పార్టీ మహాసభలను అక్టోబరు 15 వ తేదీ లోపున పూర్తి చేయాలని, పట్టణ తాలూకా కమిటీలకు కార్యదర్శివర్గం విజ్ఞప్తి చేసింది.

కార్యదర్శి వర్గ సభ్యులు ఈ క్రింది విధంగా ఆయా మహా సభలకు హాజరౌతారు.

అమలాపురం తాలూకా, శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ శ్రీ భూపతివెంకటనరసయ్య

కొత్తపేటతాలూకా: శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ, శ్రీ భూపతి వెంకటనరసయ్య

రాజోలు తాలూకా: శ్రీ భూపతి వెంకటనరసయ్య, శ్రీ అల్లూరి వెంకట్రామరాజు.

ఏకాపురం తాలూకా: శ్రీ అల్లూరి వెంకట్రామరాజు, శ్రీ పెదపాటి వెంకట్రాపు

పెద్దాపురం: శ్రీ పెదపాటి వెంకట్రాపు, శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి.

పామర్రుకోట: శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి, శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ.

కాకినాడ: శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి, శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ.

రాజమండ్రి: శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి, శ్రీ పెదపాటి వెంకట్రాపు

కాకినాడ తాలూకా: శ్రీ అల్లూరు వెంకట్రామరాజు, శ్రీ భూపతి వెంకటనర్సయ్య

రామచంద్రపురం తాలూకా: శ్రీ పెదపాటి వెంకట్రాపు, శ్రీ అల్లూరు వెంకట్రామరాజు

అక్టోబరు 8, 9 తేదీల్లో అమలాపురంతాలూకా కమ్యూనిస్టు మహాసభ

అమలాపురం, సెప్టెంబరు 20

తూర్పుగోదావరి జిల్లా అమలాపురం తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం యీనెల 15 వ తేదీన అమలాపురంలో శ్రీ కుడిపూడి వెంకటరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. ఈ సమావేశములో తాలూకా పార్టీమహాసభను అక్టోబరు 7, 8 తేదీలలో ముమ్మిడివరంలో జరుపుటకు ఏకగ్రీవముగా నిర్ణయించడమైనది. ప్రతినిధుల ఎన్నికలు జరిపించుటకు, కాళ సమావేశాలు జరుపుటకు కమిటీ సభ్యులు బాధ్యత తీసుకొన్నారు. మహాసభ నిర్వహణకు 7 గురితో కమిటీని కూడ ఎన్నుకొన్నారు 84 సంవత్సరం సభ్యత్వం త్వరలో పూర్తి చేయుటకు నిర్ణయించారు.

ఈమని హైస్కూలు ఉపాధ్యాయునికి సన్మానం

ఈమని, సెప్టెంబరు 18

గుంటూరుజిల్లా ఈమని జిల్లా పరిషత్ హైస్కూలులో శ్రీ కొత్త రాజబాబయ్యగారికి (దుగ్గిరాల హైస్కూలు హెడ్మాష్టరు) రాష్ట్ర సత్కారపత్రాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయబృందము సన్మానము చేశారు.

సభకు శ్రీ ఎం కనకరాజు (వి. డి. ఓ) అధ్యక్షత వహించారు, శ్రీ ముదిగొండ జ్వాలాసరిలింగశాస్త్రి. అంచె అహోబలరావు (ఈమని) గద్దె వీరరామయ్య (కొంకలూరు హైస్కూలు హెడ్మాష్టరు) శ్రీ పిన్నంరాజు సీతారామయ్య (అనంతవరం హైస్కూలు హెడ్మాష్టరు) తదితరులు శ్రీ రాజబాబయ్యగారి గుణ గణములను ప్రస్తుతించారు. ఈ సందర్భమును పురస్కరించుకొని, ఈ మధ్య హైస్కూలు భవనం విద్యుత్సరాసరమునకు శ్రీ రాజబాబయ్యగారు ప్రారంభోత్సవం చేశారు శ్రీ రాజబాబయ్యగారు ఉచితరీతిని సమాధాన మిచ్చారు. హెడ్మాష్టరు శ్రీ జంపాల లక్ష్మీ నిడుపప్రసాద్ వందనములతో సభ ముగిసింది

కనిగిరిహోటల్ వర్కర్సు యూనియన్ కార్యవర్గం

కనిగిరి, సెప్టెంబరు 18

నెల్లూరుజిల్లా కనిగిరి హోటలు వర్కర్సు యూనియన్ జనరల్‌బాడీ సమావేశం సెప్టెంబరు 15 న శ్రీ సి. కె మణిగారి అధ్యక్షతన 44 మందితో జరిగింది శాసన సభ్యులు శ్రీ కె గురుస్వామిరెడ్డిగారు యూనియన్ నిర్మాణమును గురించి, హక్కులా గురించి వివరించారు. తర్వాత యూనియన్ నమోదుకు చేయుటకు తీర్మానిస్తూ యీ క్రింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనది.

అధ్యక్షులు: డాక్టరు కందుల వెంకటరెడ్డి, కార్యదర్శి: సయ్యద్‌హనీఫ్, కోశాధికారి: సి కె మణి. సభ్యులు శ్రీయుతులు: ఉప్పాల లక్ష్మీనారాయణ, పేరూరి సత్యనారాయణ, నాగపూరి మణి, వి యస్. రవి, మహాదేవర్ అంబి, ఏ. కె. రత్నకుమార్.

అనంతపురంజిల్లా పంచాయతీ రాజ్ మండలి

అనంతపురం, సెప్టెంబ 19

అనంతపురం జిల్లా కలెక్టరు అధ్యక్షతను జిల్లా పంచాయితీ రాజ్ సమావేశం 11 వ జరిగింది. పంచాయితీ రాజ్‌జిల్లా మండలికి అధ్యక్షులుగా శ్రీ వి వెంకట రమణారెడ్డిగారు ఏకగ్రీవముగా ఎన్నిక అయినారు.

ఉపాధ్యక్షుడుగా శ్రీ పదాలవరెడ్డిగారిని కార్యదర్శిగా శ్రీ టి. కె. అదినారాయణ రెడ్డిగారిని కార్యవర్గ సభ్యులుగా శ్రీ కె. వి వెంకటరామిరెడ్డి శ్రీ కె. రామచంద్రయ్య, శ్రీ వి. రంగారెడ్డి శ్రీ వి. నారాయణరెడ్డి గార్లను ఎన్నుకున్నారు.

వ రాయక్ రాజ్ రాష్ట్రమండలి దెలిగేట్‌గా శ్రీ పొరిచే శివరామరెడ్డిగారిని ఎకగ్రీవంగా ఎన్నుకొన్నారు. (వి. వి.)

హిందీ షార్టుహేండ్ టైపురైటింగు పోటీలు

హైద్రాబాద్, సెప్టెంబరు 18

దక్షిణ భారత హిందీ ప్రచార సభ-ఆంధ్ర కార్యదర్శి శ్రీ చిట్టూరి లక్ష్మీ నారాయణ శర్మగారిచే తెలియజేయబడినది

'కేంద్రీయ సచివాలయ హిందీ పరిషత్ వారి ఆధ్వర్యమున రాబోవు అక్టోబరు నెలలో అఖిలభారత స్థాయిలో హిందీ షైనోగ్రాఫిక్ హిందీ టైపిస్టులను ప్రోత్సహించే నిమిత్తం పోటీలు నిర్వహింపబడును. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ఉపగరింపబడును. పై పోటీలలో పాల్గొన గోరువారు దరఖాస్తుతో ఒక రూపాయి శుల్కము ఎం. ఓ ద్వారా 'సహమంత్రి, కేంద్రీయ సచివాలయ్ హిందీ పరిషత్, 622 యోజనాభవన్, కొత్త ఢిల్లీ' చిరునామాకు పోటీకి సంబంధించిన వివరములు కూడా ఈ ఆడ్రసునుండి తెలుసుకొనవచ్చును.

కొంకసింగి

విశాఖ జిల్లా నర్సీపట్నం తాలూకా, కొంకసింగి గ్రామములో యువకులసమావేశం 11వ జరిగింది. శ్రీ మేకా సూరిబాబు యువకుల కర్తవ్యాలను వివరించిన మీదట యీ క్రింది సాధించగలరు" అని అంశెంతో పోల్చి వివరించారు.

అనంతరం పరిశీలకులు శ్రీ బంగ శివ ప్రసాద్‌గారి వందనసమర్పణతో సభ ముగిసింది. (వి. వి.)

మంగళగిరిలో బియ్యం దొరకని స్థితి

పట్టణ చేనేత సంఘం తీవ్రాందోళన

మంగళగిరి సెప్టెంబరు 19

గుంటూరు జిల్లా మంగళగిరిలో అసలు బియ్యమే - బ్లాక్ మార్కెట్‌లో కూడా - దొరకనందుకు తీవ్రమైన ఆందోళనను వెలిబుచ్చుతూ, వెంటనే తగినన్ని డిపోలు తెరచి నిర్ణీతమైన ధరలకు బియ్యం దొరికే ఏర్పాటు చేయాలని కోరుతూ పట్టణ చేనేత సంఘ సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశానికి శ్రీ గంజి నారాయణగారు అధ్యక్షత వహించారు.

వారి తీర్మానంలో యిలా వుంది:

"నిత్యజీవితావసర వస్తువులైన బియ్యం దుగ్గరనుండి అన్నివస్తువులధరలు రోజురోజుకు విపరీతంగా పెరిగిపోయి, సామాన్య ప్రజల జీవనాధులను క్రుంగదీస్తున్నవి.

పరిస్థితులింత దాడుణంగా మారుతాయనేది గమనించిన కమ్యూనిస్టుపార్టీ, ప్రజా సంఘాలు గత ఆగస్టు 8 వ తేదీన ధరల పెరుగుదల వల్ల కలుగుతున్న అనర్థాలను వివరించటానికి, ప్రజల దుర్భర పరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావటానికి ప్రదర్శనలను ఏర్పాటుచేసింది. ప్రభుత్వం తగిన దర్యాప్తు తీసుకుంటుందని వారెంతో ఆశించారు. కాని, అటువంటి జరగలేదు.

మంగళగిరిలో గత అయిదు రోజులుగా బియ్యం అమ్మటమే లేదు. అందువల్ల దాదాపు నాలుగువేల చేనేత సిబ్బంది 30 వేల జనాభా గలిగిన మంగళగిరిలో పేద ప్రజలు వస్తులతో కాలంగడుపుతున్నారు.

చుట్టూ పరిసరాల ప్రాంతంగల మంగళగిరిలో బియ్యం కరువు ఏర్పడటానికి అధికారుల అసమర్థతయే కారణం.

బియ్యానికి కంట్రోలు ధరని నిర్ణయించి చిల్లర వర్తకులకు కోటా పద్ధతిని ఏర్పాటు చేసిన అధికార్లు పథకాలను యింత వరకు చిల్లర వర్తకులకు యివ్వలేదనీ ఆ ఫారాలు మూసనుచున హోల్‌సేల్ వర్తకులు చిల్లర వర్తకులకు బియ్యంయివ్వడం లేదనీ తెలుస్తున్నవి.

30 వేల జనాభా గల మంగళగిరికి దాదాపు రోజులు 150 బస్తాల బియ్యం అవసరం వుండగా, యివ్వాళ మార్కెట్‌లో రోజుకు 5, 6 బస్తాల బియ్యం కూడ అమ్మటం లేదు అందువల్ల అనేకమంది ప్రజలు వస్తులతో కాలం వెళ్ళబుచ్చుతున్నారు.

అందువల్ల ప్రభుత్వం వెంటనే తగినన్ని బియ్యం సరఫరా చేసి జీవితావసర వస్తువుల ధరలు తగ్గించి, పేదప్రజలను ముఖ్యంగా చేనేత వారిని ఆదుకోవలసినదిగా కోరుతున్నాము. (వి. వి)



విప్లవ వీరుడు శరభన్నకు సన్మానం

అనకాపల్లి, సెప్టెంబరు 19

తూర్పు గోదావరిజిలా అనకాపల్లి నెహ్రూ చౌకలో ఇటీవల ప్రజల విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు సహదరుడూ ఐన శ్రీ కంకిపాటి శరభన్న నడాల్‌కు మన నమ్మానం జరిగింది. సన్మాన సభకు స్థానిక కాంగ్రెసువాది డాక్టరు రామకోటిగాయుడుగారు అధ్యక్షత వహించగా శ్రీ కోడుగంటి గోవిందరావు ఎం. ఎస్. ఏ అధ్యుదయ రచయిత శ్రీ పడాల రామారావుగార్లు ఉపన్యసించారు.

1922-24 లో మన్యంలో జరిగిన అల్లూరి సీతారామరాజు పితూరీలో శ్రీ కంకిపాటి శరభన్నపడాల్ పాల్గొన్నారు. ఆ విప్లవ స్వాతంత్ర్య పోరాటంలో ఆయన తండ్రి నారాయ్యపడాల్. యితనుతో సినతండ్రులు కొత్తన్నపడాల్, బొజ్జిపడాల్, జిన్ అన్నగారు మల్లుపడాల్‌లు అరుపులను కోల్పోయారు. శ్రీ శరభన్న పడాల్‌ను 1924 జూన్ లో విడిపు ప్రభుత్వం బంధించి యావజ్జీవ కారాగార శిక్షను విధించింది. 14½ సంవత్సరాలు శిక్షను అనుభవించారు.

సభకు 3000 మంది ప్రజలు వచ్చారు. ఆ సభను ప్రారంభిస్తూ శ్రీ గోవిందరావుగారు ప్రభుత్వాన్ని ఇలా హెచ్చరించారు:

"రవిగ్రుంకని, బ్రిటిషు సామ్రాజ్యవాదాన్ని గడ గడ లాడించిన అల్లూరి సీతారామరాజును, మనలకి బాటు సంస్మరించుకుంటూ, ఆయన సహదరుల్లో ప్రముఖుడైన శ్రీ శరభన్న పడాల్‌గారిని సన్మానించు కుంటున్నాం. ఇది మన విధి.

అయితే సీతారామరాజు ఆనాడు బ్రిటిషు ప్రభుత్వాన్ని ఎందుకు ధిక్కరించారు తిరుగుబాటుకు ఎందుకు లేవదీశారు? అది మన్యం ప్రజలను పీడించే ముఠాదారీ విధానాన్ని వారి రక్తాన్ని పీల్చే దుష్ట విధానాన్ని అవలంబించినందుకేకదా: నేడు ఈ కాంగ్రెసు ప్రభుత్వం, ఆ ముఠాదారీ విధానాన్ని రూపుమాపలేదు పైగా ప్రజలను పీడించే పన్నుల విధానాలు, అధిక ధరల విధానాలను అమలు జరుపుతున్నారు వీటిని విపర్యిదంకపోతే, సీతారామరాజు నడిపిన తిరుగుబాట్లు లాంటివి సంభవించినప్పటికీ, యీ ప్రభుత్వం ఆశ్చర్య పోనక్కర లేదు

ఆధ్యుదయ రచయిత శ్రీ పడాల రామారావు మాట్లాడుతూ, భారత దేశ స్వతంత్ర పోరాటంలో ప్రాణాల్ని గడ్డిపోచగా సమర్పించిన వీరుల్లో మన ఆంధ్ర సింహుడు అల్లూరి సీతారామరాజూ ఆయన సహదరులూ ప్రథమ శ్రేణికి చెందినవారు. శ్రీ శరభన్న పడాల్ అనాటి పోరాటంలో తన కుటుబాన్నే గాక, ఆస్తినీ కూడా బ్రిటిషు దమన నీతికి బలిగావించారు. వారిని అనకాపల్లి పౌరులు సన్మానించడం ముదావహం ప్రభుత్వంకూడా ఇటీవల శ్రీ మల్లుదొరకు శ్రీశరభన్న పడాల్‌కు చెరొక వేయిరూపాయలు సీతారామరాజు సోదరుడు శ్రీ సత్యనారాయణరాజుగారికి నెలకు ఏనలై రూపాయలు యీ యావజ్జీవిత భృతిని మంజూరు చేయడమే గాక, వ్యవసాయానికి భూములను కూడా మంజూరు చేయడం అభినందించదగింది.

'దేశంలో నేడు, అనాటి త్యాగ సౌశీల్యాలు, హరించిపోయాయని, కాంగ్రెసులో నూ, ప్రభుత్వంలో నూ స్వార్థపరులకు, సంపు విద్రోహులకు, చోటు లభించిందనీ, వీరిని తొలగించవిడే, వారుగల ప్రభుత్వాన్ని మార్చవిడే, మన దేశంలో ఈ పన్నుల బాదలూ అధికధరల బాదలూ ఆహార కరువులూ తగ్గవనీ, ప్రజలంతా సీతారామరాజు మనకందించి వెళ్ళిన, వ్రత్యేక సౌశీల్యాలను - ఆయన ఉన్నత ఆశయాలను సదా ఆదరించాలనీ ఆయన ఉద్బోధించారు

అనంతరం 'విగారద' పత్రికా సంపాదకులు శ్రీ పట్నాయక్‌గారు శ్రీ శరభన్నపడాల్‌గారికి సన్మానపత్రాన్ని సమర్పించారు శ్రీ శంకర్, శ్రీ గంగారావుగార్లు పడాల్‌గారికి నూతన వస్త్రములు, నూటపదహార్లు యిచ్చి సత్కరించారు

హర్షధ్వానాలమధ్య సభ ముగిసింది.

సత్తెనపల్లిలో నాటు పొగాకు రైతు మహా సభ

సత్తెనపల్లి సెప్టెంబరు 18

గుంటూరు జిల్లా సత్తెనపల్లి శ్రీ సూర్యా టాకీసులో సెప్టెంబరు 27 న సాయంకాలం 3 గంటలకు నాటు పొగాకు రైతు మహా సభ జరుగుతుంది.

భారత ప్రభుత్వ సహాయ కార్య మంత్రి శ్రీ కొత్తరామరామయ్యశర్మగారు ప్రారంభిస్తారు శ్రీ గుత్తికొండ వరహరి (అధ్యక్షులు చేంబర్ ఆఫ్ ఇండియన్ టుబాకోస్) గారు అధ్యక్షత వహిస్తారు.

ఉపన్యసకులు: శ్రీ పై కె యస్. ప్రకాశరావు, శ్రీ శాగర్లమూడిదంద్రమౌళి, శ్రీ కాలు మంచి వెంకట సుబ్బయ్య చౌదరి, శ్రీ చేబ్రోలు హనుమయ్య, ఎం ఎల్. ఏ, శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య, ఎం. ఎల్. ఏ, శ్రీ కర్నూరపు రామకృష్ణమూర్తి శ్రీ దాచిన సుబ్బారావు,

గుంటూరులో పొగాకు వ్యాపార ప్రతినిధులకు సన్మానం

గుంటూరు, సెప్టెంబరు 18

భారతప్రభుత్వ వాణిజ్యశాఖ ప్రతినిధులుగా దక్షిణ తూర్పు ఆఫ్రికా, పోలెండు, జెకోస్లోవేకియా మొదలగు తూర్పు యూరప్ దేశాలలో మన పొగాకు విడుదలకొరకై పర్యటించి సత్ఫలితాలను సాధించుకొని జయప్రదంగా తిరిగి వచ్చిన రాయనాపల్ల సత్యాలు, ఆంధ్రప్రదేశ్ పొగాకు ఉత్పత్తిదారుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దాచిన సుబ్బారావు, కె ఆర్ కె అండ్ కంపెనీప్రొప్రైటర్ శ్రీ కర్నూరపు రామకృష్ణమూర్తి గార్లను అభినందించుటకు గాను సెప్టెంబరు 28 న సాయంత్రం 4 గంటలకు గుంటూరు పీకా దండయ్య వంటలుగారు హాలులో సభ జరుగుతుంది. ఈ సభకు భారత ప్రభుత్వ సహాయ వాణిజ్యమంత్రి శ్రీ కొత్త రామరామయ్యగారు అధ్యక్షత వహిస్తారు.

రేపల్లె యువజన సంఘ నూతన కార్యవర్గం

రేపల్లె, సెప్టెంబరు 18

గుంటూరుజిల్లా రేపల్లె పట్టణ యువజన సంఘ సర్వసభ్య సమావేశం మొన్న శ్రీ వి. భాస్కరరావుగారి అధ్యక్షతన జరిగింది. తాలూకా యువజనసంఘ కార్యదర్శి శ్రీపాకూరి లక్ష్మీపతిగారు పాల్గొని జిల్లా కార్యవర్గ నిర్ణయాలను, ఎట్టాంటో తీసుకొనవలసిన కార్యక్రమాలను వివరించారు.

ఈ క్రింది పట్టణపటం ఎన్నుకోబడింది.

అధ్యక్షులు: శ్రీ వంకాయల భాస్కరరావు, ఉపాధ్యక్షులు: శ్రీ షేక్ కాలేషా, కార్యదర్శి శ్రీ గోగినేని సుబ్బారావు, సంయుక్త కార్యదర్శి: శ్రీ వై. భైరవస్వామి, సభ్యులు శ్రీయుతులు షేక్‌మౌలాలి చిక్కాల వెంకటేశ్వర్లు, ముత్తవరపు పున్నయ్య, వై. రామమోహనరావు, జి. శేషగిరిరావు సయ్యద్ బాబాజీ, కుమారి మేకా కల్పనాదేవి.

బందరు తపాలా సిబ్బంది సంఘ వార్షిక సమావేశం

బందరు, సెప్టెంబరు 18

పోస్టుమన్ నాల్గవతరగతి సిబ్బంది సంఘ వార్షిక సమావేశం గత వారంలో శ్రీ పి. వి. సి. ఎల్ శర్మగారి అధ్యక్షతను జరిగింది సభకు పెక్కుమంది పోస్టల్ సనివారు హాజరైనారు. పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ ఎం.ఎ గాఫీ సభను ప్రారంభించారు. కార్మిక నాయకులు శ్రీ జి వి. సుబ్బరాయశాస్త్రి పి. రామమూర్తి, ఎన్. లక్ష్మీనారాయణ, కంది మాణ్యాలు బురకా నారాయణ వగైరాలు కార్మికుల సమస్యలపై వుపన్యసించారు.

అనంతరం నూతన సంవత్సరానికి శ్రీ జి వి. వి సుబ్బరాయశాస్త్రి (అధ్యక్షులు) అధ్యక్షులుగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. (వి. వి.)

ఎరువుల బ్లాక్ మార్కెటును పట్టించియిచ్చినా ఎవరికివారు తప్పించుకొన్న అధికారులు

చీరాలపల్లి, సెప్టెంబరు 18

శ్రీకాకుళంజిల్లా సాలూరు యువజనసంఘం వారు రామభద్రపురం గేటువద్ద 140 బస్తాల ఎరువున్న ఒక లారీలోని అగస్టు 31 న పట్టుకొని సాలూరు పోలీసులకు అప్పజెప్పారు. మొదట దాన్ని స్వాధీనం చేసుకోడానికి ఇది కంట్రోలు సరుకు అగునో, కాదో, తమకు తెలియదని వగైరా.

అసలు ఈ పరుకంతా సాలూరు మార్కెటింగ్ సొసైటీ సుంది తీసుకు పోతున్నారు. స్థానికంగా ఎరువుల క

కోటి రూపాయల మేరకు దొంగవర్తకం

వెల్లూరు, తిరువన్నామలైలో జరిపిన దాడులలో పట్టుబడిన వైనం

వెల్లూరు, సెప్టెంబరు 19

తిరువన్నామలై లో వాణిజ్యపన్ను ఉద్యోగులు నిన్న దాడులు జరిపి సుమారు 49 లక్షల మేరకు దొంగవర్తకం జరిగిన లెక్కలను పట్టుకొన్నారు దాదాపు రు 95 వేల మేరకు అమ్మకంపన్ను ఈ వర్తకం వలన ప్రభుత్వానికి రాగలదని తెలుస్తూన్నది మొన్న వెల్లూరులో సుమారు 41 లక్షలకు పైగా దొంగవర్తకం పట్టుకున్నారు. రెండుచోట్ల కలిపి రు 1 కోటి మేరకు ఈ విధంగా పట్టుబడింది.

తిరువన్నామలైలో డజనుమంది వ్యక్తులకు చెందిన గోదాన్లు షాపులు. వీరు సోదాచేశారు. అక్కడికక్కడ రు 6200 మేరకు జరిమానా వసూలు చేశారు.

వెల్లూరు తిరువన్నామలై ఈ రెండుచోట్ల జరిపిన దాడులలో మొత్తం రు 1కోటి మేరకు దొంగవర్తకం పట్టుబడింది. దీనిపై 2 లక్షల వరకు ప్రభుత్వానికి పన్ను రూపంలో లభించుతుంది. రు 18 135 లు జరిమానాగా వసూలు చేయవలసి ఉంది.

3 పైసలనాణెం విడుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

3 పైసల విలువగల క్రొత్త నాణెం అక్టోబరు మాసంలో విడుదల కానున్నదని అధికార ప్రకటన వెలువడింది.

నాగా తిరుగుబాటు దార్లతో శాంతి రాయబారాలు

కోహిమా, సెప్టెంబరు 20

కోహిమాకు ఆరు మైళ్ళ దూరంలోవున్న జెకహా గ్రామంలో నాగా తిరుగుబాటుదార్ల-భారత ప్రతినిధుల మధ్య ప్రాథమిక శాంతి సంప్రదింపులు రేపు ప్రారంభమౌతాయి.

నాగాభూమి గవర్నరు శ్రీ విష్ణుసహాయ్, బాప్టిస్టు చర్చి కౌన్సిల్ నాయకుడు, శాంతిసంఘ సభ్యుడు రెవరెండ్ మైకేల్‌స్కాట్, సర్వోదయ నాయకుడు శ్రీ జయ ప్రకాశ్ నారాయణ్ మరి కొందరు సర్వోదయ నాయకులు కోహిమాను చేరుకున్నారు.

ఒకటి రెండు రోజుల్లో అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా యిక్కడకు రానున్నారు.

భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ పై డీ. గుణదేవియా రేపు యిక్కడకు వస్తారు.

పెక్కుమంది నాగా తిరుగుబాటు నాయకులు రెండు రోజుల క్రితమే చెకహా గ్రామానికి వచ్చి తమలో తాము చర్చలు సాగిస్తున్నట్లు శాంతి సంఘం సభ్యులు తెలియజేశారు

నాగాభూమిలో శాంతి వెంకొల్పాలనే దాంచ ఇరువైపుల ఉండటం తన రేవటి సమావేశంలో చర్చించేందుకు నిర్దిష్టమైన ప్రతిపాదన లేవీ ఇంతవరకు రూపొందిందనలేదని తెలుస్తున్నది.

అఖిలభారత విద్యా సర్వీసు ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

భారత విద్యా సర్వీసు ఏర్పాటు విషయం, ఉపాధ్యాయుల వేతనాల స్కేల్పు విషయం బెంగుళూరులో అక్టోబరు నెలలో జరుగబోవు రాష్ట్ర విద్యాశాఖ మంత్రుల సమావేశం చర్చించవచ్చునని కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నేడు ఇక్కడ ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు.

కే వ్రి విద్యా సలహాబోర్డు సమావేశం అక్టోబర్ 11, 12 తారీఖులలో బెంగుళూరులో జరుగబోతూ వున్నది, రాష్ట్ర విద్యాశాఖ మంత్రులు ఆ సమావేశంలో పాల్గొంటారు.

దేశంమొత్తంమీద పుపాధ్యాయుల వేతనాల స్కేల్పులో ఒక విధమైన సామ్యత వుండాలని ప్రస్తుతం రాష్ట్రాలలో ఇవి చాలా హెచ్చు తగ్గులుగా వున్నవని శ్రీ చాగ్లా అన్నారు

కేంద్రప్రభుత్వం ఇచ్చులలో సగంగ్రాంటులు రూపేణా యిస్తూవుందని. వాటిని కొన్ని రాష్ట్రాలు పూర్తిగా వుపయోగించుకొనుటలేదని వెల్లడించారు.

రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర సంస్థాలు రాష్ట్రాలు ఇంతవరకు తమ అభిప్రాయములను తెలియజేయకపోవడమే భారత ఎడ్యుకేషన్ సర్వీసుయొక్క నిబంధనావళిని ప్రకటించకపోవడానికి కారణమని, ఈ ఎడ్యుకేషన్ సర్వీసు ఏర్పాటుకు తాను త్వరలో నేరాజ్యసభలో ఒక తీర్మానం పెట్టబోతున్నానని శ్రీ చాగ్లా వెల్లడించారు.

వచహారు నెలల అనంతరం బెంగుళూరులో సమావేశం కాబోవుచున్న కేంద్ర విద్యా సలహాబోర్డు ప్రస్తుతం వివిధ దశలలోని విద్యార్థులని గురించి చర్చించి, విద్యా ప్రమాణాలు పెంచుటకు తగు సూచనలు చేస్తుందని తెలుస్తున్నది.

విద్యావృద్ధి బోర్డును ఏర్పాటుచేయుట గురించి ప్రభుత్వం ఆలోచిస్తూవుందని తెలుస్తు వుంది.

"నేతాజీ"లతో నిండిన కాంగ్రెసు

శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఆవేదన

అల్లాబాద్, సెప్టెంబరు 20

ఈనాడు కాంగ్రెసులో కార్యకర్తలు కడుపై "నేతాజీలు" ఎక్కువైపోయారని కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, కేంద్ర మాజీమంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ నేడిక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సభలో మాట్లాడుతూ అన్నారు.

స్వాతంత్ర్యోద్యమ దినాలలో తమ పోటీదారు వైకిలపై తిరుగుతూ పత్రికలు అమ్ముతుండే వాళ్లమని ఇప్పుడు ప్రతివాడు 'నేతాజీ' కాగోరుతున్నాడేగాని, కార్యకర్తగా పనిచేయడానికి సిద్ధపడబంలేదని, చివరకు కాంగ్రెసు బహిరంగసభలను గురించి ప్రచారం చేయడానికి కూడా కూలియిచ్చి ప్రచారం చేయించవలసిన దుస్థితి పట్టిందని ఆయన విమర్శించారు.

సైప్రెస్ గ్రామానికి టర్కీనుండి ఆహారం అందజేత

నికోసియా సెప్టెంబరు 20

టర్కీ జాతీయులు నివసిస్తున్న సైప్రెస్ గ్రామం కొక్కినాకు ఆహారం, మందులు తీసుకొని నిన్న ఎనిమిది లారీలు వచ్చాయి. వాటిని టర్కీ ప్రభుత్వం పంపింది.

ఈ గ్రామానికి సైప్రస్‌ప్రభుత్వం మంగళవారంనాడు 9 టన్నుల ఆహార ధాన్యాలను పంపింది. వీటిని అక్కడి టర్కీజాతీయులు తీసుకో నిరాకరించారు.

ఈగ్రామంలో 1400 మందిటర్కీజాతీయులు నివసిస్తున్నారు. కొన్ని మాసాలుగా వీరిని గ్రీకుజాతీయులైన సైప్రస్ సైన్యాలు ముట్టడి స్థితిలో పెట్టాయని జ. రా. వ. వర్గాలు చెబుతున్నవి

నికోసియాలో కెనడా సైనికులతో తలపడిన టర్కీ జాతీయ స్త్రీలు

నికోసియా సెప్టెంబరు 20

సైప్రస్‌లోని టర్కీ జాతీయులైన స్త్రీలు రాళ్లు, రువ్వటం విసరటం మొదలు పెట్టేసరికి అదాటికి తట్టుకోలేకపోయినట్టులైన సమితి కెనడియన్ సైనికులు వెనుకడుగు వేయవలసి వచ్చింది

నికోసియాలోని ఒక పేటలో టర్కీ జాతీయులైన స్త్రీలు రోడ్డుపై దారకాసు నిర్మిస్తుంటే, దానిని అటకాయించడానికి సమితి కెనడియన్ సైనిక దళం వెళ్లింది ఆ ఆడదాళ్ల తత్తరూ, కథారులు పుచ్చుకొని, సమితి సైనికులపైకి ఉరికాయి. కొంతసేపు తోపులాటపాగిందే తరువాత ఆ స్త్రీలు రాళ్లు, దుమ్ము సైనికులపై విసరడం మొదలు పెట్టడంతో సమితి సైనికులు వెనుకడుగు వేశారు.

భూమిలేని పేదలకు బంజర్లు, ఇళ్ళస్థలాలు

నాలుగవప్రణాళికలో మంజూరు చేయాలని హరిజనాభ్యుదయ సలహాసంఘం సిఫారసు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

నాలుగవ ప్రణాళికా కాలంలో బంజరులను భూమిలేని పేదలకు పంచిపెట్టాలని, గ్రామాలలో వారికి 25 లక్షల ఇళ్ళ స్థలాలను మంజూరు చేయాలని హరిజనాభ్యుదయ సలహాసంఘం కేంద్రప్రభుత్వానికి సిఫారసు చేసింది

ఇందుకు 20 కోట్లు ఖర్చుకాగలదని అందజేశారు.

రాష్ట్ర ప్రభుత్వాలు లేదు కాంట్రాక్టు సొసైటీల స్థానానికు అన్నిధాల ప్రోత్సాహమివ్వాలనికూడా ఈ సంఘం సిఫారసు చేసింది.

ముదుగు పేటలను భాగ చేయుండడంలో తీవ్ర జర్యలు తీసుకోరాదని యీ సంఘం భావించింది. వీటిని భాగ చేయుంచే సందర్భంలో దీనికి సంబంధించిన అదికార్లు ఆ ప్రాంతాలలో నివసిస్తున్న వారి వనులకు సమీపంలోనే ప్రత్యామ్నాయ గృహ వసతిని కల్గించాలని సూచించింది.

షెడ్యూలు కులాలకు రాష్ట్రాలు చేసే న్యాయ సహాయం విషయంలో ప్రస్తుత, ఉన్న సౌకర్యాల గురించి హరిజనుల్లో విస్తృత ప్రచారం చేయాలని ఈ సంఘం సిఫారసు చేసింది.

షెడ్యూల్డు కులాల, జాతుల సంక్షేమానికి పునరాచారాలకి ప్రత్యేక సభకం రూపొందించాలనికూడా సూచించింది

హరిజనులకు విద్యాసౌకర్యాలు

హరిజనులకు విద్యాసౌకర్యాలగురించిప్రస్తావించి హరిజన విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్ రేట్లను మొత్తంగా పునర్నిర్ణయించే విషయం గురించి ప్రభుత్వం ఆలోచిస్తూవుందని తెలియజేసింది

హరిజన విద్యార్థులకు ఉచితంగా పాఠశాల యూనిఫారమును సమకూర్చేయాలని ఇంతకు ముందుచేసిన సూచనను ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే అమలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

పెద్దూబ్లు కులాలవారికి సకాలంలో వ్యవసాయ అప్పును తదితర సౌకర్యాలను కూర్చాలని ఈ సంఘం సూచించింది.

అంటరానితనం నిషేధ చట్టాన్ని కఠిణంగా అమలుపరచడానికి ఇంకా ఎక్కువ తీవ్ర చర్యలను విధించే సమస్యపై ఈ సంఘం చర్చించింది. షెడ్యూల్డు కులాల జాతుల కమిషనర్ చర్చించి ఈ సమస్యను ప్రభుత్వం ఎరిలిస్తున్నదని తెలియజేసింది.

దేశంలో అంటరానితనాన్ని నిర్మూలించడంలో పాటించిన అభివృద్ధిని గురించి అందనా వేయడానికి అభివృద్ధి స్థానంలో ఒక కమిటీ నియామకం జరగాలని ఈ సంఘం భావించింది హరిజనుల ఆర్థికాభివృద్ధికి రూపొందించిన వివిధ పథకాలు పొందించిన ప్రయోజనాలను గురించి కూడా ఈ కమిటీ అంచనా వేస్తుంది.

భూస్వాములు దాచిన దొంగ నిల్వలు

కాంగ్రెసు కార్యకర్తలు బయటకు లాగాలని కేంద్ర మాజీమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ విజ్ఞప్తి

అల్లాబాద్, సెప్టెంబరు 20

గ్రామాలలో పెద్ద పెద్ద భూస్వాములవద్దగల ధాన్యపు నిల్వలను కాంగ్రెసు కార్యకర్తలు బయటకులాగి ప్రభుత్వానికి తోడ్పడాలని మాజీ కేంద్రమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడిక్కడ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఉద్బోధించారు

అహార పదార్థాలు, అదేవిధంగా నిత్యావసర వనర వస్తువుల ధరలను ప్రభుత్వం అదుపులో పెట్టలేక పోవడం వల్ల ప్రజలలో కాంగ్రెసు పట్ల అభిమానం తగ్గిపోతున్నదని కాంగ్రెసు కార్యకర్తలు ఆ సమావేశంలో ఆక్షేపణ తెలిపారు.

ఆ ఆక్షేపణకు శ్రీ జగ్జీవన్ రామ్ సమాధానమిస్తూ, కాంగ్రెసు కార్యకర్తలు గ్రామాలకు వెళ్ళి, పెద్ద పెద్ద భూస్వాముల వద్దగల ధాన్యపు నిల్వలు మార్కెట్టులోకి వచ్చేటట్లు చూడాలన్నారు. ఆ విధంగా కాంగ్రెసు కార్యకర్తలు ప్రభుత్వం చేస్తున్న కృషికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

దేశంలోని పేదలకు అహార పదార్థాలను కాక ధరలకు అందచేయడానికి ప్రభుత్వం సబ్సిడీ యివ్వవలసి వచ్చినా, వెనుకాడబోదని కూడా శ్రీ జగ్‌జీవన్ రామ్ సూచించాడు.

లావోస్‌లో తటస్థవర్గ సైన్యం ఏకీకరణ

త్రైపాక్షిక చర్చలలో ఏకీభావం

పారిస్ సెప్టెంబరు 20

లావోస్ త్రైపాక్షిక సమావేశం పారిస్ సమీపంలో సోమవారం నాడు లాంఛనప్రాయంగా ప్రారంభం కాగలదని తటస్థ వర్గ నాయకుడు, ప్రధాని సౌవన్న ఫౌమా విన్న ఇక్కడ ప్రకటించాడు.

గడచిన మూడు నారాలుగా ఇక్కడ లావోస్‌కు చెందిన అతివాద, తటస్థ, మితవాద వర్గాల నాయకుల మధ్య జరుగుతున్న ప్రాథమిక చర్చలలో సాధించిన ఏకైక పరిణామం తటస్థవర్గ సైన్యంలో బలగాలను పాదించడం అన్న అంశం ఒకటేనని ఆయన వివరించాడు.

తాను మంగళవారం నాడు స్వదేశం బయలుదేరి వెళ్ళి అక్కడ తటస్థవర్గ సైన్యంలోని తిరుగుబాటు నాయకులతో చర్చలు జరుపుతానని ఆయన తెలిపాడు

మలేషియా సమస్య పరిష్కార మార్గం

సోకర్నో - అయూబ్‌ల సంయుక్త ప్రకటనలో వివరణ

కరాచి, సెప్టెంబరు 20

ఇండోనేషియా మలేషియాల మధ్య తీవ్ర పరిస్థితి ఏర్పడినందుకు పాకిస్తాన్ అధ్యక్షుడు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నారని అధికార అనధికార సమితి ద్వారా త్వరలోవివాదం పరిష్కరించ జరిగేందుకు ఏదో ఒకమార్గం కనుగొనటం జరగాలని, ఇండోనేషియా అధ్యక్షుడు సోకర్నో, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ 70 నిముషాల చేపు చర్చలు జరిపిన అనంతరం సంయుక్త ప్రకటనలో వెల్లడి చేశారు ఇండోనేషియా - మలేషియా వివాదంలో అనేక విషయాలను గురించి అధ్యక్షు లిద్దరూ చర్చలు జరిపారు.

కాశ్మీర్ ప్రస్తావన

భద్రతా సమితి తీర్మానాలలో పేర్కొన్న విధంగా కాశ్మీర్ ప్రజల కోరిక ననుసరించి కాశ్మీర్ సమస్య పరిష్కారంకావాలని సంయుక్త ప్రకటనలో పేర్కొనటం జరిగింది.

స్వార్థపరుల కుట్రలకు పరాజయం

నిర్దోషులుగా విడుదలైవచ్చిన శ్రీయుతులు చలసాని వెంకటరత్నం, రజాక్‌ల సన్మానసభలో నాయకుల ఉద్ఘాటన

విజయవాడ, సెప్టెంబరు 21

"ఘోర అగ్ని ప్రమాదం మూలంగా కృష్ణలంక అనేక కష్టనష్టాలకు లోనై వున్నప్పుడు స్వార్థపర వర్గాలు మీ పుత్రవన్ని నన్ను మీ మధ్యలేకుండా చేశాయి అ కుట్రలన్నీ విఫలమై అనతికాలంలోనే తిరిగి మిమ్మల్ని కలిసికొన గలిగినందుకు సంతోషం కమ్యూనిస్టు పార్టీలో పనిచేయడం మొదలు పెట్టినప్పటినుండి చిన్నవో-పెద్దవో ఇప్పటికి నా మీద దాదాపు వందశేసులు బనాయించబడ్డాయి. అయితే, వీటిలో ఏ ఒక్క దాంట్లోనూ నేను నేరంచేసినట్లు రుజువవడంగానీ, శిక్షింపడంగానీ జరగలేదు" అని కృష్ణలంక కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి, మున్సిపల్ కౌన్సిలరూ అన శ్రీ చలసాని వెంకటరత్నం నిన్న రాత్రి ఇక్కడ జరిగిన పెద్దబహిరంగ సభలో ఉపన్యసించారు.

శ్రీయుతులు చలసాని వెంకటరత్నం, అబ్దుల్ రజాక్ విడుదలై వచ్చిన సందర్భంలో పట్టణ కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన కృష్ణలంకలో ఈ బహిరంగ సభ ఏర్పాటు చేయబడింది.

సభకు స్త్రీలూ-పురుషులూ సుమారు మూడు వేలమంది వచ్చారు

స్థానిక కమ్యూనిస్టు నాయకులు శ్రీ పొంగిరెడ్డి సభకు అధ్యక్షతవహించారు. పట్టణ రిక్షా కార్మికసంఘ కార్యదర్శి శ్రీ బెల్లపు శ్రీరాములు సభికులకు స్వాగతం చెప్పారు విశాలాంధ్ర ప్రధాన సంపాదకులు శ్రీ కొడాగర్ల రాజగోపాలరావు, ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, పార్టీ మెంబరు సభ్యులు శ్రీ గుజ్జులు ఎల్లమందారెడ్డి, కాసనసభ్యులు శ్రీ వెల్లంకి అప్పేశ్వరరావుగార్లు ఉపన్యసించారు.

శ్రీ రాజగోపాలరావు

కొబత శ్రీ కొడాగర్ల రాజగోపాలరావు ప్రసంగిస్తూ శ్రీ చలసాని, శ్రీ రజాక్‌లు నిర్దోషులని నిర్ధారణ అయినందుకు సంతసం వెలిబుచ్చారు. గృహదహనాలు, లూటీలు, హత్యలూ-ఇవే కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమంగా చిత్రించి,ప్రచారంచేసే పాలక వర్గాలు సమయం దొరికినప్పుడల్లా కమ్యూనిస్టులపై ఇలాంటి నేరాలు మోపడం ప్రపంచకమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో అనుదినమూ జరిగిస్తూవున్నదని అ తర్జాతీయ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి క్రాస్పెడెస్ట్రూప్‌మీద రీచ్‌స్టాగ్ తగులబెట్టినట్లు జర్మనీలోనూ ప్రభుత్వంవారా ఇటువంటి కుట్ర జేసి బనాయించిందని తెలియజేశారు గాంధీజీ హత్య చేయబడినారు విజయవాడలో బనాయించిన ఒక పెద్ద కుట్రకేసులో మమ్మల్ని వందమందిని ముద్దాయిలుగా చేర్చారనీ అప్పటి తీర్పు రాజకీయాల్లో ఒక మలుపు తెలియజేశారు శ్రీ చలసాని వెంకటరత్నం కూడా అందులో ముద్దాయి అనీ, 200 మంది సాక్షుల్ని పెట్టి, 8 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి' ఏళ్లతరబడి సెషన్సు కోర్టులో వివరణచేయిస్తే మేమంతా నిర్దోషులమని తేలిందనీ వివరించారు. ఇన్నమచ్చల్ని దిగిమ్మేయాలనా కాంగ్రెసు ప్రభుత్వం మూడు సార్లు సంవత్సరాలు నిర్బంధించిందన్నారు. అప్పుడే శ్రీ చలసాని జైల్లో రాజకీయాలు నేర్చుకొని కమ్యూనిజమంటే ఏమిటో కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమమేమిటో తెలుసుకుని కమ్యూనిస్టుపార్టీ సభ్యుడయ్యాడని శ్రీ రాజగోపాలరావుగారు తెలియజేశారు. తర్వాత కృష్ణలంక అగ్నిప్రమాదాల కేసులను గురించి మాట్లాడుతూ, ఇవన్నీ కొంతమంది స్వార్థపరులు పన్నిన పన్నాగమనీ వీటితో కమ్యూనిస్టులను ఇరికించి కమ్యూనిస్టుపార్టిని దెబ్బకొట్టాలనేదే వారి లక్ష్యమనీ అన్నారు. అహోరాత్రులూ ప్రజల సమస్యల కోసం పనిచేసే కమ్యూనిస్టులపై ఇటువంటి నీచమైన నేరాలు ఎన్ని ఆరోపించినా నిజం నిలకడమీద బయటపడుతూనే ఉంటాయి.

స్వార్థపరులు కల్పించే కష్టాలను ఏదుర్కొంటూ ఇంకాద్విగుణీకృత ఉత్సాహంతో శ్రీ చలసాని వెంకటరత్నం, శ్రీ రజాక్‌గారలు కమ్యూనిస్టుపార్టికి, ప్రజలకు ఇతోధిక సేవ చేయగలరనే తాము పరిపూర్ణంగా విశ్వసిస్తున్నామని శ్రీ రాజగోపాలరావు తన ప్రసంగాన్ని ముగించారు.

శ్రీతమ్మారెడ్డినత్యనారాయణ

తదనంతర ప్రదేశ్ కమ్యూనిస్టునాయకులు శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ ప్రసంగిస్తూ నిర్దోషులుగా విడుదలయి వచ్చిన శ్రీ చలసాని రజాక్‌లకు ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి తరపున అభినందనలు తెలియ జరిపారు.

దేశంలో ఒకవైపున అధికధరలతో ప్రజల జీవితం దుర్భరమవుతోంది. అందుచేతనే, అధిక ధరలకు అహార సంక్షోభానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ దేశవ్యాపిత ఉద్యమాన్ని ప్రారంభించటానికి సకలసన్నాహాలు చేస్తుండగా ప్రజానాయకులపై అతినిర్దక్షిణ్యమైన, కర్కశ్య విధానమని బొలీవియా అధ్యక్షుడు నేటి రాత్రి ప్రకటించినట్లు ఈ వార్తలు తెలుపుతున్నాయి.

బహిరంగప్రదర్శనలపై నిషేధం రాజ్యాంగ హక్కులను అణచడం ఈ కర్కశ్యాలో భాగాలని అమెరికా అధికారవర్గాలవారు నేడిక్కడ అన్నారు.

బిరేన్‌మిత్రకు వ్యతిరేకంగా రాయబారం

అవినీతి నిరోధకసభ తీర్మానం

న్యూఢిల్లీ సెప్టెంబరు 19

శ్రీ బిరేన్‌మిత్రాను బర్మాముఖ్యమంత్రిగా కొనసాగనీయరాదని, అయనపై వచ్చిన ఆరోపణలపై తక్షణమే విచారణ జరిపించాలని కోరుతూ అఖిలభారత రాజకీయ అవినీతి నిరోధక సభా నేడు తీర్మానించింది.

ఈ విషయమై రాష్ట్రపతిని, ప్రధాని నెహ్రూను కొని మాట్లాడటానికి మహాసభ అధ్యక్షుడు శ్రీ కృపలానీ నాయకత్వాన ఒక కమిటీ నియమించబడింది

రాజస్థాన్, మైసూరు ముఖ్యమంత్రులపై వచ్చిన ఆరోపణలను విచారించడానికై ఒక కమిటీని నియమించడానికి అదార్యా కృపలానీకి అధికారమిస్తూ మహాసభ మరో తీర్మానం చేసింది.

తీర్మానాన్ని పార్లమెంటు సభ్యుడు శ్రీ మణి ప్రవేశపెట్టాడు.

"భారీ పరిశ్రమలకు నేను వ్యతిరేకినికాను"

ప్రతిఫలం త్వరగా రాబట్టాలని మాతమే తాను కోరుతున్నట్టు ప్రధాని శ్రీ శాస్త్రి ప్రకటన

కలకత్తా, సెప్టెంబరు 20

భారీ పరిశ్రమల నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా ఫలితాన్నిచ్చే పద్ధతిపై కొనసాగించవలసి వుంటుందని ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ కాంగ్రెసు శాసన సభ్యుల జనాంతిక సమావేశంలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు

తాను భారీ పరిశ్రమల నిర్మాణానికి వ్యతిరేకిని కాదని, అయితే భారీ పరిశ్రమలలో పెట్టే పెట్టుబడులకు ప్రతిఫలం సాధ్యమైనంత త్వరలో లభించేటట్టు చూడాలని మాత్రమే తాను కోరుతున్నానని శ్రీ శాస్త్రి వివరించారు.

దేశంలోని అహార పరిస్థితిని గురించి శ్రీ శాస్త్రి మాట్లాడుతూ అహారధాన్యాల వ్యాపారములో ప్రభుత్వం ప్రవేశిస్తుందటంద్వారా, ధరలను స్థిరీకరించడం సాధ్యంకాగలదన్న అభిప్రాయం వ్యక్తం చేశారు

ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు శ్రీ అశోక్‌సేన్, శ్రీ హుమాయూన్ కబీర్, శ్రీ దామోదర్ శ్రీ టి. ఎన్. సింగ్ శ్రీ అతుల్యఘోష్ హాజరయ్యారు.

హర్తాళ్‌లో కార్మికులు పాల్గొనరాదట

సెప్టెంబరు 25 వ తేదీన ప్రతిపక్షాలు దేశవ్యాప్తంగా అధిక ధరలకు నిరసనగా జరుపుతున్న హర్తాళ్‌లో కార్మికులు ఎవరూ పాల్గొనరాదని ప్రధాని శ్రీ శాస్త్రి నేడిక్కడ కాంగ్రెస్ కంపెనీ కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

మాల్టా స్వాతంత్ర్యం

(1 వ పేజీ తరువాయి)

రోమన్ కాథలిక్ చర్చికి ప్రత్యేక అధికారాలను కట్టబెట్టడం గురించి కూడా వారు తీవ్రత ఆందోళన వ్యక్తంచేశారు.

రాజధానిలో జరిగిన వారి ప్రదర్శనలను పోలీసులు చెదరగొట్టారు.

భారత ప్రభుత్వం శుభాకాంక్ష

ఈ దీవి స్వాతంత్ర్యం అవుతున్న సందర్భంగా భారత రాష్ట్రపతి రాధాకృష్ణ, ప్రధాని శ్రీ లాల్ బహదూర్ అభినందన సందేశాలు పంపారు

మాల్టా ప్రధాని డాక్టర్ బోర్జా అభినందన పంపిన సందేశంలో భారత ప్రధాని, 'మాప్రభుత్వం తరపున మా దేశప్రజలతరపున మీకూ మీ ప్రజలకు శుభాకాంక్షలందజేయగల్గుతున్నందుకు అమితానందంగా వుంది. ప్రపంచ శాంతిదూత్ మసీదులో ప్రార్థన జరుగుతుండగా ఒక అగంతకుడు వచ్చి మాగ్గడు వ్యక్తులను కాల్చివేసాడు.

* * *

సెప్టెంబరు 20 న తిరుచిరాపల్లిలో ద్రవిడ కజగం శ్రీ ఇ. వి. రామస్వామి నాయకర్ 88 వ జన్మదినోత్సవం జరిగింది.

పోరమైన కేసులు బనాయించి, వారిని ప్రజాసేకంనుండి వేరుచేయటానికి, తద్వారా కమ్యూనిస్టుపార్టీపై దెబ్బతీయటానికి పాలక వర్గాలు ప్రయత్నిస్తున్నాయని శ్రీ తమ్మారెడ్డి అందించారు.

దురదృష్టవశాత్తు కమ్యూనిస్టుపార్టీలో చీలికలు రావటం అనే రాజకీయ స్థాయిలోనే గాక, క్రింది స్థాయికి కూడ దిగజారటంతో కమ్యూనిస్టు వ్యతిరేక శక్తులు మరింత ఉత్సాహంతో తమ కుట్రలను నెరవేర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ విధంగా కమ్యూనిస్టు పార్టీలో చీలికను పొందికకుచున్న స్వార్థపరులు ఉపయోగించుకొని ఈ కేసును బనాయించారు చివరకు కమ్యూనిస్టు పార్టీని పోటీ పార్టీ వారిని ఈ కేసులలో ఇరికించి మొత్తం కమ్యూనిస్టు ఉద్యమాన్నే నాశనంచేయటానికి ఈ దుష్టశక్తులు పాల్పడ్డాయనేది స్పష్టమయిందని శ్రీ తమ్మారెడ్డి హెచ్చరించారు.

అన్నీ జరిగి, ఇంతా కేసు నడుస్తూండగానే తిరిగి వచ్చిరోజుల క్రిందట ఇదే కృష్ణలంకలో కర్రలు, కత్తులు, బరిసెలతో పోటీ పార్టీవారు వైరవిహారం చేయడం, శ్రీ కోటయ్య అనేపార్టీకార్యకర్తను హేరంగా కొట్టడమంటే పోటీపార్టీవారు రాజకీయ స్థాయిలోకాక, అమాయకత్వాలకు పూనుకునే స్థాయికి దిగజారారని అయన ఎద్దేశించారు. ఈ రకమైన కార్యక్రమంలో ఏపార్టీ మండుకు వెళ్ళదని, కూడా శ్రీ తమ్మారెడ్డి స్పష్టీకరించారు. ప్రజాసేవలో పోటీ పడవలసిందే ఎవరి రాజకీయాలు వారివి అని ప్రజలు విశ్వసించుతారో వారి పార్టీ నెగ్గుతుంది. కాని ఈ విధమైన అరాచక చర్యలు తగదని అయన హెచ్చరించారు.

శ్రీ ఎల్లమందారెడ్డి

తరువాత పార్లమెంటు సభ్యులు శ్రీ ఎల్లమందారెడ్డి ప్రసంగిస్తూ ఆంధ్రదేశంలో కమ్యూనిస్టు ఉద్యమానికి బలమైన కేంద్రంగా ఉన్న విజయవాడలో కమ్యూనిస్టుపార్టిని నాశనం చేయాలనే సంకల్పంతోనే ఈ విధమయిన కేసును పాలకవర్గం బనాయించింది. ఇటువంటి దుష్టవన్నాగాలతో కమ్యూనిస్టుపార్టిని ఎవరూ అణచలేరని, కమ్యూనిజంఅజేయమైనదని అన్నారు.

తరువాత శాసనసభ్యులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రసంగిస్తూ ప్రజలంతా సమైక్యంగా నిలబడి స్వార్థపరులకుట్రలను ఎదుర్కోవాలని. శ్రీ వెంకటరత్నం, రజాక్‌లకు అందరూనిలబడి వారి ప్రజాసేవకు తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

శ్రీ చలసాని ప్రసంగం

శ్రీ చలసాని వెంకటరత్నం ప్రసంగించుకూడా ఏనాడూ కృష్ణలంక ప్రజలు ఆసుపత్రిందని, అసువులంవరాని కష్టనష్టాలకు గురి అయిన పరిస్థితులలో మీసేవ చేసే అవకాశం నాకు లభించడంతో కొన్ని స్వార్థపరవరాలు నన్ను మీనుండి దూరంచేయాయి, తిరిగి దాదాపు 3 మాసాల అనంతరం మిమ్మల్నందరినీ కలుసుకున్నందుకు చాలా సంతోషంగా వుందని అన్నారు. కమ్యూనిస్టుపార్టీలో వచ్చిన కలతలను ఆధారంగా చేసుకొని కొన్ని స్వార్థపరవర్గాలు మొత్తం కమ్యూనిస్టు ఉద్యమాన్ని నాశనం చేయాలని పూనుకోవటం వారికి అందగా ప్రభుత్వం, పాలకపార్టీ నాయకులు ఉండటం మనమంతా విరసించాలని అయన వక్కాణించారు.

ఈ కుట్ర సన్నం, కమ్యూనిస్టుపార్టీని నాశనం చేయాలనే తలంపుతోనే ఆగిపోలేదు. కృష్ణలంక ప్రజలందరినీ కూడా అష్టకష్టాలపాలు చేయాలనే మరో కుట్రకూడా జరుగుతున్నట్లు గమనించాలి. అనేక సంవత్సరాలుగా కృష్ణలంక కట్టమీద గుడిసెలు వేసుకుని నివసిస్తూ వచ్చిన ప్రజలు కొపురముంటున్నారు. గృహదహనాల అనంతరం అదే కట్టమీద మరల ప్రజలు గుడిసెలు వేసుకోవటానికి పూనుకుంటే ప్రభుత్వాధికారులు అడ్డం వచ్చి వారిని ఇల్లు లేకుండా బజారు పాలు చేశారంటే అర్థం ఏమిటి? కరకట్ట నిర్మించడానికి అంగీకరించిన ప్రభుత్వం గృహదహనాల తర్వాత దానికి వ్యతిరేకంగా ఆ నిర్మాణాన్ని దబ్బు లేదనే సాకుతో వాయిదావేస్తున్నదని వత్రికలకు ప్రకటనలిచ్చిందంటే అర్థం ఏమిటి? ఇక్కడున్న ప్రజలైన పార్టీని నాశనం చేయాలనే తలంపుమాత్రమేగాక, ఇక్కడ నివసిస్తున్న ప్రజల్ని పైకం ఇక్కడుకు గురిచేయాలనేది వీరి లక్ష్యంగా కనబడుతోందని, దీనిని మనమంతా లక్ష్యంగా ఎదుర్కోవాలని అయన ఉద్బోధించారు.

అగ్ని ప్రమాదాల మొదటిరోజు నుండి ఈరోజు వరకు జరిగిన యదార్థ విషయాన్ని తెలియజేస్తూ ఇప్పటికైనా ప్రభుత్వం బహిరంగ విచారణ జరిపితే ఈ నీచమైన కుట్రకు నిజంగా ఎవరు కారకులో నిర్ధారణ కాగలదన్నారు.

తర్వాత కృష్ణలంక కమ్యూనిస్టునాయకులు శ్రీ యార్లగ

మైనారిటీల మార్పిడి జరగాలట!

కలకత్తా, సెప్టెంబరు 21

భారత-పాకిస్తాన్‌ల మధ్య మైనారిటీల మార్పిడి జరగాలని హిందూమహాసభవారు నిన్న ఇక్కడ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రికి ఒక మెమొరాండం యిచ్చారు.

బర్మా, సింహళ దేశాలనుండి వస్తున్న భారతీయులకు మన దేశంలో ఉచితమైన పునరావాసం కల్పించాలనికూడా వారు విజ్ఞప్తి చేశారు.

Account Test, Andhrapradesh
Executive Officers, Parts I, II P W D, Zillaparishad & Head masters Postal Tution Offered. apply for free prospectus
ACCOUNT TEST INSTITUTE,
P B No 760 MADRAS-8

100³ మరియు 80³ కోయంబత్తూరు రింగుచీరలు, చీరలు, జాకెట్లు
(నూలు చీరలు నగము నిల్కులలో)
80³ పెద్దజరీ కరాచీ గజము 1 8 రు 2-25
100³ చిన్నజరీ కరాచీ గజము 1 8 రు 2 25
,, పెద్దజరి కరాచీ గజము1 8 రు 2-37
,, 6" ఒకవైపు నిల్కుకొడి గజము 1 8 రు, 3-25
ఇంకా అనేక వందల ఇతర రకాలలో 3 5 6½, 6 7 7½ 8, 9 గజములలో సాదా చెక్, కొడిలతోనూ, నిల్కుచీరలు జరీ రెండురకములైన అంచులలో, తక్కువ ధరలకు గజము 1 8 రు. 1-75 మొదలు కొని రు 8-00 వరకుగల రేట్లలో తయారగును.
ప్యాకింగ్ మరియు పోస్టేజి బాధ్యత అదనం
ప్రతి ఆర్డరు 25% అడ్వాన్సుతో ఆర్డరు పంపవలయును.
పార్సిల్స్ అన్నియు వి పి పి.ద్వారా కాని లేక బ్యాంక్ ద్వారాగాని పంపబడును.
వెంటనే వ్రాయండి:
KANDHAVEL SAREES,
21/3 Chinnavadampatty lane,
COIMBATORE-1

పెప్సు
లోక ప్రసిద్ధయిన
గంతు
మరియు
గుండె బిళ్లలతో రొమ్ము పడిశెము
త్వరితంగా నివారింప బడినది
గంతు కాస్త రొమ్ము కఫము కట్టుట, ఇబ్బంది గంతు మరియు గుండె బిళ్లతో పెప్సుతో త్వరితంగా నివారణ జరుగును. పెప్సుతో నివారించి, కాస్త నివారించి త్రోసుటకు నివారించి త్వరగా ఉపశమనం ... అంతకన్నా ఎక్కువగా అతిగా ఉపయోగించండి

పెప్సు
గంతు మరియు గుండె బిళ్లలు
పిండుల నొప్పులకు అంతకు పక్షవాతం జ్వరమునకు
పి ఇ పుల్‌పార్టీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
IPT 54-TBL

అంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు: వినోద్ & కంపెనీ,
హైద్రాబాద్ – 14

"కేరళ ఎన్నికలు వాయిదా పడవు"

శ్రీ కామరాజ్ ప్రకటన

ఎర్నాకులం, సెప్టెంబరు 20

కేరళలో వచ్చే ఫిబ్రవరిలో జరగవలసిన సాధారణ ఎన్నికలను వాయిదా వేసే సమస్య లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడిక్కడ ప్రకటించారు

కాంగ్రెస్‌లో ప్రజాస్వామిక సోషలిజమనే సిద్ధాంత ప్రాతిపదికపై ఈ ఎన్నికలలో తన స్వకీయపై ఆధారపడి కాంగ్రెస్ పోటీ చేస్తుందని ఆయన అన్నారు.

ఎర్నాకులం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ కామరాజ్ పైవిధంగా చెప్పారు ఈ సమావేశానికి కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. సి. అబ్రహా అధ్యక్షత వహించారు.

శ్రీ కామరాజ్ ఇంకా ఈ విధంగా అన్నారు:

"ఈ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుస్తుందా లేదా అనే దానితో నాకు నిమిత్తం లేదు కాంగ్రెస్ లక్ష్యాలపట్ల విశ్వాసం ఉన్న కాంగ్రెస్‌వాదు మూలసిద్ధాంతాలతో రాజీపడకుండా నమ్మకంతోనూ, విశ్వాసంతోనూ ఓటర్లముందు నిలబడడమే ముఖ్యం.

మిశ్రమ మంత్రి వర్గం

మిశ్రమ మంత్రి వర్గం స్థిరంగా వుండదని, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో సమర్థవంతంగా కూడా వుండదని కేరళ అనుభవం తెలియజేసిందని నేడిక్కడ జరిగిన సభలో మాట్లాడుతూ శ్రీ కామరాజ్ అన్నారు.

మిశ్రమ ప్రభుత్వంగానీ, పార్టీల ఐక్య సంఘటనగానీ పైపల్యంతోనే అంతమైనదని కూడా ఆయన అన్నారు

రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి స్థిరమైన ప్రభుత్వం అవసరమని చెప్పారు

కేరళలో రానున్న ఎన్నికలను గురించి ప్రస్తావిస్తూ ఈ ఎన్నికలలో కాంగ్రెస్ వంటరిగానే పోటీ చేయవలసి వుంటుందన్నారు.

ఆహార పరిస్థితి

దేశంలోని ఆహార పరిస్థితిని గురించి ప్రస్తావిస్తూ రైతులు ఎక్కువగా వరిరకాలపుపిద ఆహార సమస్య పరిష్కారం ఆధారపడివుందన్నారు. ఆహార పరిస్థితిని దొంగచాటుదారులు ఉపయోగించుకో నివ్వకుండా అందుబాటులో ఉన్న ఆహారధాన్యాలను సమానప్రాతిపదికపై పంపిణీ చేయడం జరిగిందనికూడా చెప్పారు.

కేరళ కాంగ్రెస్ వారిలోరాజీకుణాహిత్యం

ప్రధాని శాస్త్రి విచారం

కలకత్తా, సెప్టెంబరు 20

కేరళ కాంగ్రెస్ వారిలో ఒక వర్గంలో క్రమశిక్షణారాహిత్యం ప్రబలిందని చెబుతూ ఇందుకు ప్రధాని శాస్త్రి కలకత్తాలో తన విచారాన్ని వ్యక్తం చేశారు.

"కేరళ, ఒరిస్సా తదితర కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ సంస్థలో సంభవించిన పరిణామాలు మాకు క్లిష్ట పరిస్థితిని కలిగించాయి! అని నేడిక్కడ జరిగిన పత్రికాధిపతుల సమావేశంలో విలేకరులు ప్రధాని శాస్త్రిని ప్రశ్నించారు.

దీని కాయన చలోక్తిగా సమాధానం చెబుతూ, ఇది కాంగ్రెసుపార్టీ బలాన్ని సూచిస్తున్నదన్నారు. "అయితే ఒరిస్సాలో దురదృష్టకరపరిణామాలు ఆకస్మికంగా సంభవించాయి. కేరళలోని పరిణామాలు నా స్వదానికి చాలా చెడ్డవి. కాంగ్రెసు కానన సభ్యులు కొందరు ప్రతిపక్షంతో చేతులు కలిపినందుకు నేను విచారిస్తున్నాను" అని అన్నారు.

"ఈ కేరళ కాంగ్రెసు వ్యక్తులు తమ అభియోగాలను నాకుగాని, పార్లమెంటరీబోర్డుకు గాని నివేదించడం సమంజసమే. అయితే ఈ విషయాన్ని పరిశీలించడానికిగానీ, దీనిపై నిర్ణయాలు తీసుకొనడానికిగానీ వాటి మాకు తగినంత వ్యవధి నివ్వలేదు. విషయాలను విషమింప జేశారు. కాంగ్రెస్ సంస్థకు తెలియకుండానే హఠాత్తుగా నిర్ణయాలు తీసుకున్నారు." అని అన్నారు

అఖిలభారత కాంగ్రెస్‌కమిటీ ప్రధాన కార్యదర్శి ఒకరినీ, రైల్వే మంత్రి శ్రీ యస్. కె. పాటిల్‌నూ కేరళకు పంపడం ద్వారా తాను తీసుకున్న దర్యాప్తు గురించి శ్రీ శాస్త్రి వివరించారు.

"అయితే కేరళ కాంగ్రెసు వాదులు అవిశ్వాస తీర్మానాన్ని బలపరచే విషయంలో ప్రతిపక్షాలతో చివరికంటా నిలచి వున్నారని తెలుసుకున్న తర్వాత ఐక్య పిలుపుతో సంధానలేమీ జరిపేదిలేదని నేను తెలియజేశాను' అని అన్నారు

కాంగ్రెసులోగానీ, లేదా ప్రభుత్వంలోగానీ ఇలాంటి క్రమశిక్షణా రాహిత్యాన్ని సహించి ఊరుకోలేం ఏవో కొన్ని ప్రమాణాలను విలువెట్టాలి. ఇది కాంగ్రెస్‌పార్టీలోనే సంభవిస్తున్నందుకు నేను నిజంగా చాలా విచారిస్తున్నాను" అని చెప్పారు

ఒరిస్సా పరిణామాల గురించి ప్రస్తావిస్తూ ఒరిస్సా కాంగ్రెస్ వ్యవహారాల పరిశీలనకు వెళ్లిన శ్రీ అతుల్యఘోష్ నుండి తనకు ఇంకా నివేదిక అందవలసి వుందన్నారు. ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ మిశ్రా లేఖపై ఆధారపడే కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నిర్ణయం చేసిందన్నారు

తాను కాననభ హుందాతనాన్ని మర్యాదను నిలబెట్టలేకపోతున్నానని, తాను ముఖ్యమంత్రిగా ఉండరాదని భావించానని ఈ లేఖలో మిశ్రా వివరంగా తెలియజేశారని శ్రీ శాస్త్రి చెప్పారు

పాకిస్తాన్‌కు ఇండొనీషియా నిపుణులు

త్వరలో రాగలరని భుట్టో

లాహోరు, సెప్టెంబరు 20

పాకిస్తాన్ ఇండొనీషియాల మధ్య ఆర్థిక సాంస్కృతిక సహకారంలో పాద్యమైనంత విస్తృతరంగాన్ని నెలకొల్పే అవకాశం పరిశీలనకు ఇండొనీషియా నిపుణుల బృందం ఒకటి త్వరలోనే పాకిస్తాన్‌ను సందర్శించనున్నట్లు పాక్ విదేశాంగ మంత్రి భుట్టో నేడిక్కడ చెప్పారు

"మన విదేశాంగ మంత్రి బర్మా చందర్సన సత్వరితాల నిచ్చి దనే అనుకుంటున్నాను. ఆయన జనరల్ నెవిన్‌తో మనకు విస్తృత, అరమరికలు లేకుండా సంభాషించారు. వీరి ఏమైనా మన ఉభయ దేశాలు యిరుగు పొరుగున మిత్ర రాజ్యాలుగా మనక తీరదు.' అని ఆయన అన్నారు.

బర్మా నిర్వాసితులు

బర్మానుండి వస్తున్న నిర్వాసితుల సమస్యను ప్రస్తావించి, ఆదేశాన్ని విడిచివస్తున్న మనవారి యిబ్బందులనూ, పారకబాధకాలను పానుభూతితో పరిశీలించగలమని జనరల్ నెవిన్ మన విదేశాంగ మంత్రితో చెప్పారు. బర్మా ప్రభుత్వం భారతీయులపట్ల ఎలాంటి వివక్ష చూపడం లేదన్నారు.

కొలంబో ప్రతిపాదనలు

మరో విలేకరి కొలంబో ప్రతిపాదనలపై కాబా పరిణామాల గురించి ప్రశ్నించారు.

మన అభిప్రాయాలను సింహళప్రధానికి తెలియజేశాను ఆ తదుపరి యేదైనా చర్య తీసుకోవలసింది అసే. అంతేగాక వైనా ప్రభుత్వంనుండి మనకు ఎలాంటి కొత్తప్రతిపాదనా రాలేదు, అని ఆయన జవాబిచ్చారు.

'లడక్ ప్రాంతంలో చైనావారికి ఏడు గస్తీ కేంద్రాలున్నవి. మన కేంద్రాలు తేవు పోరాట విరమణ సంప్రతింపులు మొదలు పెట్టాలంటే అక్కడ మనలనుకూడా తమతో సరిసమాన సంఖ్యలో గస్తీ కేంద్రాలను యేర్పాటు చేసుకోవాలి లేదా వారి కేంద్రాలను ఎత్తివేసుకోవాలి అని మనం సింహళ ప్రధానికి వ్రాశాం' అని ఆయన చెప్పారు.

చేనేత వస్త్రాల ఎగుమతికై ప్రత్యేక మండలి ఏర్పాటు

మద్రాసులో కేంద్రమంత్రి శ్రీ రామస్వామి వెల్లడి

మద్రాస్, సెప్టెంబరు 19

చేనేత వస్త్రాల ఎగుమతులను ప్రోత్సహించడానికిగాను ప్రభుత్వం ఎగుమతి అభివృద్ధి మండలిని ఏర్పరచ నిశ్చయించిందని కేంద్ర వాణిజ్య ఉపమంత్రి శ్రీ ఎన్ వి రామస్వామి నేటిఉదయం ఇక్కడ అఖిల భారత చేనేత మండలి సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు

ఆ సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన ఇలా అన్నారు:

మన దేశంలో చేనేత పరిశ్రమ ప్రముఖ స్థానం వహిస్తున్నది.

చేనేతరంగానికి ఎగుమతుల మూడువందలకోట్ల మిలియన్ గజాల వస్త్రాలను ప్రభుత్వం కేటాయించింది. ఈ మొత్తాన్ని 5700 కోట్లకు ప్రభుత్వం హెచ్చించ నిర్ణయించింది ఇందులో 3700 కోట్ల గజాలు కేవలం మగ్గాలకు. మిగతాది మరమగ్గాలకు కేటాయిస్తాము

'మూడో ప్రణాళికా అఖరుకు 14 కోట్ల రూపాయల విలువగల వస్త్రాలను ఎగుమతి చేయ తలపెట్టాము ఈ మొత్తం నాలుగో ప్రణాళికలో 20 కోట్లకు పెంచుతాము" అని శ్రీరామస్వామి అన్నారు.

అశోక్ మెహతా నివేదిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

నాలుగో ప్రణాళికలో జరిగవలసిన అదనపు వస్త్రోత్పత్తిని యావత్తూ చేనేత రంగానికే కేటాయించాలని అశోక్ మెహతా సంఘం సూచించింది ఈ సూచనతో కూడిన నివేదికను కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ మనుభాయిషా నేడు పార్లమెంటుకు సమర్పించారు.

ఆ నివేదికలో ఇంకా ఈక్రింది విషయాలున్నాయి:

"నాలుగో ప్రణాళికలో 9300కోట్ల గజాల వస్త్రాలను ఉత్పత్తి చేయాలని లక్ష్యం. కాని ఈమొత్తం కోట్ల 90 లక్షల గజాలవరకు పెరగవచ్చు.

"ఇందుకుగాను అదనంగా 80 వేల మరమగ్గాలు కావాలి. నాలుగో ప్రణాళికలో కొత్తమిల్లుల విస్తరణకు ఇక అవకాశం ఇవ్వరాదు చేనేత రంగానికి ఈ విస్తరణకు అవకాశం ఇవ్వాలి. మరమగ్గాలు, చేనేత మగ్గాలు, రెంటికీ పని కల్పించాలి రంగుచీరలు ఉత్పత్తి మరమగ్గాలకుకాక. చేనేత మగ్గాలకే కేటాయించాలి" అని ఈ కమిటీ సూచించింది.

ఈ ఉపసంఘం 1963 జనవరి 8 న నియమింపబడ్డది. ఈ కమిటీలో ఆ ప్రకు చెందిన శ్రీ యం. పోమప్పకూడా సభ్యుడు.

మాజీసైనికుల బిడ్డల విద్యాసౌకర్యాలకై దరఖాస్తులకు గడువు

హైదరాబాద్, సెప్టెంబరు 21

మాజీ సైనికుల బిడ్డల విద్యాసౌకర్యాలకై దరఖాస్తులు పంపుకొనే గడువును అక్టోబరు 15 వరకు పొడిగించినట్లు 'ఆంధ్ర ప్రదేశ్ పోస్టువార్ సర్వీసెస్ రిజర్వేషన్ ఫండ్' గౌరవ కార్యదర్శి ప్రకటించారు. తిరిగి గడువు పొడిగింపబడదని తెలిపారు.

దరఖాస్తులు గౌరవ కార్యదర్శి పేర పంపుకోవలెను.

దరఖాస్తులు ఈ దిగువ అడ్రసుకి పంపాలి: 'గౌరవ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ పోస్టువార్ సర్వీసెస్ రిజర్వేషన్ ఫండ్ – రాజభవన్ – హైద్రాబాద్-4.

'దేశంలో అవినీతి అతి స్వల్పమేనట!'

ప్రధాని పత్రికాగోష్ఠి

కలకత్తా, సెప్టెంబరు 21

మన దేశంలో అవినీతి "అతిస్వల్పం"గా మాత్రమే వుందంటూ, ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నిన్న ఇక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో ఒక విలేకరి ప్రశ్నకు జవాబిచ్చారు.

సదాచార సమితితో "మీకేమైనా సంబంధం వుందా" అని మరో విలేకరి ఆయనను ప్రశ్నించారు.

సదాచారసమితితో సంబంధం పెట్టుకోక పోతే 'నీతిదాహ్యూర'విసిరు కుంటాను. అని ఆయన జవాబిచ్చారు

అవినీతి నిర్మూలనకోసం ప్రజల్లో సరైన వత్తిడితో ప్రచారం జరగాలనీ, అనర్హులకు శిక్షలు పడ్డాలనీ అయన అన్నారు

బర్మా – సింహళాలతో సంబంధాలు

"పొరుగు దేశాలయిన సింహళంతోనూ, బర్మాతోనూ మన దేశానికి సత్సంబంధాలున్నవి జూడిని మనం బాగా పెంపొందించుకోవాలి" అని శ్రీ ఆయన ఉదే సందర్భంలో చెప్పారు

"మన విదేశాంగ మంత్రి బర్మా చందర్సన సత్వరితాల నిచ్చి దనే అనుకుంటున్నాను. ఆయన జనరల్ నెవిన్‌తో మనకు విస్తృత, అరమరికలు లేకుండా సంభాషించారు. వీరి ఏమైనా మన ఉభయ దేశాలు యిరుగు పొరుగున మిత్ర రాజ్యాలుగా మనక తీరదు.' అని ఆయన అన్నారు.

బర్మా నిర్వాసితులు

బర్మానుండి వస్తున్న నిర్వాసితుల సమస్యను ప్రస్తావించి, ఆదేశాన్ని విడిచివస్తున్న మనవారి యిబ్బందులనూ, పారకబాధకాలను పానుభూతితో పరిశీలించగలమని జనరల్ నెవిన్ మన విదేశాంగ మంత్రితో చెప్పారు. బర్మా ప్రభుత్వం భారతీయులపట్ల ఎలాంటి వివక్ష చూపడం లేదన్నారు.

కొలంబో ప్రతిపాదనలు

మరో విలేకరి కొలంబో ప్రతిపాదనలపై కాబా పరిణామాల గురించి ప్రశ్నించారు.

మన అభిప్రాయాలను సింహళప్రధానికి తెలియజేశాను ఆ తదుపరి యేదైనా చర్య తీసుకోవలసింది అసే. అంతేగాక వైనా ప్రభుత్వంనుండి మనకు ఎలాంటి కొత్తప్రతిపాదనా రాలేదు, అని ఆయన జవాబిచ్చారు.

'లడక్ ప్రాంతంలో చైనావారికి ఏడు గస్తీ కేంద్రాలున్నవి. మన కేంద్రాలు తేవు పోరాట విరమణ సంప్రతింపులు మొదలు పెట్టాలంటే అక్కడ మనలనుకూడా తమతో సరిసమాన సంఖ్యలో గస్తీ కేంద్రాలను యేర్పాటు చేసుకోవాలి లేదా వారి కేంద్రాలను ఎత్తివేసుకోవాలి అని మనం సింహళ ప్రధానికి వ్రాశాం' అని ఆయన చెప్పారు.

అర్థిక సాంస్కృతిక రంగాలలో తమ దేశానికి ఇరాన్, టర్కీ దేశాలకూ మధ్యనున్న సహకారం విషయంగానే ఇండొనీషియాతో కూడా సహకార సంబంధాల ఏర్పరచు కొనడానికి పాకిస్తాన్ వాంఛిస్తుందని ఆయన అన్నారు.

విన్న ఒకరోజుపాటు పాకిస్తాన్‌లో గడిపిన ఇండొనీషియాఅధ్యక్షుడు సుకర్నో పాకిస్తాన్, ఇరాన్ టర్కీ, దేశాలమధ్యనున్న సహకారం పట్ల ఆసక్తిని వ్యక్తం చేశారని కూడా భుట్టో చెప్పారు.

ప్రముఖ ఆయుర్వేద ప్రచారకులు ఆంధ్ర ఆయుర్వేద బోర్డు ఉపాధ్యక్షులు శ్రీ కవిరాజ మోహన్ గారి 63 వ జన్మదినోత్సవము విజయవాడ, గాంధీనగరంలో ఆంధ్ర ఆయుర్వేద బోర్డు అధ్యక్షులు డా. వై సూర్యనారాయణరావుగారి అధ్యక్షతను జరిగింది సభలో ఆయనకు 'ఆయుర్వేద వందనాన' విదుదప్రదానం జరిగింది.

కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షునికి సన్మానం

విజయవాడ, సెప్టెంబర్ 20

కృష్ణా జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావుగారి గౌరవార్థం నేటి సాయంత్రం ఆంధ్ర ఫిలిమ్ ఛాంబర్స్ భవనంలో కేటీటీ... జరిగింది.

వివిధ ప్రముఖ సంస్థలు అభిదేయసంపంగా ఏర్పడి జిల్లా పరిషదధ్యక్షులు పిన్నమనేని కోటేశ్వరరావుగారి సన్మానించారు.

ఈ సభకు శ్రీ కాకాని వెంకటరత్నంగారు అధ్యక్షత వహించారు. మున్సిపల్ చైర్మన్ బుద్ధూన్, కోవెలమూడి వెంకటేశ్వరరావు, డాక్టర్ కొమ్మూరి సాంబశివరావు, కాకరపర్తి భావనారాయణ మున్నగు వారు శ్రీ కోటేశ్వరరావుని ప్రశంసించారు.

శ్రీ కోటేశ్వరరావు సన్నవయస్కుడయినా పరిషాలనలో దక్షత చూపగలరని ఆశిస్తున్నామని సభాధ్యక్షులు అన్నారు.

శ్రీ కోటేశ్వరరావు సమాధానమిస్తూ, జిల్లాలోని పెక్కుడరివిద్యావిధానాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తామని అన్నారు.

పి. వి. సుబ్బారావుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

'దేశంలో అవినీతి అతి స్వల్పమేనట!'

ప్రధాని పత్రికాగోష్ఠి

కలకత్తా, సెప్టెంబరు 21

మన దేశంలో అవినీతి "అతిస్వల్పం"గా మాత్రమే వుందంటూ, ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నిన్న ఇక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో ఒక విలేకరి ప్రశ్నకు జవాబిచ్చారు.

సదాచార సమితితో "మీకేమైనా సంబంధం వుందా" అని మరో విలేకరి ఆయనను ప్రశ్నించారు.

సదాచారసమితితో సంబంధం పెట్టుకోక పోతే 'నీతిదాహ్యూర'విసిరు కుంటాను. అని ఆయన జవాబిచ్చారు

అవినీతి నిర్మూలనకోసం ప్రజల్లో సరైన వత్తిడితో ప్రచారం జరగాలనీ, అనర్హులకు శిక్షలు పడ్డాలనీ అయన అన్నారు

కేరళ ఐక్యసంఘటన

(2 వ పేజీ తరువాయి)

విప్లవపార్టీ అభిప్రాయపడుతుంది.

పైన చెప్పిన విషయ పరిశీలనను, అన్నీ దృష్టిలో వుంచుకొని నేడు కమ్యూనిస్టుపార్టీ కేరళలో దేశభక్తియుతులైన ప్రజాతంత్రవాదులతో విస్తృత ప్రాతిపదికపై ఐక్య సంఘటనను ఏర్పరచేటందుకు ప్రయత్నిస్తూంది.

బాధితక ప్రాముఖ్యంగల ఈ దశలోని పార్టీలో చీలిక రావడ వలన ఐక్య సంఘటన నిర్మాణం మరింత కష్టతరం అయింది. కాని, ఇంతకన్న మరోమార్గం కనపడడంలేదు ఐక్య ప్రజాతంత్ర సంఘటనను నిర్మించి తీరాలి లోపలా, బయటా వున్న పరిస్థితుల ప్రాబల్యం వలన ఎంతెంతటి ఆటంకాలూ, అభ్యంతరాలూ ఏర్పడినా తప్పదు చేసి తీరాలి

క్విలన్ సమావేశం

ఈ అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని కొన్ని వామపక్షాలూ, అభివృద్ధికరమయిన భావాలుగల కొందరు ప్రముఖ వ్యక్తులూ, సెప్టెంబరు 6 న క్విలన్‌లో సమావేశమయ్యారు. రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎన్ శ్రీకంఠన్ నాయర్ ఎం. పి. ఈ సమావేశం జరిపించడానికి చొరవ తీసుకొన్నారు. గమ్యం గురించీ, కార్యక్రమం గురించీ ఐక్యసంఘటనసమర్థకులందరూ గురించి ప్రాథమిక చర్చలు జరిపినా, అంతకన్న విస్తృతంగా ఎక్కువ ప్రాతినిధ్యంతో సెప్టెంబరు 18 న మరొక సమావేశం ఏర్పరచాలని నిర్ణయం తీసుకొన్నారు.

గాఢ మేఘావృతంగా వున్న కేరళ రాజకీయాకాశంలో ఇది విద్యుల్లతలా దేశభక్తి యుతులయిన ప్రజాతంత్ర వాదులూ, అభివృద్ధి కాముకులూ భావిస్తున్నారు ఈ ప్రయత్నం విజయవంతం కావాలని వారంతా ఆశిస్తున్నారు

ఆ సమావేశమూ, ఐక్య సంఘటనా పరిష్కరించ వలసిన సమస్యలను వివరించడం ఈ వ్యాసం వుద్దేశంకాదు. అయితే ఒకటిరెండు ముఖ్య విషయాలను ఆరంభంలోనే స్పష్టం చేయడం మంచిది ఐక్యసంఘటన పరిమితినీ, గమ్యాన్నీ గురించి విస్పష్టత వుండడాని కది అవసరం.

సం. సో. పార్టీ అభిప్రాయం

ఈ సంఘటనగురించి కేరళలోని సంయుక్త సోషలిస్టుపార్టీ దృక్పథం ఏమిటనేది ఒకటి. కేరళలో కాంగ్రెసు భిన్న ప్రజాతంత్ర ప్రభుత్వం ఏర్పడాలనీ, ఆ ప్రభుత్వంలో అభివృద్ధికర పార్టీలు, గ్రూపులు వ్యక్తులు వుండాలనీ అనుకొన్నప్పుడు ఆ సంఘటనలోనూ, ప్రభుత్వంలోనూ కూడ సం. సో. పార్టీకి స్థానం వుంటుంది. వుండాలి అనే ఎత్తుగడ పేరే చెప్పనక్కర్లేదు.

సంఘటన ప్రాతమిక సమావేశాలను ఏర్పరచినవారూ, దానిలో పాలొన్నవారూకూడ సం. సో. పార్టీ కూడ రావాలనీ, సముచిత స్థానాన్ని తీసుకోవాలనీ కోరుతున్నారు. అసలు చిక్కు అక్కడిలేదు. ఆ సంఘటనతో చేరవలసిందని సం. సో. పార్టీని ఆహ్వానించారు. పిబ్రవరి 19 సమావేశానికి రావలసిందని మళ్ళీ పిలిచారు. కాని ఇంతవరకు వారు ఇకమిత్తనుని తేల్చుకోలేదు

కమ్యూనిస్టుపార్టీతో సహకరించడంలోనూ, వారితో కలిసి ఏర్పడిన ఏ సంఘటనలోనో చేరడంలోను సం. సో. పార్టీకి చిక్కులున్నాయనుకుంటున్నారు. ఇల్లాగ అనుకుంటున్నట్లయితే అది చాలా ప్రమాదకరమైన దృక్పథమూ, ఆలోచన అనాలి. సం. సో. పార్టీని నిమ్మక్తి పోరాటానికి నెట్టి, మధ్యంతర ఎన్నికలలోనూ తర్వాత ప్రభుత్వంలోనూ కాంగ్రెసుతో కలియడానికి దారితీసిన రాజకీయ సిద్ధాంతాల అవశేషాలుగా వాటిని భావించాలి

సం సో పార్టీ ఈ అభిప్రాయాలను గాని, తదవశేషాలను గాని అంటిపెట్టుకొని వున్నంతకాలమూ అది కాంగ్రెసుతో గట్టిగా పోరాడజాలదు రాష్ట్రంలో నిజమైన ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి తోడ్పడలేదు ఇంకేమంటే అటువంటిది జరగడానికి గల అవకాశాల్ని ధ్వంసం చేస్తుంది

సం సో పార్టీకి చెందిన మిత్రులు వదుద్దేశంతోనే సమస్యల్ని ఒక ప్రశ్నవేస్తూంటారు. కనీస కార్యక్రమాన్ని అంగీకరించి సంఘటనలో చేరడానికి అవకాశం లేకపోవచ్చు కాని, కాంగ్రెసును ఓడించి దాని బలాన్ని తగ్గించేటందుకై నిజాయితీగల స్థానాల విషయమై సంఘటనతో ఎన్నిక ఒప్పందాలను కుదుర్చుకుంటే చాలదా అని వారి ప్రశ్న

చాలదు ఎన్నికలలోనెగ్గి, స్థిరమైన మెజార్టీ సంపాదించి, ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పరచాలంటే కొన్ని కనీస కర్తవ్యాలను నిర్వహించాలి పార్లమెంటరీ ప్రజాతంత్రానికవి చాలా ముఖ్యం. ఏదో ఒక పార్టీ మెజారిటీని సంపాదించాలి, లేదా కొన్ని పార్టీలు సమైక్యమై మెజారిటీ సంపాదించాలి ఆ సమైక్యసంస్థ సమానకార్యక్రమంతో మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పరుస్తామనే హామీతో వోటర్ల ముందు నిలబడుతుంది.

పరస్పరం వ్యతిరేకంకాని విభిన్న కార్యక్రమాలతో వివిధ పార్టీలు వోటర్ల ముందు నిలబడలేనిచో సమాన కక్షువునెదుర్కొని, దాని బలాన్ని కనీస పరిమితికి తగ్గించడలేనిచో ఈ పార్టీలు తాము ఒక నిర్ణయానికి వచ్చి ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పరుస్తామని వోటర్లకు హామీ ఇవ్వాలి.

ఈ రెండు పరిస్థితులూ కూడ లేకపోతే ఎన్నికలలో మెజార్టీ వచ్చినప్పటికి అస్థిరత్వం అస్థిరత్వం వుండదని నమ్మేదెల్లాగ? వోటర్ల దగ్గరకు వెళ్ళి మనకే వోటువేసేటట్లు ధైర్యం చెప్పడం ఎలాగ? అటువంటి పరిస్థితిలో ఐక్యసంఘటన నిర్ణాయకమయిన మెజార్టీని సంపాదించే అవకాశాలు తగ్గుతాయి

అంతేకాదు. కాంగ్రెసును ఓడించాలనేభావం కేవలం పద్భావంగా మాత్రమే వుండిపోతుంది. అది నెరవేరదు. సం. సో. పార్టీ తన సందేహాలనువ క్కటుపెట్టి, ఐక్యసంఘటనలో పూర్తి భాగస్వామిగా చేరి దానిలో పాల్గొన్నాక.

మరో ప్రమాదం

ప్రజాతంత్ర సూత్రాలనూ, కార్యక్రమాలనూ వేసుకోకుండా ఎన్నికలలో విజయం సాధించేటందుకు అవకాశవాదపు అడ్డదారులు తొక్కే ప్రమాదం ఒకటుంది. ఈ నాటి పరిస్థితులలో ఎన్నికల కాలంలో ఎప్పటి కప్పుడు ఈ దారికి అడపదడ ప్రమాదం ఉంటుంది

ఎందువేతనంటేకాంగ్రెసులోంచివిడిపోయిన వారూ ముస్లిం లీగూ ఇతరులూ అధికార కాంగ్రెసుపై పోరాటం సాగించేవారుగా ప్రజలముందుకు వస్తున్నారు. కాంగ్రెసు వ్యతిరేకత అభివృద్ధికారిత్వానికి పర్యాయపదమేమీ కాదు. మనం ఎరుగుదుం. కాంగ్రెసును ఓడించడానికి ఏ పద్ధతు లవలంబించినా పర్వాలేదు. అనుకొన్నప్పుడు అభివృద్ధి నిరోధకములైన ఈ మతవాద పార్టీలతోనూ, శక్తులతోనూ అండకాగవలసి వస్తుంది.

దానివలన లభించే విజయం మనది కాదు నిజమైన ప్రజాతంత్ర శక్తులు బలపడవు మనం మతవాద శక్తుల్ని కూడా వ్యతిరేకిస్తున్నాము ఆ శక్తులదే విజయం అవుతుంది. అంటే కథ మళ్ళీ మొదటికి వచ్చినట్లే

అందుచేత కాంగ్రెసు బయటవున్న ఈమతవాద అభివృద్ధి నిరోధక శక్తుల విషయంలో కమ్యూనిస్టుపార్టీ అచ్చితమైన దృక్పథం తీసుకోవాలి కాంగ్రెసును ఎదుర్కొని, కాంగ్రెసు భిన్న ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని నిర్మించేటందుకు ప్రయత్నించుతూనే ఈ పనికి నడుంకట్టాలి

మలేషియా వ్యవహారాల్లో సింగపూర్ వాలకపార్టీ జోక్యం కల్పించుకుంటున్నదని టుంకూ అబ్దుల్ రహ్మాన్ ఆరోపించాడు.

చావన్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

అధికారులు పూర్తిగా గుర్తించినట్లు ఈ ప్రకటన పేర్కొన్నది. అమెరికా ఇవ్వజూపినికి అంగీకరించిన అప్పులలో గణనీయమైన భాగాన్ని భారతరక్షణ ఫ్యాక్టరీల అదుపుకిరణకు అంబాయూరీవద్ద పిరంగుల ఫ్యాక్టరీ నెలకొల్పడానికి ఉపయోగించడం జరుగుతుందని తెలియజేశారు.

జలాంతర్గాములు

భారత నావికాదళాని జలాంతర్గాముల లాంటి సామగ్రిని కూర్చడం విషయం ప్రస్తావించి సాంకేతిక అందజాలదనీ, అదనపుకొనుగోలుకు గల ఆర్థిక అవసరాలను పరిశీలన చేసుకున్న పిమ్మట దీనివిషయమై నిర్ణయం జరుగుతుందని ఈ ప్రకటన తెలియజేసింది.

భారతదేశ అభిప్రాయాన్ని సోవియట్, అమెరికా ప్రభుత్వాలు రెండూ పూర్తిగా గుర్తించాయని ఈ ప్రకటన పేర్కొన్నది. ఒకదేశం నుండి వచ్చే సైనిక సహాయానికీ, మరొక దేశంనుండి అందే సైనిక సహాయానికీ పోటీ పెట్టే ఉద్దేశ్యం భారతదేశానికి ఎంతమాత్రమూ